RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# ఉదయం




Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 12 | సంచిక : 290 | ఆదిలాబాద్ | ఆదివారం, ఏప్రిల్ 13, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

## ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దాం

- రాష్ట్ర మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క
- ఉమ్మడి వరంగల్ జిల్లా పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, మహిళా, శిశు సంక్షేమ శాఖలపై సమీక్ష




**హనుమకొండ**

ఉమ్మడి వరంగల్ జిల్లాను ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా పంచాయతీరాజ్ మిషన్ భగీరథ, మహిళా, శిశు సంక్షేమ శాఖలపై మంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క మాట్లాడుతూ రోడ్డు అభివృద్ధి పనులను చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత టెండర్ దారులను బ్లాక్ లిస్టు లో పెట్టాలన్నారు. రోడ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎలాంటి బేషజాలు లేకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. హైదరాబాద్ తర్వాత రెండో పెద్ద జిల్లా అయిన వరంగల్ ను అభివృద్ధి చేసుకోవడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేద్దామన్నారు. ఎస్సీ డెవలప్మెంట్ కింద ఇచ్చిన సిసి రోడ్లను అధికారులు పూర్తి చేయాలన్నారు. అధికారులు కాంట్రాక్టర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పూర్తయ్య విధంగా దృష్టి సారించాలన్నారు. పనులకు సంబంధించిన బిల్లులను చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. వారం రోజుల్లో అన్ని టెండర్లు పూర్తిచేసుకుని పనులను ప్రారంభించాలన్నారు. రోడ్లు ఇక అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టడానికి సమీక్ష సమావేశాన్ని అధికారులతో నిర్వహించినట్లు పేర్కొన్నారు. పనులు నాణ్యతగా ఉంటేనే బిల్లులు చెల్లిస్తామన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను త్వరగా పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. బాగా పనిచేసిన కాంట్రాక్టర్లకు మిగతా చోట్ల పనులను అప్పగిస్తామన్నారు. గడువును నిర్ణయించుకొని పనులు పూర్తయ్య విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను మరింత బలోపేతం చేస్తూ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తికానిచోట్ల పనులను త్వరగా ప్రారంభించాలన్నారు. గ్రామాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ట్యాంకుల మరమ్మతులు ఉన్నట్లయితే సత్వరమే చేయించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల సంఖ్య తక్కువ ఉన్నచోట్ల సమీపంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని మహిళా శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శి అనితా రామచంద్రన్ కు సూచించారు. అన్ని అంగన్వాడి కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, తదితర సౌకర్యాలను సమకూర్చే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తన నియోజకవర్గం లో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో కంకర వేసిన రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్లు పూర్తి అయ్యేవిధంగా కృషి చేయాలన్నారు. జనగామ జిల్లాలో రోడ్లు, ప్రభుత్వ భవనాలు, వంతెన, ఇతర అభివృద్ధి పనులు, సమస్యలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మహబూబాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తమ నియోజకవర్గాలలోని అసంపూర్తిగా ఉన్న రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను పూర్తిచేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నగరంలోని అంగన్వాడి కేంద్రాల్లో సరైన వసతులు లేవని, వసతులు కల్పించాలని ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో వరంగల్ మహబూబాబాద్ ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనితా రామచంద్రన్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పంచాయతీరాజ్ ఈఎన్సీ కనక రత్నం, ఆర్డబ్ల్యూఎస్ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా కు సంబంధించిన అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం



హైదరాబాద్ : ప్రకృతి పర్యావరణం లేనిదే మానవ మనుగడ లేదనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మిన వ్యక్తి వనజీవిగా పేరుగాంచిన దరిపల్లి రామయ్య మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఒక వ్యక్తిగా మొక్కలు నాటడం ప్రారంభించి మొత్తం సమాజాన్ని ఆయన ప్రభావితం చేశారని తెలిపారు. రామయ్య మరణం సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సీఎం తీవ్ర సంతాపం తెలిపారు. పర్యావరణ రక్షణకు పాటుపడుతూ తన జీవితాన్ని అంకితం చేసిన రామయ్య ఆత్మకు శాంతి కలగాలని పేర్కొన్నారు. ఆయన సూచించిన మార్గం నేటి యువతకు ఆదర్శనీయమని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా నివాళులర్పించారు.

## మహిళలకు ప్రత్యేక పారిశ్రామిక పార్కులు

- ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు... గ్రామీణ మహిళలకు ప్రాధాన్యం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి




హైదరాబాద్ : రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో మహిళల కోసం ప్రత్యేకంగా పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు.

శనివారం హైటెక్స్ లో జూన్ 12 నుంచి 14 వరకు నిర్వహించనున్న "ఫుడ్ ఏ ఫెయిర్" రెండో ఎడిషన్ బ్రోచర్ ను ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం, హైటెక్స్ ఎగ్జిబిషన్స్, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సంయుక్తాధ్వర్యంలో ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆహార ఉత్పత్తిదారులు, ఆహార శుద్ధి నిపుణులు, ప్యాకేజింగ్ ఇండస్ట్రీ నిపుణులు, చెఫ్స్ తదితరులు ఈ ప్రదర్శనలో పాల్గొని వివిధ అంశాలపై మేధోపర చర్చలు చేస్తారన్నారు. ఐటీ, ఫార్మా మాదిరిగానే వ్యవసాయ, వ్యవసాయాధారిత పరిశ్రమల రంగంలోనూ తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలపడం తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో అనుకూల పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇప్పటికే ఈ రంగంలో రూ.16వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, అవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 7150 ఎకరాల్లో 14 స్పెషల్ ఫుడ్ ప్రాసెసింగ్ జోన్స్ ఉన్నాయని, రాబోయే రోజుల్లో టైర్ 2, టైర్ 3 నగరాలు, పట్టణాల్లో ఏర్పాటు చేసేందుకు ప్రాధాన్యమిస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 6800కు పైగా మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఉన్నాయని, కొత్తగా ఏర్పాటు చేసే ఔత్సాహికులకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ కమిషనర్ మల్సూర్, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ డైరెక్టర్ అఖిల్, "ఫుడ్ ఏ ఫెయిర్" నిర్వాహకులు శ్రీకాంత్, టీజీ శ్రీకాంత్, విశాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదివేల కోట్ల అవినీతి

- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అక్రమాలు ముమ్మాటికీ నిజమే
- ప్రభుత్వానికి చేతనైతే హైదరాబాద్ భూములను ఏం చేసిందో వివరంగా ప్రజలకు తెలియజెప్పాలి
- -బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హైదరాబాద్ కంచ్ గచ్చిబౌలి భూమిని అమ్మి పదివేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతోంది అని కేటీఆర్ మరోసారి స్పష్టం చేశారు. ఇప్పటికే తాను చేసిన ఆరోపణలకు ఎలాంటి సమాధానం ఇవ్వకుండా ప్రభుత్వం, పార్టీ ఒక్కొక్క మాట మాట్లాడుతోందని కేటీఆర్ దుయ్యబట్టారు. మేము చెప్పిన తీరుగానే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను తాకట్టు పెట్టి డబ్బులు తీసుకొచ్చినట్లు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చెప్పారని, మరోవైపు ప్రభుత్వం ఇంకొక మాట మాట్లాడుతోందని కేటీఆర్ విమర్శించారు. అసలు ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల అడవి భూములను ఏం చేసిందో చెప్పాలని, వేలం వేసిందా? తాకట్టు పెట్టిందా? అమ్మిందా? లేదా ఇప్పటికే ప్లాట్లుగా మార్చి దొడ్డిదారిన ఎవరికైనా కేటాయించిందా అన్న విషయాన్ని స్పష్టం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తున్న పత్రాలు కూడా ఫేక్ అని, ఎందుకంటే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పూర్తిగా నకిలీ వ్యక్తి అని, పదేపదే అనేక అంశాలపై మాట మార్చే మనిషి అని కేటీఆర్ అన్నారు. అధికారంలేని భూమిని తనది కానిది అని చూపించడం మోసమా కాదా చెప్పాలి అని కేటీఆర్ అన్నారు. ఈ ప్రభుత్వానికి ఆ భూములపై అధికారం లేదని, దానిని ఆక్రమించడానికి ప్రయత్నిస్తే చీఫ్ సెక్రటరీని జైలులో పెడతామని సుప్రీం కోర్టు హెచ్చరించింది నిజం కాదా? బీకాన్ అనే సంస్థకు భూములు కుదువపెట్టింది. దానికి సంబంధించిన పత్రాలను బయటపెట్టాను. ఇది అవాస్తవమా కాదా? ప్రభుత్వం బయట పెట్టాలి. పదివేల కోట్ల రుణానికి 170 కోట్ల రూపాయల కమిషన్ ఎందుకిచ్చారు? ప్రభుత్వం ఇంత భారీగా కమిషన్ ఇవ్వడం ఎక్కడా చూడలేదన్నారు. భూమి ప్రభుత్వంతో అయితే దొంగతనానికి జెసిబీలు పెట్టాల్సిన అవసరం ఏముంది? ఆ భూమి అటవీ భూమి అని గుర్తించబడతదని తెలుసు కాబట్టి అటవీ భూమిపై డబ్బులు తీసుకొచ్చారు. బీజేపీ ఎంపీ ముంబాయి బ్రోకర్ సంస్థను తీసుకొని వస్తే డబ్బులు తెచ్చుకున్నారు. బీజేపీ ఎంపీకి సహాయం చేస్తా అని చెప్పారు. ఆ సహాయం జరగగానే వెంటనే ఆ పేరుతో పాటు ఆయనకు జరిగిన లాభాన్ని బయటపెడతాను. ఈ బీజేపీ ఎంపీతో ముఖ్యమంత్రికి ఉన్న పాత దందలు అన్నింటినీ కూడా బయటపెడతాను. బీజేపీ ఎంపీ ముఖ్యమంత్రి చేయబోయే లాలూచీ అయ్యేంతవరకు ఆగి బయట పెడతాను. మేము గతంలో భూములు అమ్మినప్పుడు అధికారికంగా మేము దొంగచాటుగా అమ్మలేదు. గతంలో ప్రభుత్వ సంస్థలే భూములను అమ్మాయి కానీ... రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత ఒక బ్రోకర్ సంస్థను తీసుకొచ్చి దానికి భూములు తాకట్టు పెట్టారు. ఎలాంటి అవినీతి ఆలోచనలు లేకుండానే ఆయా సంస్థలే నేరుగా భూములను అమ్ముకోవచ్చు. కానీ మధ్యలో బ్రోకర్ సంస్థలు తీసుకొచ్చి వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు ప్రభుత్వానివైతే, ప్రభుత్వం తాకట్టు పెట్టడం ఎందుకు? 15 నెలలుగా బిజెపి రేవంత్ రెడ్డిని అన్ని రకాలుగా కాపాడుతున్నది. బండి సంజయ్ రేవంత్ రెడ్డికి అడ్డుగా నిలబడి ఆదుకుంటున్నాడు. కాంగ్రెస్ పార్టీ బిజెపి ఒక్కటే కాకుంటే ఈ మొత్తం వ్యవహారంలో విచారణ వేయాలి%రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెబీ వంటి సంస్థలతో వెంటనే విచారణకు ఆదేశించాలి. ఆనాడు కేబీఆర్ పార్క్ చుట్టూ ఆరు ఫ్లైఓవర్లకు టెండర్లు పూర్తి చేసిన తర్వాత చెట్లు కొట్టవద్దని ప్రజలు చెబితే కేసీఆర్ గారు ప్రజల మాట విని రద్దు చేశారు. 400 ఎకరాల చెట్లను నరికి వేస్తూ జింకలు, జంతువులు మాయమవుతుంటే విద్యార్థులు అడుగుతే ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఆందోళన చేస్తున్న విద్యార్థులలో కనీసం 80 శాతం మంది స్థానికులు కానేకారు కానీ పర్యావరణం కోసం వారు పోరాటం చేస్తున్నారు. మూడేళ్ల ముందే చెప్పుతున్నాం. ఎవరు కొనుగోలు చేసినా ఆ భూమిని రద్దు చేసి అటవీగా అభివృద్ధి చేస్తాము. మూసీలో ఏం జరుగుతుందో శ్రీధర్ బాబుకు ముఖ్యమంత్రి చెప్పడం లేదు. లక్షన్నర కోట్ల రూపాయల అవినీతి జరగబోతున్నది. శ్రీధర్ బాబుకు మూసీలో జరుగుతున్న అంశంపై అవగాహన లేనట్లు ఉంది. రైతు రుణమాఫీకి, పెన్షన్లకు, ఎన్నికల హామీల అమలుకు డబ్బులు లేవు. కానీ లక్షన్నర కోట్ల రూపాయలతో మూసీకి నిధులు ఉన్నాయని చెబుతున్నారు. ఎవరిని ఉద్ధరించడానికి మూసీ చేస్తున్నారు? మూసీని అభివృద్ధి చేస్తానని ఏమైనా ఎన్నికల ప్రణాళికలో చెప్పారా? మూసీ పరివాహక ప్రాంతంలోని ప్రజలే అడ్డుకుంటున్నారు. ఇప్పటికే మూసీలోని మురికి నీటిని 100% శుద్ధి అయ్యేలా నిర్మాణాలు, ప్రాజెక్టులు పూర్తి చేసింది మా ప్రభుత్వమే. అలాంటి చోట్ల లక్షన్నర కోట్ల రూపాయల స్కామ్ చేస్తామని అనడం సమంజసం కాదు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఆయన ప్రభుత్వం చేస్తున్న ప్రతి అవినీతిని అడ్డుకుంటున్నది మేమే. "రేవంత్ రెడ్డి బండి సంజయ్ బీజేపీ కాంగ్రెస్ ఒకటే" బీజేపీ మాత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అండగా నిలుస్తోంది. బండి సంజయ్ ఈ బాధ్యతను తీసుకొని రేవంత్ రెడ్డిని కాపాడుతున్నాడు. రేవంత్ రెడ్డి బండి సంజయ్ తమకు అవసరమైన చోట్ల చేతులు కలిపి చీకట్లో మాట్లాడుకుంటున్నారు. బండి సంజయ్ కి రేవంత్ రెడ్డి మీద మాట్లాడేందుకు నోరు ఎందుకు లేదు? ప్రధానమంత్రి నేరుగా వచ్చి "రేవంత్ రాహుల్ ట్యాక్స్" అని చెప్పినప్పుడు కూడా బండి సంజయ్ ఇప్పటివరకు మాట్లాడలేదు. అందుకే సంచులు మోసే పార్టీ, చెప్పులు మోసే పార్టీ వల్ల తెలంగాణకు ఏమాత్రం లాభం లేదు. ఈ రెండు ఢిల్లీ పార్టీల వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతోంది. కాంగ్రెస్ బీజేపీ కలిసి కేసీఆర్‌ను బదనాయించాలనుకుంటే అది జరగదు. కరీంనగర్ ఎండబెడుతున్న కాంగ్రెస్ బీజేపీ పార్టీలు మేము అధికారంలో ఉన్నప్పుడు కరీంనగర్ జిల్లాతో పాటు తెలంగాణ మొత్తం ప్రాజెక్టులు కళకళలాడాయి. కానీ ఈ రెండు పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఎడారి వాతావరణం కనిపిస్తోంది. కేసీఆర్ గారి హయాంలో చెరువులన్నీ ఎండాకాలంలో కూడా మత్తడులు దుకాయి. కేసీఆర్ గారి మీద గుడ్డి కోపం, వ్యతిరేకతతో మొత్తం ప్రాంతాన్ని కాంగ్రెస్ పార్టీ ఎండబెడుతోంది. భూకంపం వచ్చినా, 27 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చినా మేడిగడ్డ ప్రాజెక్ట్ తట్టుకొని నిలబడింది. ఒక్క చిన్న సాకుతో మొత్తం ప్రాజెక్టును ఎండబెట్టే కుట్రను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోంది. బీజేపీ కూడా ఎన్డీఎస్సీ అంటూ హడావిడి చేసి కరీంనగర్ రైతులను ఎండబెడుతోంది.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైతుల పక్షాన వెంటనే కాళేశ్వరం కు మరమ్మత్తులు చేసి నీటిని అందించాలని డిమాండ్ చేస్తున్నాం. 520 మంది రైతులు కాంగ్రెస్ పార్టీ పరిపాలన వచ్చిన తర్వాత ఆత్మహత్యలు చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా దున్నపోతు నిద్ర నుండి మేలుకుని రైతులను ఆదుకోవాలి. బీఆర్ఎస్ సిల్వర్ జూబిలీ సమావేశాల కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమావేశం పాల్గొన్న కేటీఆర్ జిల్లా కేంద్రం కరీంనగర్‌లో, ఉమ్మడి కరీంనగర్ జిల్లా 13 నియోజకవర్గాల ఇన్చార్జిలు, సీనియర్ నేతలు, పార్టీ నాయకులతో సమావేశం జరిగింది. కేసీఆర్ గారి నేతృత్వంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న పార్టీ సంబరాల కోసం వరంగల్ బహిరంగ సభపై ఈరోజు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి లక్షలాది మంది ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి తరలివస్తామని అంటున్నారు. ప్రతి ఊరి నుంచి వందల సంఖ్యలో కార్యకర్తలు వస్తామని చెప్పారు. ఇప్పటివరకు సభకు అనుమతి కూడా ఈ ప్రభుత్వం ఇవ్వలేదు. చివరికి కోర్టుకు పోవాల్సి వచ్చింది. మా పార్టీకి వార్షికోత్సవ సభ నిర్వహించుకోవడం ఆనవాయితీగా ఉంది. ఈ విషయం ప్రభుత్వం గమనించాలి. ప్రజాస్వామ్య రీతిలో శాంతియుతంగా ఉద్యమాన్ని నడిపిన తీరుగా ఈ బహిరంగ సభను కూడా పూర్తి చేసుకుంటాం. బహిరంగ సభ కోసం పార్కింగ్ కూడా సభ పక్కనే ఏర్పాటు చేయడం జరిగింది. 3,000 బస్సుల కోసం ఆర్టీసీని అడిగాం. 1200 ఎకరాల్లో ఈ సభ జరగబోతుంది. 10 లక్షల వాటర్ బాటిళ్లు, 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, వైద్య శిబిరాలు, మూత్రశాలలు, డాక్టర్ల బృందాలు, 2000 మంది వాలంటీర్లు అందుబాటులో ఉండబోతున్నారు. గంగుల కమలాకర్ గారి ఆధ్వర్యంలో ఈ రోజు జరిగిన సమావేశంలో బహిరంగ సభ విజయవంతానికి, రానున్న సంవత్సర కాలం పాటు పార్టీ చేపట్టబోయే సిల్వర్ జూబిలీ సంబరాలపై విస్తృతంగా చర్చ జరిగింది. సభ తర్వాత సభ్యత్వ నమోదును పార్టీ ప్రారంభించబోతుంది. ఈసారి మొత్తం డిజిటల్ సభ్యత్వ నమోదు చేయబోతున్నాం. దసరా లోపు గ్రామ, వార్డు, పట్టణ, మండల, జిల్లా కమిటీలను ఏర్పాటు చేయబోతున్నాం. వెంటనే పార్టీ అధ్యక్షుని ఎన్నికను కూడా జరిపేలా చూస్తున్నాం. జిల్లా పార్టీ కార్యాలయంలో శిక్షణ తరగతులు ప్రారంభిస్తాం. 11 నెలల బీజేపీ ప్రభుత్వ అరాచకాన్ని, 15 నెలల కాంగ్రెస్ విఫల పరిపాలనను ప్రజలకు గుర్తుచేసేలా పార్టీ చేపట్టాల్సిన బాధ్యతపై ఈ శిక్షణ ఉంటుంది. 15 సంవత్సరాల పాటు పోరాడి, 10 సంవత్సరాల పాటు అద్భుతంగా పరిపాలించిన మా పార్టీ చరిత్రతో పాటు చేసిన పోరాటాలు, త్యాగాలు అన్నింటిని ప్రజలకు గుర్తు చేయాల్సిన అవసరం ఉంది. తెలంగాణ అస్తిత్వానికి, తెలంగాణ భాషకు, ఆశకు, జీవితం మరియు గౌరవానికి నిలువెత్తు మద్దతుగా నిలిచిన కార్యక్రమాలను గుర్తు చేస్తాం. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తే వాటిని కూడా ఎదుర్కొంటాం. పార్టీ స్థాపననాటి నుంచి అనేక అవమానాలు, సవాళ్లను దాటుకొని తెలంగాణను సాధించిన పార్టీ మా పార్టీ. తెలంగాణ స్వాతంత్రానంతరం అనేక పార్టీలు పుట్టినప్పటికీ, ఆంధ్రప్రదేశ్-తెలంగాణలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రెండే రెండు పార్టీలు తెలుగుదేశం మరియు భారత రాష్ట్ర సమితి. తెలంగాణ యాస, భాష, అస్తిత్వానికి అండగా నిలబడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీ, ఆ పార్టీ అధినేత కేసీఆర్. భారత రాష్ట్రసమితిగా పేరు మారినప్పటికీ, మా పార్టీ డీఎన్ఏ, నాయకత్వం, తెలంగాణ వాదం ఎప్పటికీ మారలేదు. ఈ రోజూ గులాబీ జెండా, గులాబీ కండువా చూపిస్తే ప్రజలు "తెలంగాణ పార్టీ"గా గుర్తుపడతారు. అంతగా ప్రజల మనసుల్లో చిరస్మరణీయ గుర్తింపు పొందినది మా పార్టీ.

# సంపాదకీయం

## రేడియో అన్నయ్యగా సుప్రసిద్ధులు

పిల్లలారా రారండోయ్... బాల బాలికలు రారండోయ్... బాలల ప్రోగ్రాం విన రారండోయ్... అంటూ ప్రారంభమై, పాటతో మొదలై... 'పోదామా ఇక పోదామా ఇళ్లకు... మన ఇళ్లకు...అనే ముగింపుతో వినిపించే రేడియోలో ప్రసారమయ్యే బాలానందం కార్యక్రమం కోసం పిల్లలే కాదు...పెద్దలు సైతం ఉత్సాహంతో ఎదిరిచూసిన పాత జ్ఞాపకాలు అయిదు పదుల వయసు దాటిన వారికి చేటుగి పోనివి. రేడియో అన్నయ్యగా న్యాయ పతి రాఘవరావు, రేడియో అక్కయ్యగా ఆయన సతీమణి కామేశ్వరి కలిసి ఆకాశవాణి ద్వారా నిర్వహించిన పిల్లల కార్యక్రమాలు మరిచి పోలేనివి. న్యాయపతి రాఘవరావు పేరు నేటి తరానికి తెలియక పోవచ్చు. అయితే రేడియో ప్రధాన మనో రంజన సాధనంగా ఉన్న పాతకాలపు రోజుల్లో రేడియో అన్నయ్యగా ఆయన సుపరిచితులు. పిల్లలే సర్వస్వంగా ఎంచి, పిల్లల కోసం అయన ఒక్కరే కాక, సహధర్మచారిణి అయిన కామేశ్వరితో కలిసి ఎన్నో పిల్లల కార్యక్రమాలను నిర్వహించారు. బాలికల శ్రేయస్సు, సాంస్కృతిక వికాసానికి తన జీవితాన్ని అంకితం చేసిన విద్యావేత్త, కళా కోవిదుడు, రచయిత. నాటి రేడియో శ్రోతల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించు కున్నారు.న్యాయపతి రాఘవరావు (ఏప్రిల్ 13, 1905 – ఫిబ్రవరి 24, 1984) రేడియో అన్నయ్యగా ప్రసిద్దుడు, ఆంధ్ర బాలానంద సంఘం సంస్థాపకుడు, బాలసాహిత్యవేత్త, బాలబాలికల శ్రేయస్సు, సాంస్కృతిక వికాసానికి తన జీవితాన్ని అంకితం చేసిన విద్యావేత్త, కళాకోవిదుడు, రచయిత. పిల్లల కోసం ఎవరూ, ఏ సంస్థా, ఏ ప్రభుత్వమూ చేయనంత కృషి సలిపారు రాఘవ రావు. 1905వ సంవత్సరం ఏప్రిల్ 13న ఒరిస్సాలోని బరంపురంలో అయన జన్మించారు. తండ్రి న్యాయపతి రామానుజస్వామి ప్రముఖ న్యాయవాది. పాఠశాల చదువు అనంతరం విజయనగరంలోని మహారాజ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసారు. 1934లో కామేశ్వరితో పెళ్ళయింది. "రేడియో అక్కయ్య"గా పేరుగాంచిన న్యాయపతి కామేశ్వరి ఆమే. రాఘవరావుకు బాల్యం నుంచి పిల్లలంటే ప్రాణం. వారికి కథలు చెప్పటమన్నా, నటించి చూపటమన్నా మహా ఇష్టం. పాఠశాలలో వక్తృత్వ పోటీల్లో కథలు చెప్పే పోటీల్లో ప్రథమ బహుమతులన్నీ ఆయనకే సొంతం, సొత్తు అయ్యేవి. డిగ్రీ అయ్యాక, మద్రాసులో "ది హిందూ" పత్రికలో విలేఖరిగా జీవితం ప్రారంభించి, పది సంవత్సరాల తరువాత, దానికి రాజీనామా చేసి, ఆకాశవాణిలో కాంట్రాక్టు పద్ధతిపై చేరాడు. ఆ రోజుల్లో బీ.బీ.సీ లోని పిల్ల కార్యక్రామాల తరహాలో మన దేశంలో కూడ రేడియో చిన్న పిల్లల కొరకు రేడియో ప్రసారలను చేపట్టాలని అప్పటి ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఒక నిర్ణయం తీసుకుంది. మద్రాసు రేడియోలో పిల్లల కార్య క్రమాలను దుర్గాబాయి దేశముఖ్ నిర్వహించే వారు. 1933 లో రాఘవ రావు, కామేశ్వరి జంటకు ఆ అవకాశం వరించింది. అక్కడ చేరిన తరువాత చిన్నపిల్లల కార్యక్రమాలను ప్రతి వారం నిర్వహించే పద్ధతిని ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తూ క్రమంగా రాఘవరావు "రేడియో అన్నయ్య"గా పేరొందారు. ప్రతి ఆదివారం "ఆటవిడుపు" అనే కార్యక్రమం ప్రారంభించి, తెలుగు బాల బాలికలను... రారండోయ్ రారండోయ్... పిల్లల్లారా రారండోయ్ అంటూ పిలుపు నిచ్చారు. ఆయనకు చేదోడు వాదోడుగా ఆయన శ్రీమతి న్యాయపతి కామేశ్వరి అండగా నిలిచి ఆ కార్యక్రమాలను విజయవంతం చేసి "రేడియో అక్కయ్య" గా పేరొందారు. రేడియోలో పనిని వారు ఉద్యోగంగా కాకుండా ఒక ఉద్యమంగా భావించారు.ఆటవిడుపు కార్యక్రమానికి శ్రోతల సంఖ్య విపరీతంగా పెరిగి పోయింది. దాంతోపాటే ఆ కార్యక్రమంలో పాల్గొనే పిల్లల సంఖ్యకూడా ఎక్కువ కావటంతో పది సంవత్సరాల లోపు పిల్లలకు శనివారం బాలానందం అనీ, పది సంవత్సరాలు పైబడిన వారికి ఇతర కార్యక్రమం పెట్టి బాలబాలికల సృజనాత్మక శక్తిని పెంపొందించే ప్రయత్నంలో రేడియో అన్నయ్య ఎంతో కృషి చేశారు. వారిని ఒడిలో కూర్చో పెట్టుకుని లాలించి, ముద్దాడి, ముద్దు ముద్దు పాటలు పాడిస్తూ, వారి పాట కనుగుణంగా నోటితో రకరకాల ధ్వనులను చేస్తూ మధ్య మధ్యలో అగ్గిపెట్టితో చిత్రవిచిత్ర ధ్వనులు చేస్తూ ఆ కార్యక్రమం వింటున్న వారికి గిలిగింతలు పెట్టే వారు. వాస్తవానికి ఆ కార్యక్రమం కోసం పిల్లలకన్నా పెద్దలే ఆతృతగా వేచి చూసేవారన్నది వాస్తవం. రేడియో అన్నయ్య సృష్టించిన పాత్రల్లో "మొద్దబ్బాయి, పొట్టిబావ, చిట్టిమరదలు, దొడ్డమ్మ" శ్రోతలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆయన "బూరెల మూకుడు, కొంటె కిష్టయ్య, పిల్లలకే స్వరాజ్యం వస్తే, చీమ కథ, ఏనుగొచ్చిందేనుగు, బడి గంట, మడతకుర్చీ, రామూ సోమూ, పిల్లల దొంగ" ఇంకా అనేక హాస్య నాటికలు, గమ్మత్తు నాటికలు, చిట్టి నాటికలు దాదాపు పన్నెండు వందలకు పైగా రచించి వాటిని పిల్లలతో వేయించారు. దాదాపు పది చలన చిత్రాలలో కూడా పిల్లలచే వేషం వేయించారు. అనేక గ్రామఫోను రికార్డులు ఇచ్చి పిల్లల బంగారు భవిష్యత్తుకు ఎవరూ, ఏ సంస్థా , ఏ ప్రభుత్వమూ చేయనంత కృషి సలిపారు. 1940లో మద్రాసులో ఆంధ్ర బాలానంద సంఘం స్థాపించారు. రేడియో కార్యక్రమాల అనంతరం అన్నయ్య చేపట్టిన మరో బృహత్కార్యం బాలల కోసం "బాల" పత్రికను ప్రచురించడం. అంతవరకూ పిల్లలకంటూ ఒక పత్రిక లేదు. "బాలకేసరి" అనే పత్రిక కొంతకాలం వచ్చినా అది వెంటనే ఆగిపోయింది. రేడియో అన్నయ్య పిల్లల పత్రిక అవసరం గుర్తించి 1945లో బాల పత్రిక స్థాపించి బాల సాహిత్యంలో అనేక ప్రయోగాలు చేశారు. అది అపారమైన ప్రభావాన్ని చూపింది. రేడియో అన్నయ్య స్థాపించిన "ఆంధ్ర బాలానంద సంఘం" విజయభేరి మ్రోగించింది. 1956లో హైదరాబాదు లో బ్రాంచి కూడా వెలిసింది. అనంతరం ఈ విజయం గ్రహించి బాలబాలికల పత్రికల సంఘాల అవశ్యకతను గుర్తించి అనేక బాలానంద సంఘాలు ఏర్పడ్డాయి. బాలపత్రికలు ఎన్నో వెలిశాయి. జవహర్ బాలభవన్ (1966), ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ (1976) స్థాపనకు ఆయన విశేషమైన కృషి చేశారు. ఆ సంఘంలో అనేక చక్కని కార్యక్రమాలు ఇప్పటికీ జరుగుతున్నాయి. సంగీతం, నాట్యం, నాటకం, మేజిక్. హిప్నాటిజం రంగాల్లో కూడా శిక్షణనిస్తూ అదొక బాలల దైవమందిరంగా అలరారుతోంది. బాలబాలికల ప్రగతికై పాటుబడిన న్యాయపతి రాఘవరావుకు సంతానంలేదు. రేడియో అన్నయ్య , అక్కయ్యల కున్న లక్షల ఆస్తిని ఆంధ్ర బాలబాలికలకే ధారాదత్తం చేసిన త్యాగ ధనులు.బాలబాలికల ఆటపాటలకు, వారిలో నిక్షిప్తమై ఉన్న సహజమైన కళాకౌశలానికి ప్రోత్సాహం అందించే వేదిక కోసం ప్రభుత్వంచే బాలల అకాడమీ స్థాపింప చేసి, ఆయన ఆశయాన్ని సాకారం రేడియో అన్నయ్య ధన్యులు. బాలానందం రేడియో అన్నయ్య 1984 ఫిబ్రవరి 24న పరమపదించారు. రేడియో అన్నయ్య శత జయంతి సందర్భంగా తపాలా శాఖా ఒక ప్రత్యేక కవరు విడుదల చేసింది.


# మతోన్మాదానికి అంబేద్కర్ ఓ సవాల్

స్వాతంత్ర్య భారతదేశం అంబేద్కర్ 134వ జయంతి జరుపుకోవటానికి సిద్ధమవుతున్న సందర్భంలో ఒక పక్కపార్లమెంట్ సాక్షిగా జరిగిన ఘోర అవమానం.మరోపక్క ఆయన ఎన్నడూ లేనంత ఎత్తుకు ఎదిగినట్లు కనిపిస్తున్నది.అనేకముఖ్య ఘట్టాల్లో, ఉద్యమాల్లో నవభారత నిర్మాణం, ప్రజాస్వామ్యం, సామాజిక రుగ్మతలు లేని దేశం కోసం అంబేద్కర్ కృషి చేశారు. ఆయన జీవితానుభవంలో గుర్తించిన సామాజిక సమస్యలు, ఉద్యమాలు, అధ్యయనం, ఆలోచనలను ప్రయోగాత్మకంగా పరిశీలించాలి. భారత సమాజం గురించి ఆయన లోతుగా పరిశీలన చేసి లేవనెత్తిన అనేక ప్రశ్నలు నేటికీ సజీవంగా నిలిచి ఉండటం,ఆయన కృషిని,ప్రాధాన్యతని నేటికీ గుర్తు చేస్తున్నాయి.1871 ఏప్రిల్ 14వ తేదీన మధ్య భారతదేశంలో మౌ అనే ప్రాంతంలో, మత భావాలను విశ్వసించే,పేద మెహర్ కుటుంబంలో భీమ్ రావ్ అంబేద్కర్ జన్మించారు.పాఠశాల విద్యాభ్యాసం సతారాలోను, కళాశాల విద్యాభ్యాసం ముంబైలోను పూర్తిచేసిన అంబేద్కర్ 1913–17లో కొద్దికాలం పాటు బరోడా మహారాజు దగ్గర సేవలందించారు.లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ కొలంబియా విశ్వవిద్యాలయంలో, గ్రేస్ ఇన్ బాక్ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్య నభ్యసించిన ఈ నవయువకుడు ఆనాటి సమకాలీన రాజకీయ నాయకుల్లో చాలా మందికి లేనటువంటి, అమోఘమైన పాండిత్యాన్ని సంపాదించారు. సామాజిక అడ్డంకులు ముఖ్యంగా పక్షపాత వైఖరి, సామాజిక అణచివేతలు, కులపీడనలు వంటివి ఎదుర్కొని ఈ ఘనత సాధించారు. 1920లలో తొలినాళ్లకే అంబేద్కర్ ఎం.ఏ, పిహెచ్‌డి అర్థశాస్త్రంలో ఎమ్మెస్సీ,డి.ఎస్.సి, బారిస్టర్ ఎట్ లా పూర్తి చేశారు.తనకి ముప్పై ఏండ్లొచ్చేసరికే ప్రముఖ విద్యావేత్తలు, అధ్యయనకారులు తమ జీవితకాలంలో సాధించలేనన్ని నిజ జీవితఅనుభవాలను అంబేద్కర్ గడించారు. నాలుగు దశాబ్దాల తన ప్రజాజీవితంలో అనేక వివాదాస్పద అంశాలలోనూ, అధిగమించటానికి వీలు లేనటువంటి సామాజిక అంధకారంలో నుంచి వెలుతురులా ఉద్భవించారు. అలెగ్జాండర్ గోల్డెన్‌వైజర్ 1916మే నెలలో సామాజిక శాస్త్రాలపై సెమినార్ జరిపినప్పుడు, మొట్టమొదటి సారిగా అంబేద్కర్ భారతదేశంలో కులాల తీరు తెన్నులు, పుట్టుక, అభివృద్ధి అనే అంశంపై చాలా అద్భుతమైన పత్రాన్ని అందించారు. పారదర్శకత, నిజాయితీ, పట్టుదల వంటి అపూర్వగుణాలు కలిగిన ఉదారవాది డా.అంబేద్కర్. తాత్వికంగా మొదట ఆదర్శవాదం వైపు మొగ్గినప్పటికీ, అంతిమంగా బుద్ధుని సిద్ధాంతం వైపు ఆకర్షితుడయ్యారు. మార్క్సిజం పుస్తకాలను కూడా చాలా లోతుగా అధ్యయనం చేశారు. 1950లో ఆయన న్యాయశాఖ మంత్రిగా ఉండి హిందూ కోడ్ బిల్లు తెచ్చినప్పుడు, అదే జవహర్‌లాల్ నెహ్రూ ప్రధాన మంత్రిగా అంబేద్కర్‌ను దెబ్బతీశారు. అంబేద్కర్ జీవించినంత కాలం, ఆయన ప్రత్యర్థులు, విమర్శకులు మరీ ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులు, ఆయన్ను ఆ యుగంలోని వ్యూహాత్మక లక్ష్యాన్ని గుర్తించలేని వ్యక్తిగా పదేపదే అభివర్ణించేవారు.ఆ ప్రచారం బాగా ప్రాచుర్యం పొంది, ఆఖరికి మీడియా కూడా ఆయన్ను ఒక రెండో తరగతి దేశనాయకుడిగా,షెడ్యూల్డ్ కులాలకే పరిమితమైన నాయకుడిగా చిత్రీకరించింది. వస్తుగతంగా చూస్తే ఆయనంత ఉన్నత వ్యక్తి, సాహసోపేతమైన దేశ నాయకులు చాలా తక్కువమంది ఉన్నారన్నది సుస్పష్టం.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో నడిచిన స్వాతంత్ర్య పోరాటంలో దీనికి తగినంత ప్రాధాన్యత ఇవ్వబడలేదు. దేశ రాజకీయ దృక్పథంలో ఎప్పుడూ నికరంగా కేంద్ర స్థానం వహిస్తూ, తీవ్రవాద శైలితో, సామాజిక అంశాల్లో ఎటువంటి సర్దుబాటు ధోరణి ప్రదర్శించకుండా ఎన్నో ఉద్య మాలకు నాయకత్వం వహించారు అంబేద్కర్. సమాజంలోని అసమానతలు, మతాల్లో ఇమిడి ఉన్న అణచివేత ధోరణులు, సాంప్రదాయ వారసత్వాలు, మెజారిటీ సమాజం రుద్దిన విలువలను గమనించారు. అంబేద్కర్ రాజ్యాంగసభలో,రాజ్యాంగ ముసాయిదా రూపకల్పన కమిటీకి అధ్యక్షత వహించి,ప్రధాని నెహ్రూ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్‌లో కొంతకాలం ఉన్నప్పటికీ, భారత రాజకీయాల్లో కాంగ్రెసేతర, కాంగ్రెస్ వ్యతిరేక భావధారకు ఆయన్నే మనం ఆద్యుడిగా పరిగణించాలి.కానీ వాటికి భిన్నంగా హిందూ మితవాదం బాగా పైచేయి సాధించి,మెజారిటీ మతమౌఢ్యం, సామాజిక అభివృద్ధి నిరోధకత్వాలు సాగిస్తున్న రాజకీయ,సిద్ధాంత ఎదురుదాడి ప్రస్తుత దేశపరిస్థితికి అద్దం పడుతున్నాయి. అంబేద్కర్ వారసత్వాన్ని సొంతం చేసుకోవడానికి హిందూత్వవాదులు చరిత్రసారాన్ని వక్రీకరించి మరీ ప్రయత్నాలు సాగిస్తున్నారు.ఇటువంటి పరిస్థితుల్లో కులవ్యవస్థపైనా,చాతుర్వర్ణ, సనాతన ధర్మాల పైనా ప్రతిఒక్కరూ పోరాడాలి. అంటరానితనాన్ని మార్పు లేకుండా యధాతథంగా నిలిపి ఉంచే సామాజిక దొంతరలపైనా హిందూ ధర్మశాస్త్రాల ఆధిపత్యం వల్ల ఉత్పన్నమయ్యే సమస్యలపై నేడు ఉద్యమించాలి. ప్లాటో రిపబ్లిక్ ఏ కారణం వల్ల వైఫల్యాన్ని ఎదుర్కొందో,సరిగ్గా అదే కారణం మూలంగానే చాతుర్వర్ణ వ్యవస్థ కూడా తప్పని సామాజిక తిరుగుబాటుదారుడైన,ఈ పీడిత వర్గ మేధావి హెచ్చరించారు.ఈ దుర్మార్గ వ్యవస్థ మూలంగా హిందువుల్లో దిగువ వర్ణాలు ప్రత్యక్షంగా కార్యాచరణలోకి దిగకుండా పూర్తిగా నిస్సహాయులుగా చేయబడ్డారని అంబేద్కర్ వేలెత్తి చూపి ఇంతకంటే నీచమైన సామాజిక వ్యవస్థ మరొకటి రాబోదని హెచ్చరించారు.ఈ వ్యవస్థ ప్రజలను పరస్పర సహాయ కార్యకలాపాలు చేయనివ్వకుండా కుంటుపరిచి,వారిని నిస్సహాయులుగా,చచ్చుబడిన వారిలా చేస్తుందని తెలిపారు.ఆయన సామాజిక, ఆర్థిక,ప్రజాస్వామ్యం కోసం ఉద్యమిస్తూనే ఈ వ్యవస్థ రాజకీయ రంగంలో కలగజేసే ప్రభావాలపై దృష్టి సారించి అవిరళమైన కృషి చేశారు. ధర్మశాస్త్రాలపై ఉన్న విశ్వాసాన్ని సర్వనాశనం చేయడం,వాటి పునాదిగా గల కులపరమైన నిరంకుశత్వాన్ని నాశనం చేయడమే దీనికి వాస్తవ పరిష్కారమని అంబేద్కర్ భావించారు.ఇటువంటి విషయాల్లో గాంధీ అర్ధ శతాబ్దానికి ముందే 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ హిందూ మతానికి ఓసవాల్' అని ప్రకటించాడంటే అందులో ఆశ్చర్యమేమీలేదు. నిజంగానే ఆయన ఈనాటికీ ఒక సవాల్ గానే నిలిచి ఉన్నారు.అందువల్లనే హిందూత్వ వాదులు, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కూటమికి చెందిన కొన్ని శక్తులు నేడు ఆయనను నిర్లక్ష్యం చేయలేని స్థితిలో ఉన్నాయి. సామాజిక పురోగతిని నిరోధించటానికి పూనుకున్న వారిని వ్యతిరేకిస్తూ, సామాజిక ఛాందసవాదం, అవకాశవాద రాజకీయాలపై యుద్ధాలు సాగిస్తూ 1940 దశకం చివరిలో, 1950 దశకం తొలిలో హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టే ప్రయత్నాలకు నాయకత్వం వహించారు.కానీ ఛాందసవాద శక్తులు ఆయన ప్రయత్నానికి వెన్నుపోటు పొడిచాయి. వారసత్వం, వంశపారంపర్య పాలననూ,ఏక పార్టీ వ్యవస్థను ఆయన ద్వేషించారు.ఒకే పార్టీ ప్రజామోదమైన ప్రభుత్వాన్ని నడపటం అంటే,నిరంకుశత్వం తెరవెనుక నుండి పాలన సాగించే ఒక రూపంగా ప్రజాస్వామ్యం తయారవ్వడాన్ని అనుమతించడమే అనేది అంబేద్కర్ ప్రముఖ సూత్రీకరణల్లో ఒకటి.నిరంకుశత్వం ఎన్నికయినదయినప్పటికీ, అది నిరంకుశత్వం కాకమానదు. నిరంకుశత్వం కూలదోయబడే అవకాశం ఉండటం,దాన్ని తోక ముడిచేటట్లు చేయగల అవకాశం ఉండటం,దాని ప్రత్యర్థి పార్టీ దాని స్థానంలో అధికారంలోకి వచ్చే అవకాశం ఉండటమే నిరంకుశత్వానికి వ్యతిరేకంగా నిజమైన గ్యారంటీ అని అంబేద్కర్ హెచ్చరించారు. ఏకపార్టీ పాలన ప్రాతిపదికన గానీ,లేదా నిద్రపోయే హక్కులని నిద్రపోనీ అనే సామాజికతత్వ ప్రాతిపదికతో ఉండే రాజకీయ సుస్థిరత గానీ అంబేద్కర్‌కు గిట్టని విషయాలు. అంబేద్కర్ దూరదృష్టితో వెలిబుచ్చిన రాజకీయ భావాల్లో రెండు నేటి కాలానికి కూడా వర్తిస్తాయి.వాటిలో మొదటిది రాజకీయ స్వేచ్ఛలను ఒక గొప్ప వ్యక్తి పాదాల కింద ఉండనివ్వకండని,రెండోది రాజకీయాలలో భక్తి లేదా వీరాధన ఉంటే అది అధోపతనానికి దారి అని చెప్పారు.అందుకే రాజకీయ ప్రజాస్వామ్యాన్ని సామాజిక ప్రజాస్వామ్యంగా తీర్చిదిద్ది,వైరుధ్యాలను పరిష్కరించాలని లేకపోతే అవి ప్రజాస్వామ్య పునాదుల్ని నాశనం చేస్తాయని అంబేద్కర్ ఆనాడే హెచ్చరించారు.కాబట్టి నేడు ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సంక్షోభాలను అధిగమించేందుకు పోరాడటమే ఆయనకు నేడు మనమిచ్చే నిజమైన నివాళి.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# దమనకాండకు పరాకాష్ట



1919, ఏప్రిల్ 13... భారత దేశ చరిత్రలో దుర్దినం. బ్రిటిష్ పాలకుల దమన కాండకు పరాకాష్టగా చరిత్ర సాక్ష్యంగా నిలిచిన చీకటి దినం. భారత స్వాతంత్ర సంగ్రామ చరిత్రలో అత్యంత దురదృష్టమైన, హేయమైన సంఘటన జలియన్ వాలాబాగ్ ఉదంతం. నాటి బ్రిటిష్ పాలకుల కిరారక్ చర్యలు వంద లాది మంది అమాయకులు ప్రాణా లు కోల్పోయిన నేపద్యం. శతాబ్ద కాలం గడిచినా చెరగని నెత్తుటి మరకల జ్ఞాపకం.పంజాబ్, బెంగాల్ లో నానాటికీ పెచ్చరిల్లుతున్న విప్లవోద్యమం, భారత ప్రజల్లో నానాటికీ రగులు తున్న అసంతృప్తి (ముఖ్యంగా బాంబే మిల్ వర్కర్స్ లో), మొదలైన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని బ్రిటిష్ ప్రభుత్వం 1918లో ఆంగ్లేయ న్యాయమూర్తి యైన సిడ్నీ రౌలట్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. దీనినే రౌలట్ కమిటీ అంటారు.రౌలట్ కమిటీ ప్రతిపాదనను అనుస రించి బ్రిటీష్ ప్రభుత్వం 1915లో ఏర్పాటు చేయబడ్డ భారతీయ రక్షణ చట్టానికి అదనంగా రౌలట్ చట్టాన్ని ప్రతిపాదించింది. ఈ చట్టం ద్వారా తిరుగుబాట్లను అణిచి వేయడానికి వైస్రాయ్ లకు విశేష అధికారాలను కట్టబెట్టారు. ప్రెస్ నోళ్ళను కట్టేయడానికీ, విచారణ లేకుండా రాజకీయ నాయకులను నిర్బంధించడం, తిరుగుబాటు దారులుగా అనుమానితులైన వ్యక్తులను వారంటు లేకుండా అరెస్టు చేయడం మొదలైన నిరంకుశ మైన అధికారాలు ఇందులో ఉన్నాయి. ఈ చట్టం పై దేశంలో సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. జలియన్ వాలాబాగ్ దురంతం భారత స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో జరిగిన అత్యంత దురదృష్టమైన సంఘటన. 1919, ఏప్రిల్ 13న పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్ లోగల స్వర్ణ దేవాలయం పక్కనే ఉన్న జలియన్ వాలాబాగ్ తోట లో దాదాపు 20 వేలమంది ప్రజలు సమావేశమైనారు.అది వైశాఖ మాసం, సిక్కులకు ఆధ్యాత్మిక నూతన సంవత్సరం. వారు అక్కడ సమావేశమవడానికి ముఖ్య కారణం, ప్రముఖ నేతలు ఆంగ్లేయ పాలనకు వ్యతిరేకిస్తూ చేస్తున్న ఉపన్యాసాలను వినడం, అనేక విమర్శలకు గురైన రౌలట్ చట్టం క్రింద సత్యపాల్, సైఫుద్దీన్ కిచ్లూలను అక్రమంగా నిర్బంధించ డాన్ని, వారికి ప్రాంత బహిష్కరణ శిక్ష విధించడానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన సార్వజనీన సమావేశం.వివిధ విభాగాలకు చెందిన 90 మంది సైనికులు (ఇండియన్ ఆర్మీ), వారితో బాటు రెండు ఆయుధా లతో కూడిన సురక్షిత వాహనాలు అక్కడికి వచ్చాయి. ఇరుకైన సందుల కారణంగా వాహనాలు బాగ్ లోపలికి రాలేక పోయాయి. జలియన్ వాలా బాగ్ (పార్కు) అన్ని ప్రక్కలా ఇండ్లతోను, పెద్ద భవనాలతోను చుట్టబడి ఉంది. ఉన్న కొద్దిపాటి ఇరుకైన సందుల దారుల్లో చాలావాటికి తాళాలు వేసి ఉన్నాయి. ఏప్రిల్ 13, 1919 న బ్రిటీష్ సైనికులు జనరల్ డయ్యర్ సారథ్యంలో ఈ తోటలో సమావేశ మైన నిరాయుధులైన స్త్రీ, పురుష లు, పిల్లలపైన విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పులు పది నిమిషాలపాటు కొనసాగాయి. ఇరుకైన సందుల కారణంగా వాహ నాలు బాగ్ లోపలికి రాలేక పోయాయి. జలియన్ వాలా బాగ్ (పార్కు) అన్ని ప్రక్కలా ఇండ్లతోను, పెద్ద భవనాలతోను చుట్టబడి ఉంది. ఉన్న కొద్దిపాటి ఇరుకైన సందుల దారుల్లో చాలావాటికి తాళాలు వేసిఉన్నాయి.కాల్పుల కారణంగా వందలమంది మరణించారు. 1650 రౌండ్లు కాల్పులు జరిగాయి. అప్పటి ఆంగ్ల ప్రభుత్వ లెక్క ప్రకారం 379 (337 పురుషులు, 41 మంది బాలురు, 6 వారాల పసికందు) మరణించారు. కానీ ఇతర గణాంకాల ప్రకారం అక్కడ 1000 కి పైగా మరణిం చారు. 2000 మందికి పైగా గాయ పడ్డారు. అక్కడ స్మారక చిహ్నం పైన వ్రాసిన సమాచారం ప్రకారం అక్కడి బావిలోంచి 120 శవాలను బయటకు తీశారు. నగరంలో కర్ఫ్యూ ఉన్నందున గాయపడిన వారిని ఆసుపత్రులకు తీసికొని వెళ్ళడం సాధ్యం కాలేదు. పంజాబ్ అమృత్ సర్ లోని 1919 ఏప్రిల్ 13 న జలియన్ వాలా భాగ్ లో శాంతియుతంగా వేల మంది సామన్య పౌరులు సమావేశం అయి ఉండగా పోలీసులతో చుట్టుముట్టి విచ్చలవిడిగా కాల్పులు జరిపి వేల మంది మరణానికి కారణం అయ్యాడు జనరల్ డైయర్. నగరంలో కర్ఫ్యూ ఉన్నందున గాయపడినవారని ఆసుపత్రులకు తీసికొని వెళ్ళడం సాధ్యం కాలేదు.

తన ఆఫీసులో బ్రిగేడియర్ జనరల్ రెజినాల్డ్ డయ్యర్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం అతనికి తిరుగుబాటు విప్లవకారుల సేన ఎదురైనందున కాల్పులు జరుపవలసి వచ్చింది. డయ్యర్‌కు పంజాబ్ లెఫ్టినెంట్ గవర్నర్ మైకేల్ ఓడ్వయర్ ఇచ్చిన టెలిగ్రాములో "నీ చర్య సరైనదే. దానిని లెఫ్టినెంట్ గవర్నర్ సమర్ధిస్తున్నాడు" అని వ్రాసి ఉంది.ఈ ఉదంతంపై విచారణ జరప డానికి 1919లో "హంటర్ కమిషన్" ఏర్పరచారు. ఆ కమిషన్ సమక్షంలో డయ్యర్ – తనకు ఆ మీటింగ్ గురించి 12:40కి తెలిసిందనీ, దానిని నిలపడానికి తానేవిధమైన ప్రయత్నమూ చేయలేదనీ, అక్కడ సమావేశమైన గుంపు గనుక కనిపిస్తే కాల్పులు జరపాలనే ఉద్దేశంతోనే తాను అక్కడికి వెళ్ళాననీ – చెప్పాడు."బహుశా కాల్పులు జరుపకుండా గుంపును చెదరగొట్టడం సాధ్యం అయ్యుండవచ్చునని నేను భావిస్తున్నాను. కాని వాళ్ళంతా మళ్ళీ తిరిగివచ్చి నన్ను అవహేళన చేసేవారు. నేను చేతగాని వాడిన య్యుండేవాడిని."హంటర్ కమిషన్ సమక్షంలో డయ్యర్ పేర్కొన్నాడు.అంతే గాకుండా ఆ స్థలంలోనికి వాహనాలు వెళ్ళగలిగితే తాను మెషిన్ గన్లతో కాల్పులు జరిపించి ఉండేవాడినని, కాని ఇరుకైన సందులలోకి సాయుధ వాహనాలు వెళ్ళడం కుదరలేదని చెప్పాడు. జనం చెల్లా చెదురైనా గాని కాల్పులు ఆపలేదని, కొద్దిపాటి కాల్పులవల్ల ప్రయోజనం లేదని, జనం అంతా వెళ్ళిపోయేదాకా కాల్పులు జరపడం తన బాధ్యత అని చెప్పాడు. గాయపడినవారిని ఆసుపత్రులకు తరలించడం తన బాధ్యత కాదు గనుక అలాంటి ప్రయత్నమేమీ చేయలేదని, ఆసుపత్రులు తెరచి ఉన్నందున వారే వెళ్ళవచ్చునని కూడా అన్నాడు.భారతదేశంలో దీనికి ప్రతిగా తీవ్రమైన ఆగ్రహావేశాలు వ్యక్తమ య్యాయి. పంజాబ్ లో జరుగు తున్న స్వాతంత్ర్యోద్యమానికి మరింత ఆజ్యం పోసింది. 1920 లో గాంధీజీ ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించడానికి నాంది పలికింది. భగత్ సింగ్ విప్లవ కారుడిగా మారడానికి కూడా ఈ సంఘటనే కారణం. విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్, బ్రిటీష్ ప్రభుత్వం తనకిచ్చిన సర్ బిరుదును ఇంగ్లండు ప్రభువుకు తిరిగి ఇచ్చివేశాడు. మొత్తమ్మీద ఈ సంఘటన స్వాతంత్ర్యోద్యమానికి మరింత స్ఫూర్తినిచ్చి వేగవంతం చేసింది.

# విలువల కోసం పాటుపడిన ధీరుడు

మనస్సాక్షిని వంచింపలేక, విలువలకై పరితపించి, తాము నమ్మిన సిద్ధాంతాల నుండి దూరం కాలేక, ఎలాంటి త్యాగాలకైనా సిద్దమై, కుల తత్వాన్ని ఎట్టి స్థితిలోనూ ప్రదర్శింపక భారత దేశచరిత్రలో ప్రత్యేక స్థానాన్ని పొందిన మానవతావాది బి.పి.మండల్‌గా ప్రసిద్దులైన బిందేశ్వర ప్రసాద్ మండల్. భారత పార్లమెంట్ సభ్యులుగా, బీహార్ ముఖ్యమంత్రిగా, వెనకబడిన తరగుతుల కమిషన్ చైర్మన్‌గా, పదవి లేవైనా, లక్ష్య సిద్ధికై వాటిని తృణప్రాయంగా భావించి ఆదర్శనీయులు అయినా రాయన. ధనిక జమీందారీ కుటుంబంలో జన్మించినా, వెనక బడిన వర్గాల అభ్యున్నతికి రాజీలేని సిద్ధాంత పరపోరాటాలు చేసి, బీసీల బాంధవునిగా చిరస్థాయిగా నిలిచిపోయారు మండల్. 1918 ఆగస్టు 25 న బీహార్ లోని బనారస్ లో యాదవ భూస్వామ్య కుటుం బంలో జన్మించి మాధేపురా జిల్లాలో ని మోరో గ్రామంలో పెరిగిన మండ ల్ మండే పురంలో ప్రాథమిక విద్యను, దర్భాంగాలో ఉన్నత విద్యను పూర్తి చేశారు. 1930లో పాట్నాలో ఇంటర్ పూర్తి చేసి, కలకత్తా ప్రసిడెన్సీ కళాశాలలో ఉన్నత విద్యాభ్యాసం కోసం చేరి, అనివార్య కారణాల వల్ల చదువు వదిలిపెట్టారు. 23వ ఏట జిల్లా కౌ కౌన్సిల్‌కు, 1945 – 51 మధ్య మాధేపురాలో జీతం లేకుండా స్వచ్ఛందంగా జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గా పని చేశారు. జాతీయ కాంగ్రెస్లో చేరి రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు.బీహార్ శాసనసభకు 1952లో ఎన్నికై, అధికార పార్టీలో ఉంటూ, బీహార్‌లోని కుర్మీలనే బీసీలపై రాజపుత్రుల దాడిని నిరసించి, తమ నియోజకవర్గంలో పామా గ్రామంలో దళితులపై, మైనారిటీలపై పోలీసుల అత్యాచారాల గురించి మాటాడాలని మండల్ భావించారు. కాని అధికార పక్షంలో ఉండి మాటాడ కూడదని ని సిఎం ఆదేశిస్తే, నమ్మిన విలువల కోసం పార్టీ నుండి వైదొలిగి, రామ్ మనోహర్ లోహియా, జయప్రకాశ్ నారాయణ్ స్ఫూర్తి ద్వారా సంయుక్త సోషలిస్టు పార్టీలో చేరి, ప్రతిపక్ష పాత్ర పోషించ డానికి వెనకాడలేదు. 1967లో సోషలిసు అభ్యర్థుల ఎంపికపై ఆయన సల్పిన కృషి, ప్రచారం కారణంగా 1962లో కేవలం 7 సీట్లకేపరిమితంగా ఉన్న పార్టీకి 1967లో 69 సీట్లు రావడం ఆయన చిత్తశుద్ధికి తార్కాణం. బీహార్ ని ప్రప్రథమ కాంగ్రెసేతర ప్రభుత్వంలో ఎంపీ అయి ఉండీ, ఆరోగ్య మంత్రిత్వ బాధ్యతలు స్వీకరిం చారు. ప్రభుత్వంతో విభేదాల వల్ల కాంగ్రెస్ పార్టీ బయటి మద్దతు పొంది, 1968 ఫిబ్రవరి 1న ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్ మద్దతు పొంది ఉన్నా, సీనియర్ కాంగ్రెస్ నేతల అవినీతిపై అయ్యర్ కమిషన్ ద్వారా విచారణ జరిపించడంలో వెనకాడలేదు. కమిషన్ నివేదికను బయటపెట్టరాదనే నాటి ప్రధాని ఇందిర ఒత్తిడితో రాజీ పడక పోవడం మూలాన అవిశ్వా సం, ఫలితంగా రాజీనామా చేయాల్సి వచ్చినా వెరవలేదు."ఓట్లు సంపాదించడానికి కులపర విజ్ఞపులు చేసినా, ప్రభుత్వ నిర్ణయాలలో కులతత్వం సహించేది లేదని" స్పష్టం చేసిన ధీశాలి, నిష్పక్షపాతి ఆయన. 1967 మార్చి 5న సోషిత్ దళ్ (అణగారిన ప్రజల పార్టీ) స్థాపించి, 1967 నుండి 70 వరకు లోకసభ సభ్యుడిగా, 1972 లో తిరిగి ఎన్నికై, నాటి సిఎం పాండే, మిథిలా విశ్వవిద్యాలయంలో కింది స్థాయి ఉద్యోగం నుండి వైస్ ఛాన్సలర్ వరకు ఒకే కులానికి చెందిన వారిని నింపాలని ప్రయత్నాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 1974లో శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి, జయప్రకాశ్ నారాయణ్ నేతృత్వంలో చేరి, అవినీతి వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషిం చారు. 1977లో జనతా పార్టీ పక్షాన లోకసభకు ఎన్నికై, 79 వరకు కొనసాగారు. ఎమర్జెన్సీ అనంతరం అధికారానికి వచ్చిన జనతా ప్రభుత్వం ఇందిరా గాంధీ పై కక్ష సాధింపును వ్యతిరేకించారు.ఇది మండల్ ఆదర్శ వ్యక్తిత్వ ఒక పార్శ్వం కాగా, సామాజిక, విద్య తదితర రంగాల్లో ఇతర వెకబడిన వర్గాల సమానత్వాన్ని ఆయన స్వప్న సాకారానికి అనన్య సామాన్య కృషి మరో పార్శ్వం. సామాజిక, ఆర్థిక, విద్యామూలాలను కనుగొని, బీసీ కులాలవారు దేశంలో 52 శాతం ఉన్నారని, వారికి న్యాయ పరంగా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కృషి చేశారు. 1979 జనవరి 1 న నాటి ప్రధాని మొరార్జీ దేశాయ్ ఐదుగురు సభ్యులతో పౌర హక్కుల కమిషన్ నియమించగా, మండల్ చైర్మన్‌గా, 1980 డిసెం బర్ 31న నివేదిక అందజేశారు. అన్ని ప్రభుత్వ, విద్యా సంస్థలు ఇతర వెనక బడిన తరగతులు బిసి) అభ్యర్థులకు రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయించాలని సిఫార్సు చేశారు. రిజర్వేషన్లు 50శాతం, మించరాదనే సుప్రీం ఆదేశాలను అనుసరించి, ఎస్సీ, ఎస్టీలతో కలిపి 49 శాతం ఉండేలా బీసీ లకు 27శాతం రిజర్వేషన్లు ఉండాలని కమిటీ ద్వారా సిఫార్సు చేశారు. తర్వాత వచ్చిన ఇందిర ప్రభుత్వం అమలు చేయక పో గా దశాబ్దం తర్వాత విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ప్రధాన మంత్రిత్వ పాలనలో అమలుకు నోచుకుంది. 1982 ఏప్రిల్ 13న మండల్ మరణించారు. భారత ప్రభుత్వం ఆయన గౌరవం ఒక పోస్టల్ స్టాంప్ విడుదల చేసింది. భారతీయ రాజకీయ, సామాజిక, చారిత్రిక నిర్మాణాలలో మండల్ కమిషన్ నివేదిక పాత్ర మరపురానిది, చారిత్రకమైనది. మండల్ వర్ధంతి సందర్భంగా వెనకబడినవర్గాల మార్గదర్శకులైన మండల్‌కు ఘనంగా నివాళి అర్పించాల్సిన అవసరం ఉంది.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.



నారాయణఖేడ్ మండల ఏప్రిల్11వుదయం (ప్రతినిధి): పరిధిలోని సంజీవరావుపేట గ్రామంలో ఈరోజు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (సేర్ప్/ FPC నారాయణఖేడ్) ద్వారా యాసంగి మరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు.

అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రైతుల పండించిన చివరి గింజల వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడారు మరియు రైతుల పార్టీ కాంగ్రెస్ పార్టీ రైతులకు ఏళ్ల వేళల అండగా ఉంటూ రైతులకు కావలసిన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ ద్వారా అందిస్తున్నాం అని మరియు పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తున్నామని రైతులకు సన్న వడ్లకు 500 బోనస్ ఇవ్వడంతో సన్న వడ్లను రైతులు పండించడానికి ఆసక్తి చూపుతున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మాణిక్ గౌడ్ మాజీ ఎంపీటీసీ,నర్సింలు మాజీ సర్పంచ్, సాయిలు SC సెల్ అధ్యక్షులు,అంజయ్య మాజీ ఎంపీటీసీ, తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య పాల్గొన్నారు, మరియు సంజీవ రావు పేట్ గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరశురామ పురస్కార్ అవార్డు గ్రహీత గా పటాన్చెరు వాసి ఆవంచ సుధాకర్



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు ఏప్రిల్11వుదయం (ప్రతినిధి): ఎస్ ఎస్ ఎస్ డివోషనల్ గ్రూప్, మహారాష్ట్ర సేవా సంఘం వారి ఆధ్వర్యంలో గత కొన్ని దశాబ్దాలుగా అయ్యప్ప స్వామి సేవా కార్యక్రమాలు, అయ్యప్ప స్వామి భజనలు మహిమలను దేశవ్యాప్తంగా ప్రచారం చేసినందుకు, అనునిత్యం నిష్ట నియమాలు పాటిస్తూ ,అయ్యప్ప స్వామి సేవలు అందించిన వారిని గుర్తించి,ప్రతి జిల్లా నుండి ఒక ఉత్తమ గురుస్వామిలను కేరళ, తమిళనాడు, కర్ణాటక తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి ఎన్నుకొని వారికి ఘనంగా సత్కారం చేస్తూ ఉంటారు. 2024 సంవత్సరం కి గాను పరుశురామ క్షేత్రం శబరిమల, పంప ఆంజనేయ ఆడిటోరియం నందు సంగారెడ్డి జిల్లా నుండి పటాన్చెరు వాసి శ్రీ ఆవంచ సుధాకర్ గురు స్వామి గారికి పరశురామ పురస్కార్ అవార్డు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శివ నరసింహన్ తంత్రి, మాజీ టి డి బిఅధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## మూడు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన చిట్టి దేవేందర్ రెడ్డి



కొండపాక ఏప్రిల్11వుదయం (ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో కొండపాక మండల పరిధిలోని తిమ్మారెడ్డి పల్లి, బందారం, అంకిరెడ్డి పల్లి గ్రామాల్లో శనివారం రోజు పాక్స్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు డీసీసీబీ ఛైర్మెన్ చిట్టీ దేవేందర్ రెడ్డి. అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వడ్ల కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా, దళారులకు ధాన్యం అమ్మి నష్టపోకుండా ఉండాలనే మంచి ఉద్దేశం తో ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు ,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వాసరి లింగారావు, సీనియర్ నాయకులు కనకరాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ కోయ్యడ వేంకటేశం, సుదర్శన్, బట్ట పర్శరాములు,రాసుల శ్రీనివాస్, నరేందర్ రావు,నరసింగరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు అంజయ్య, వేంకటేశం ,ప్రభాస్వమాలీ సంఘం కార్మికులు ,గ్రామ ప్రజలు, ప్రవిణ్ నరేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.



నారాయణఖేడ్ మండల ఏప్రిల్11వుదయం (ప్రతినిధి): పరిధిలోని కొండాపూర్ ప్రసిద్ధి చెందిన ఆలయం లో హనుమాన్ జయంతి సందర్భంగా ఈరోజు ఆంజనేయ స్వామి వారి కి ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాదాలు స్వీకరించిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు మరియు వారి సోదరులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి గారు. అనంతరం కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ సంగ్రామ్ మహారాజ్ గారు వారిని శాలువాతో సన్మానించి ఆశీర్వదించడం జరిగింది. అనంతరం వారు అక్కడ ఏర్పాటు చేసిన హెూమ యజ్ఞ పూజ కార్యక్రమంలో పాల్గొని అనంతరం అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ గారు, పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి గారు ,పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గద్వాల ఎల్ ఐ సి ఆఫీస్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు



గద్వాల ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి) జాతీయ భీమా సంస్థ గద్వాల శాఖ కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని సీనియర్ బ్రాంచ్ మేనేజర్ చండీశ్వర్ తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా హైద్రాబాద్ డివిజన్ పరిధిలో ఉన్న బ్రాంచి లన్నింటిలో సంవత్సరిక బడ్జెట్ ఏడు పిల్లర్లు సాధించి మొదటి స్థానం కైవసం చేసుకుందని మేనేజర్ తెలిపారు. జాతీయ స్థాయిలో తొమ్మిదో స్థానం, సౌత్ సెబ్ట్రల్ జోన్ స్థాయిలో ఐదవ స్థానం కైవసం చేసుకుందని తెలిపారు. 2024–25 ఆర్థిక సంవత్సరం కు గాను 8450 పాలసీలు పూర్తి చేసి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన విషయం సీనియర్ బ్రాంచ్ మేనేజర్ చండీశ్వర్ మీడియాకు తెలిపారు. ఈ విజయం వెనుక ప్రతి ఏజెంట్, ప్రతి ఉద్యోగి సహాయ సహకారాలు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా విజయోత్సవ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ విజయోత్సవాల లో పాల్గొనడానికి హైద్రాబాద్ డివిజన్ నుంచి విచ్చేసిన అతిధులు జిలానీ బాషా, రామచందర్ లు ముఖ్య అతిధులు గా పాల్గొని లక్ష్మీ పూజ కార్యక్రమం ప్రారంభించారు. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ చండీశ్వర్ అతిథులను సత్కరించి సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల యూనియన్ సెక్రెటరీ రంగారావు అతిధులను సత్కరించి సభను ఉద్దేశించి మాట్లాడారు. ఏజెంట్ ల కృషి ఫలితంగా ఇంతటి గొప్ప విజయాన్ని సాధించామని అధికారులు తెలిపారు. ఇంతటి విజయానికి కారకులైన ఏజెంట్ లకు, అధికారులకు, తోడ్పడిన ప్రతి ఒక్కరికి మేనేజర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డెవలప్మెంట్ అధికారి వెంకట రెడ్డి, వేణుగోపాల శర్మ, మురళి కృష్ణ, ఏజెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు పంటనష్టపోయిన రైతులని ఆదుకోవాలి



మరికల్ మండల ఏప్రిల్11వుదయం (ప్రతినిధి): కేంద్ర పరిధిలోని ఎక్లాస్పూర్ గ్రామ శివారులో వర్షాలకు పంట నష్టపోయిన రైతులని ఆదుకోవాలని శనివారం సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రాంరెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాల్ రైతులతో కలిసి పంట పొలాలని పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్లాస్పూర్ కు చెందిన నర్వ లక్ష్మయ్య కు చెందిన మొక్కజొన్న పంట లో వెండి ఎకరలు మరియు వరి పంట పూర్తిగా దెబ్బ తిన్నాయి వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఇప్పటివరకు పంట పొలాలు పరిశీలించలేదని ఆయన అన్నారు రైతులని వెంటనే ప్రభుత్వము ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు నష్టపరిహారం వెంటనే రైతులకు అందించాలని ఆయన కోరారు

## ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో ఘనంగా మహనీయుల జయంతి వేడుకలు



గద్వాల ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి)గద్వాల పట్టణంలోని ప్రియదర్శిని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహనీయుల జయంతులను పురస్కరించుకుని శుక్రవారం మహాత్మా జ్యోతిరావ్ బా పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మీనాక్షి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళిలర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారతీయ – సమాజంలో అనాదిగా, కాలానికి అనుగుణంగా మార్పులు వస్తూ సమాజాన్ని చైతన్యం చేయడంలో మహనీయులు కృషి ఎంతో ఉంది అన్నారు. పూలే, అంబేద్కర్ మన సమాజానికి మన దేశానికి చేసిన సేవలను విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సిజి లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో విద్య ద్వారానే మార్పు ఆశించవచ్చు అని అన్నారు. ఈ

## మధిరలో రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టండి : అఖిలపక్ష నాయకులు



మధిర ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి)మధిర పట్టణంలో రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అఖిలపక్ష నాయకులు అధికారులను కోరారు.శనివారం మధిర పట్టణంలో రైల్వే పాత గేటు వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అఖిలపక్ష నాయకులతో కలిసి పట్టణ ప్రజలు వ్యాపారస్తులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ పాత రైల్వే గేట్ వద్ద రహదారిని మూసి వేయడం వలన విద్యార్థులు,వ్యాపారస్తులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వ్యాపారాలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని తక్షణమే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు.మధిర పట్టణాన్ని రెండుగా చీల్చోదని అధికారులను కోరారు.ప్రజల రాకపోకలు అంతరాయం కలిగే విధంగా అడ్డుగా నిర్మిస్తున్న గోడలను తక్షణమే నిలిపివేయాలి అని అన్నారు.

## అంబేద్కర్ జయంతి లోగా విగ్రహ ఏర్పాటు పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా ఏప్రిల్11వుదయం (ప్రతినిధి): ఈ నెల 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డా? బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని విగ్రహం ఏర్పాటు పనులను రేపటిలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తాలో కొనసాగుతున్న డా? బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా? బి.ఆర్.అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ నెల 14వ తేదీన డా? బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లాలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా విగ్రహ ఏర్పాటు పనులు వేగవంతం చేసి ఈ నెల 14వ తేదీన ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జయంతి వేడుకలలో భాగంగా నిర్వహించే కార్యక్రమాల సంబంధిత పనులను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షిద్దాం.. స్వేచ్ఛ, సమానత్వాన్ని పొందుదాం"... భూపతి వెంకన్న గౌడ్



తుంగతుర్తి/ శాలిగౌరారం, ఏప్రిల్11వుదయం (ప్రతినిధి): భువనగిరి పార్లమెంట్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశానుసారం "జై బాపు".." జై భీమ్".." జై సంవిధాన్ అభియాన్" కార్యక్రమాన్ని శాలిగౌరారం మండలంలోని అంబారిపేట గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి ,జై బాపు.. జై భీమ్..జై సంవిధాన్ అభియాన్ మండల కోఆర్డినేటర్ భూపతి వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు స్వేచ్ఛ,సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన బాబా సాహెబ్ అంబేద్కర్లను బిజెపి, ఆర్ఎస్ఎస్ అవమానపరుస్తున్నాయని మండిపడ్డారు.

పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని అన్నారు.మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత, లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తుందన్నారు. ఈ పాదయాత్ర ద్వారా రాజ్యాంగం గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించేందుకు వారు చేసిన సేవలను నేటి తరానికి తెలియపరిచే ఉద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, జిల్లా కార్యదర్శి గుని వెంకటయ్య, మండల అధికార ప్రతినిధి బోడ విజయ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బోడ అరుణ్, మాదారం గ్రామ మాజీ ఎంపిటిసి నోముల జనార్ధన్, వల్లాల గ్రామ మాజీ సర్పంచ్ షేక్ ఇంతియాజ్,

ఉపసర్పంచ్ గుండ్లపెల్లి సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడాల రమేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్ , యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ వేముల సాయి, అంబారిపేట మాదారం గ్రామ శాఖ అధ్యక్షుడు చిర్రబోయిన లింగస్వామి, తోటకూరి పరుశురామ్, మండల కాంగ్రెస్ నాయకులు గుత్తా రవీందర్ రెడ్డి, గర్దాసు లింగయ్య,మంగదుడ్ల శీను, మాధగోని అంజయ్య,భూపతి శీను ,లింగాల శేఖర్, మొలుగురి సోమయ్య,పానుగంటి జానీ, మహేష్, ఏషాబోయిన నాగరాజు, బీరం బీష్మరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖేష్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం





మధిర ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి) మధిర సేవా సమితి ఆధ్వర్యంలో మువ్వా రామకృష్ణ, లక్ష్మీ గార్ల కుమారుడు ముఖేష్ (అమెరికా)పుట్టిన రోజు సందర్భంగా మధిర పట్టణంలోని ఆర్కె ఫౌండేషన్, ఆదరణ ఫౌండేషన్ అనాధాశ్రమంలోని అనాధలకు అభాగ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ముఖేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మధిర సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు.మువ్వా రామకృష్ణ సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప విషయమని మునుముందు సేవా కార్యక్రమాలు చేస్తూ పేద ప్రజలకు సహాయ సహకారాలు చేస్తూ ఉండాలని కోరారు. ప్రతి ఒక్కరూ వారి వారి పుట్టినరోజులు పెళ్లిరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు చేస్తూ లేని వారికి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మధిర సేవా సమితి అధ్యక్షులు పల్ల పోతు ప్రసాదరావు, మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి, మధిర పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా కిరణ్ కుమార్, దాచేపల్లి ముత్యాలు,వేములపల్లి శ్రీనివాసరావు, మధిర పౌర సమాచార సేవా కేంద్రం అధ్యక్షులు మహంకాళి వెంకట శ్రీనివాసరావు, ఒట్టే సైదులు, దొడ్డ శ్రీనివాస రావు, కుంచం కృష్ణ రావు, చల్లా సత్యనారాయణ,మాచర్ల శ్రీనివాసరావు,ఏలూరు దుర్గ ప్రసాద్, కోన నరసింహారావు, వేముల నవీన్ కుమార్, బాహటం వనజ, నేరెళ్ల శ్రీనివాసరావు, బాహటం శ్రీనివాసరాజు, కష్టాల సతీష్, గాలి ప్రసాద్, దాచేపల్లి రాము, చలువాది కృష్ణమూర్తి (ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్), నకిరికంటి గోవింద్, చెడె అయ్యప్ప,ఎస్ కే జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



దేవరకద్ర మండల ఏప్రిల్11వుదయం (ప్రతినిధి): కేంద్ర పరిధిలోని కురుమూర్తి స్వామి దేవాలయంలో శనివారం హనుమాన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కురుమూర్తి స్వామి దేవస్థానం చైర్మన్ గారు గౌని గోవర్ధన్ రెడ్డి గారు పాల్గొన్నారు పూజల అనంతరం అన్నదానాలు చేశారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## కాకర్ల భీమయ్యకు ఘన సన్మానం



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి) హనుమాన్ జయంతి సందర్భంగా నారాయణపేట పట్టణంలో ఉసిర్ల ఆంజనేయస్వామి టెంపుల్ కమిటీ సభ్యులు కాకర్ల భీమయ్యకి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరఫ్ నాగరాజు, మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ కోనంగేరి హనుమంతు, ఉసిర్ల కిష్టప్ప,కృష్ణ, గుట్ట మీది నరేష్, గుట్ట మీది కిష్టప్ప,జంగిటి శ్రీనివాస్, లక్ష్మణ్ , కృష్ణ ,ఉసిర్ల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో కాకర్ల భీమయ్య చేస్తున్న సేవలను గుర్తించి ఈ సన్మాన కార్యక్రమం చేసినట్లు వారు తెలిపారు.

### ధ్వజస్తంభం, విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ



గద్వాల ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి) గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలోని శ్రీ కొండేటి ఆంజనేయస్వామి నూతన ఆలయ ప్రారంభోత్సవం, ధ్వజస్తంభం, నవగ్రహ, వాస్తు పూజ, వినాయక, లింగ ప్రతిష్ఠ కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరై స్వామి వారి దర్శనం చేసుకుని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నిర్వాహక కమిటీ సభ్యులు అతిధులను సన్మానించారు.

## ఎంగేజ్మెంట్ వేడుకలలో పాల్గొన్న నందిన్నె కాంగ్రెస్ పార్టీ నాయకులు



గద్వాల ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి) కేటి దొడ్డి మండలం నందిన్నె గ్రామంలో కుర్వ గోకారప్ప కూతురు ఎంగేజ్మెంట్ వేడుకలలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, నందిన్నె మహదేవ్, గిడ్డప్ప, గోకారప్ప, తొండ్ల గోకారప్ప, కోతుల రాము, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి



కల్వకుర్తి ఏప్రిల్ 12 (వు దయం ప్రతినిధి) కల్వకుర్తి పట్టణంలో హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , పొల్యూషన్ కమిటీ సభ్యులు బాలాజీ సింగ్ మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్లు పాల్గొన్నారు అనంతరం మార్చర్ల లో జరిగిన వివాహ వేడుకల్లో హాజరయ్యారు. మరియు కందుకూరు మండలం లోని లేమూరు గ్రామంలో జరిగిన కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్నారు.అనంతరం వారిని కమిటీ సభ్యులు శాలువలతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారిని సన్మానించారు కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ రెడ్డి,, రమాకాంత్ రెడ్డి, హరి కాంత్ రెడ్డి, బాలు నాయక్ తో పాటు పలువురు పాల్గొన్నారు

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

మంచిర్యాల, ఏప్రిల్11వుదయం ప్రతినిధి): మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో పద్మశాలి మండల కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని జన్నారం ఎస్సై రాజవర్ధన్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని సంఘం నాయకులు తెలిపారు. రాబోయే రోజుల్లో సంఘం తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

వేములవాడ, ఏప్రిల్11వుదయం ప్రతినిధి): వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ కు ఆలయ కమిటి సభ్యులు, అర్చకులు పూర్ణకుంభతో స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ మన ప్రాంతంలో ఎంతో పురాతన ఆలయం ఉండటం మన ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు.

## అంబేడ్కర్ జయంతిని విజయవంతం చేయాలి

పెద్దపల్లి, ఏప్రిల్11వుదయం ప్రతినిధి): ఏప్రిల్ 14న జిల్లా కేంద్రంలో నిర్వహించే అంబేడ్కర్ జయంతి వేడుకలను ప్రజలందరూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 14న ఉదయం 10-30 గంటలకు బస్టాండ్ వద్ద అంబేడ్కర్ చౌరస్తాలో నిర్వహించే అంబేడ్కర్ జయంతి వేడుకలలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలు పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

## కాలుపోయిన వ్యక్తికి జైపూర్ ఫుట్ అందజేత

మానకొండూరు, ఏప్రిల్11వుదయం ప్రతినిధి): జమ్మికుంట అంబేడ్కర్ కాలనీకి చెందిన వడ్లూరి పోచయ్య కొన్నేళ్ల క్రితం ప్రమాదవశాత్తు కుడికాలు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ జైపూర్ ఫుట్ అందజేశారు. మంగళవారం గాదె గుణసాగర్ మాట్లాడుతూ ఎంపీ ఐఏఎస్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న పరికిపండ్ల నరహరికి పోచయ్య సమస్యను తెలపగా జైపూర్ ఫుట్ అందించడానికి సహకరించారన్నారు.

### పచ్చదనం పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

కరీంనగర్, ఏప్రిల్11వుదయం ప్రతినిధి): ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం మంగళవారం కార్యక్రమాలు కొనసాగాయి. నగునూరు, తీగలగుట్టపల్లి, వల్లంపహాడ్లలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.
మూడు యూనిట్ల వాలంటీర్లు ఇందులో పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రతను ప్రజలందరూ తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. పడాల తిరుపతి, డాక్టర్ అర్జున్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## భట్టి విక్రమార్క ఆదేశాలతో గుంతల మయమైన రోడ్డుకు మరమత్తులు పూర్తి



మధిర ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి) మధిర మండలంలో సిరిపురం క్రాస్ రోడ్డు నుండి జాలిముడి వరకు నూతనంగా నిర్వహిస్తున్నటువంటి రోడ్డు కాంట్రాక్టర్ పనులను త్వరగా పూర్తి చేయకపోవడం వల్ల ఆ రోడ్డు గుంతల మయి వచ్చే పోయే వాహనాల ప్రమాదానికి గురవుతున్నాయికాగా శనివారం భట్టి విక్రమార్క ఆదేశాలతో క్లస్టర్ ఇన్చార్జిలు అద్దంకి రవికుమార్, దుంప వెంకటేశ్వర్ రెడ్డి, పులిబండ్ల చిట్టిబాబు, మల్లవరం జారిముడి గ్రామాలకు వెళ్ళగా అక్కడ గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కరివేద రాంబాబు, కొంగర వెంకటేశ్వరరావు, బొగ్గుల కృష్ణారెడ్డి,
తడికమల్ల ప్రభాకర్లు, గుంతలు మాయమైన రోడ్డు విషయాన్ని ఇన్చార్జిలకి చెప్పగా వెంటనే శాసనసభ్యులు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి ఫోన్ ద్వారా తెలియజేసినారు. భట్టి విక్రమార్క అధికారులతో మాట్లాడి ప్రమాదకరంగా ఉన్నటువంటి రోడ్డు గుంటలను సరిచేసి ప్రమాదాలు జరగకుండా చూడాలనిఅధికారులకు ఆదేశించగా వెంటనే లారీలతో వెట్ మిక్స్ డోజర్లు తో రోడ్డు మరమ్మతులు చేపట్టడం జరిగింది ఆయా గ్రామాల ప్రజలు భట్టి విక్రమార్క వేగంగా స్పందించి అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డును సరి చేయించడం పట్ల హర్ష%శీ% వ్యక్తం చేస్తూ బీటి రోడ్డు పనులను త్వరితగతిన చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రొంపి మల్ల మల్లవరం జాలిముడి రామచంద్రపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మద్యం సేవించి వాహనం నడపడం నేరం!

### - సేవించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు



హనుమకొండ, ఏప్రిల్ 12(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మద్యం సేవించి వాహనం నడపడం నేరమని, వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. వానదారులు మద్యం సేవించి వాహనం నడవడం ద్వారా పత్యక్షంగాని, పరోక్షంగాని రోడ్డు ప్రమాదాలకు ప్రధానకారకులు కావడంతో కొన్ని సందర్భల్లో సదరు మద్యం సేవించి వాహనదారుడు సైతం రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారు. తద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇది దృష్టిలో వుంచుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ మద్యం సేవించి వాహనదారుల వలన కలిగే రోడ్డు ప్రమాదాల నివారణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో భాగం వరంగల్ ట్రైసిటి పరిధిలో ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీసులు నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు చేపట్టడం జరుగుతుందని. అలాగే గ్రామీణా ప్రాంతాల్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు నిర్వహించబడుతున్నాయి. ప్రధానం వరంగల్ ట్రై పరిధిలో ట్రాఫిక్ పోలీసులు చేపట్టే తనీఖీల్లో పట్టుబడిన వాహనదారులకు ముందుగా కమిషనరేట్ కార్యాలయములోని ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ వాహనదారుల కుటుంబ సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం కోర్టులో న్యాయమూర్తి ఎదుట పర్చడం ద్వారా వాహనదారులకు కోర్టులో జైలు శిక్ష లేదా జరిమానా విధించడం జరుగుతుందని. వరంగల్ పోలీస్ కమిషనరేట్లో గత నెల రోజుల్లో ముమ్మరంగా జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో మొత్తం 3029 కేసులు నమోదు కాగా, ఇందులో 53 మందికి వాహనదారులకు జైలు శిక్ష విధించగా, మరో 15మంది వాహనదారులకు సామాజిక సేవ చేయాలంటూ కోర్టు తీర్పు నివ్వగా, 15లక్షల 72వేల ఆరువందల రూపాయలు వాహనదారులు ఫైన్ రూపంలో కోర్టులో జరిమానాలు చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు.
మీ కుటుంబాన్ని దృష్టిలో వుంచుకోని వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపవద్దని, మీరు చేసే తప్పిదాలతో ఇతరులు కూడా ప్రాణాలు కోల్పోయినవారు కొందరైతే మరి కొందరు ఆంగవైకల్యంగా జీవితాలను కొనసాగిస్తూన్నారని. ఇకన్కైన వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని. వాహనదారులు మీ గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే వరంగల్ కమిషనరేట్ పోలీసుల ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

## గ్రూప్-1 పరీక్షలో సత్తా చాటిన వీణాను సత్కరించిన రాజ్ కుమార్ రెడ్డి





నారాయణపేట టౌన్ ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి) గ్రూపు-1 పరీక్షల్లో నారాయణపేట పట్టణానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ సల్ల శ్రీనివాస్-వసుంధరల కుమార్తె సల్ల వీణ ఇటీవల విడుదలైన గ్రూపు-1 ఫలితాల్లో 485.5 మార్కులను సాధించారు. విషయాన్ని తెలుసుకున్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి,ఫౌండేషన్ సభ్యులతో కలిసి శనివారం వారి నివాసానికి తరలివెళ్లి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, హన్మంతు, రుద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎం.సంతోష్, గోపాల్ గౌడ్, అశోక్, వై.సంతోష్, నర్సింహనాయుడు, చల్లా వెంకటేష్, గోపాల్, శివరాజ్ తదితరులు ఉన్నారు.

రూ.1.25 లక్షలతో ధ్వజస్తంభం ఏర్పాటు...

ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సూచించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని శాసనపల్లి రోడ్డులో ఉన్న ఉసిర్ల హనుమాన్ దేవాలయం ముందు భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.1.25 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభాన్ని హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం రాజ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉసిర్ల హనుమాన్ ఆలయం వద్ద ధ్వజస్తంభం లేదని గతకొన్ని రోజుల క్రితం నిర్వాహకులు తమను కలిసి విన్నవించారని తెలిపారు. రూ.1.25 లక్షలతో నూతనంగా ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేయించి ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. అంతకుముందు హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డిని, ఫౌండేషన్ సభ్యులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు సరాఫ్ నాగరాజు, కొన్నంగిరి హన్మంతు, లక్షణ్, నారాయణ, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, హన్మంతు, రుద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎం.సంతోష్, గోపాల్ గౌడ్, అశోక్, వై.సంతోష్, నర్సింహనాయుడు, చల్లా వెంకటేష్, గోపాల్, శివరాజ్, వంశీరెడ్డిలతో పాటు హరికృష్ణ ప్రభూజీ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### గొడుగు గేరి అభయాంజనేయ స్వామికి కిలో వెండి బహూకరణ





నారాయణపేట టౌన్ ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి)

నారాయణపేట జిల్లా కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గొడుగు గేరి అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గొడుగుగేరి అభయాంజనేయ స్వామికి కుంటిమారి కుటుంబ సభ్యులు స్వామికి కిలో వెండిని బహుకరించి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. అశోక్ నగర్ విధిలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారి జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మొదటి స్వామి వారికి ఆకు పూజలు చేసి పంచామృతాలతో అభిషేకం, విశేష అలంకరణ, మహా మంగళ హారతులు సమర్పించారు. అనంతరం ఉత్సవ మూర్తి తో పల్లకి సేవ భజన సంకీర్తనలు, బాజా భజంత్రీలు మధ్య ఊరేగింపు నిర్వహించారు. ఆలయ కమిటీ, భజరంగ్ దళ్ యువజన సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. గొడుగు గిరి ఆలయ కమిటీ సభ్యులు మిర్చి వెంకటయ్య, పళ్ళ వెంకట్ రాములు, బొంబాయి నర్సింలు, కిలో వెండి దానం చేసిన వారు కుంటిమారి సాయమ్మ, కుంటిమారి నర్సింలు, కుంటిమారి అశోక్ కుమార్, కుంటిమారి నారాయణ, మోహన్, అశోక్ నగర్ వీధి అభయాంజనేయ స్వామి ఆలయంలో భీష్మ ఫౌండేషన్ ఛైర్మెన్ రాజ్ కుమార్ రెడ్డి స్వామి వారిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు, భజరంగ్ దళ్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి) లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల పోటీనవదుర్గ ఆధ్వర్యంలో పి జెడ్ సి లయన్ అల్లాడి శోభా ప్రవీణ్ సౌజన్యంతో శనివారం కోరుట్ల పట్టణ పాత మున్సిపల్ కార్యాలయం ముందు కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సెకండ్ బాయ్స్ డిస్టిక్ గవర్నర్ గా ఎన్నికైన లయన్ గుంటుక చంద్ర ప్రకాష్ లు విచ్చేశారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలు చేయడం చాలా అభినందనలు ఈ కార్యక్రమంలో రిజినల్ చైర్మన్ పోతాని ప్రవీణ్ జిల్లా లీడర్ అల్లాడి ప్రవీణ్ కుమార్ క్లబ్ చాటర్ ప్రెసిడెంట్ గుంటుక కవిత క్లబ్ అధ్యక్షులు పోతాని శ్రీలత ట్రెజరర్ మంచాల రోజా రమణి పి జెడ్ సి అల్లాడి శోభ మంచాల జగన్ లయన్ ఎలిమెల్ల రామ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ అంబేద్కర్ జయంతి ని విజయవంతం చేయండి.!

### - జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ, ఏప్రిల్ 12(వుదయం జిల్లా ప్రతినిధి) : ఏప్రిల్ 14 వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ కలెక్టర్ కార్యాలయం లో అంబేద్కర్ 134 వ జయంతి సభ గోడపత్రికలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ,అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తదితరులు ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా కమీటీ చైర్మెన్ అంకేశ్వరపు రాంచందర్ రావు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమీటీ సభ్యులు పుట్ట రవి, చుంచు రాజేందర్, యంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు, కమీటి వైస్ చైర్మెన్ గద్దల సుకుమార్ మాదిగ, యంఎస్పి జిల్లా అధ్యక్షులు,కమిటి వైస్ చైర్మెన్ బండారి సురేందర్ లు మాట్లాడుతూ హనుమకొండ పట్టణ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి ఉదయం 8:30 గంటలకు ప్రూలవ్రూలాంకరణ నిర్వహించి,అనంతరం అంబేద్కర్ భవన్ లో ఉదయం 9:00 గంటలకు జయంతి సభ నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని ప్రజలు, ప్రజాసంఘాలు,విద్యార్థి సంఘాల నాయుకులు,కుల సంఘాల నాయకులు, ప్రజా స్వామిక వాదులు, అంబేద్కర్ వాదులు,విద్యార్థులు, మేధావులు, మహిళలు,కార్మికులు, కర్షకులు,అధికారులు సకాలంలో హాజరై అంబేద్కర్ 134 వ జయంతిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ డి డి శ్రీలత,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ ప్రెస్ క్లబ్ గా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్!

### - సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వీ రమణ చేతుల మీదుగా అవార్డు అందుకున్న క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య



హనుమకొండ, ఏప్రిల్ 12(వుదయం జిల్లా ప్రతినిధి) : తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టులకు ఉగాది పురస్కారాల ప్రధానోత్సవం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగింది.
ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా పాల్గొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకటరమణ(ఎన్ వీ రమణ) గారి చేతుల మీదుగా ఉత్తమ ప్రెస్ క్లబ్ అవార్డు అందుకోవటం జరిగింది.
తెలంగాణ రాష్ట్రం నుండి ఉత్తమ ప్రెస్ క్లబ్ గా ఎన్నికైన ఏకైక క్లబ్ "గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్" ఎంపిక కావటం గౌరవ సభ్యులకు దక్కిన గౌరవమని ఈ సందర్భంగా ఉత్తమ ప్రెస్ క్లబ్ అవార్డు అందుకున్న క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారం సదయ్యలు అన్నారు. ఈ అవార్డు క్రమశిక్షణ కలిగిన కార్యవర్గం నిర్వహిస్తున్న అత్యుత్తమ క్లబ్ నిర్వహణకు దక్కిన గౌరవమని చెప్పారు. అవార్డు తమ బాధ్యతను మరింత పెంచిందని మీడియా అకాడమీ ఛైర్మెన్ శ్రీ కే శ్రీనివాసరెడ్డి గారి, యూనియన్ నేతల సూచనలు, సీనియర్ పాత్రికేయుల సూచనలతో ముందుకు వెళుతున్నామని ప్రకటించారు. అవార్డుకు ఎంపిక చేసి, జస్టిస్ ఎన్ వీ రమణ గారి చేతుల మీదుగా అందించిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం బాధ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## బలవంతపు బడుల మూతను మానుకోవాలి.

### బరితెగించి వ్యవహరిస్తున్న ఉన్నతాధికారులు.
### యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్. సదాశివరెడ్డి.



తిరుపతి జిల్లా, చంద్రగిరి, యర్రావారిపాలెం, ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన పాఠశాలల జీ ఓ117 ద్వారా ఏర్పడ్డ ఇబ్బందుల పై సమీక్షించి జీ ఓ 117 ను రద్దు చేసి పాఠశాలల పునర్జీవం కోసం కసరత్తు చేసి 3,4,5, తరగతుల పిల్లలు ప్రాథమిక పాఠశాలలో కొనసాగించాలని అలాగే పిల్లలు ఎక్కువ ఉన్నచోట మోడల్ పాఠశాలలు చేయాలని నిర్దేశించి అందుకు అనుగుణంగా చేపట్టిన పాఠశాలల సద్దుబాటు కార్యక్రమం వలన పాఠశాలలు బాగుపడతాయి అనుకున్నాము చివరకు దాని నిస్వరూపం ఏమిటంటే మోడల్ పాఠశాలల చుట్టూ ఉన్న పాఠశాలల్లోని పిల్లలను మోడల్ పాఠశాలలో చేర్పించి 1,2 తరగతుల ప్రాథమిక పాఠశాలలు మాత్రమే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందుకు అనుగుణంగా పాఠశాలల హెచ్ ఎం ల ద్వారా ఎస్ఎంసి చైర్మన్ల ద్వారా పిల్లలను మోడల్ పాఠశాలలో కలపడానికి బలవంతంగా సమ్మ తి పత్రాలను ఇవ్వాలని అధికారులు ఉపాధ్యాయులపై ఒత్తిడి చేస్తున్నారు. 3,4,5 తరగతుల పిల్లలను మోడల్ స్కూల్కు పంపి నట్లు సమ్మతి పత్రం ఇస్తే అక్కడ ఉన్న ఉపాధ్యాయులను రేషనలైజ్ చేస్తారు. దీని మూలంగా పాఠశాలలో మూతపడతాయి. మోడల్ స్కూల్లో కలిపిన మూడు, నాలుగు,ఐదు పిల్లలు మోడల్ స్కూల్ కు వెళ్లడానికి దూరంగా ఉండటం వల్ల వాళ్లందరూ ప్రైవేట్ పాఠశాల కు వెళ్లడానికి ప్రయత్నం చేస్తారు. దీని మూలంగా ప్రాథమిక పాఠశాల వ్యవస్థ పూర్తిగా కనుమరుగవుతుంది. జీ ఓ 117 వలన మునుపు పది పర్సెంట్ పాఠశాల మూతపడితే ప్రస్తుతం మోడల్ పాఠశాల ఏర్పాటు వల్ల దాదాపుగా 25% పాఠశాల మూతపడటం జరుగుతుంది. దీని పర్యవసానం పేదలకు విద్య దూరం అవుతుంది వేల ఉపాధి పోస్టులు రద్దు అవుతాయి వేల సంఖ్యలో పాఠశాలలు రద్దు కాబడతాయి ప్రభుత్వ ఉచిత విద్య అనేటటువంటి విధానమే లేకుండా పోయే ప్రమాదం ఉంది. కావున ఉన్నతాధికారులు ఈ చర్యలను మానుకొని ప్రాథమిక పాఠశాల విద్యా వ్యవస్థను కాపాడాలని అదేవిధంగా సమాజంలో ఉన్న మేధావులు ,విద్యావంతులు, విద్యా వ్యవస్థ పై దృష్టి సారించాలని కోరుతున్నాను.

## కాసిపేటలో యుద్ధ ప్రాతిపదికన కరెంట్ పనులు



బెల్లంపల్లి, ఎప్రిల్12 (వుదయం ప్రతినిధి) తాండూరు మండలం కాసిపేటలో కరెంట్ సమస్యలకు విద్యుత్ ఏఈ జాన్ ఆధ్వర్యంలో అధికారులు లైన్ ఇస్పెక్టర్ చంద్రయ్య, ఏ ఎల్ ఎం సాయిరాం యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నారు.ఇందులో భాగంగా లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని ఐదో వార్డు ప్రజలు గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లాగా శనివారం 25 కేవీ నియంత్రిక బిగించారు. గ్రామంలో అప్పుడుప్పుడు విద్యుత్ సమస్యతో నీటి సమస్య తలెత్తగా దాన్ని దృష్టిలో పెట్టుకుని కొత్తగా 63 కేవీ ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ఎండాకాలంలో ఎర్త్ తో ఇబ్బందులు పడుతున్న దృశ్య ఇనుప స్తంబాల స్థానంలో హెవీ సిమెంట్ విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేస్తూన్నారు.

## వనజీవి పద్మశ్రీ రామయ్య ఆకాల మృతిపట్ల సంతాపం తెలిపిన మంత్రి తుమ్మల



ఏప్రిల్ 12 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): ఇంటిపేరునే వనజీవి గా మార్చుకున్న పద్మశ్రీ దరిపల్లి రామయ్య మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చెట్లనే ప్రాణంగా ప్రేమించిన వ్యక్తి వనజీవి రామయ్య మరణం ధరిత్రికి తీరని లోటని అన్నారు. కోటికి పైగా మొక్కలు నాటి, పద్మశ్రీ అవార్డు దక్కించుకున్న రామయ్య ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలకు చాటి చెప్పారని మంత్రి తుమ్మల గుర్తు చేసుకున్నారు. తన మనవరాళ్లకు సైతం మొక్కల పేర్లు పెట్టుకున్న నిజమైన ప్రకృతి ప్రేమికుడు రామయ్య అంటూ కొనియాడారు,వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..

# ధర్మపురిలో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు

### భారీగా పోటెత్తిన భక్తజనం

ధర్మపురి ఏప్రిల్ 12(వుదయం విలేకరి):శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని శనివారం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం అనుభంద దేవాలయమైన శ్రీ ప్రసన్నాంజ నేయ స్వామి దేవస్థానములో, శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థాన ములోగల ఆంజనేయస్వామి వారికి రుద్రాభిషేకం, మన్యసూక్తం , సుందరాకాండ పారాయణం లతో ప్రత్యేకపూజలు హారతి మంత్ర పుష్పం కార్యక్రమాలు నిర్వహిం చారు.భారీగా భక్తులు, అంజన్న దీక్ష స్వాములు, అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం



కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ ,వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ,పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ ,సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్,అర్చకులు వొద్దిపర్తి నరసింహమూర్తి,కళ్యాణ్ కుమార్,నంబి అరుణ్ కుమార్, ఒద్దిపర్తి.కార్తిక్,బొజ్జ. సంపత్, ధర్మకర్తల మండలి సభ్యులు అర్చకులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయం సన్న బియ్యం పంపిణీ

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 12(వుదయం ప్రతినిధి)పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తెలిపారు.

శనివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూర్ మండలం కొండారెడ్డి పల్లి గ్రామంలో నాగనూలు లక్ష్మమ్మ ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్నబియ్యం భోజనాన్ని వారి కుటుంబ సభ్యులు ఇతర జిల్లా అధికారులతో కలసి, జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, %ూ%.. మాట్లాడుతూ ప్రభుత్వం ఉగాదిన ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీతో ఇలాంటి పేదవారికి ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. సన్నబియ్యంతో భోజనం సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. పేదలందరికీ పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ఆహార భద్రతా కార్డు దారులకు



ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు. సన్నబియ్యం పంపిణీతో పేదవారి కళ్ళలో ఆనందాన్ని స్వయంగా చూశానని జిల్లా కలెక్టర్ తెలిపారు. సన్నబియ్యం నాగనూలు లక్ష్మమ్మ లబ్దిదారుని ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని, సంతృప్తి ఇచ్చిందని అన్నారు. జిల్లాలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వ హిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని చౌక ధరల దుకాణాలకు సన్నబియ్యం స్టాకు చేరినట్లు తెలిపారు. ఈ పధకాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

- ఐసీడీఎస్ సూపర్‌వైజర్........






మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అమ్మని రాజా ...... అన్నారు. శనివారం మండల పరిధిలోని తోడేళ్లగూడెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షంలో భాగంగా, సీమంతాలు,చిన్నారులకు అన్నప్రసాన, చిరుధాన్యాల ప్రాముఖ్యత,రక్తహీనత నివారించుట గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలు,పాలు,గుడ్డు,పండ్లు, ఆకుకూరలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని మహిళలు తీసుకోవాలన్నారు. చిరుధాన్యాలతో పోషకాలు పుష్కలంగా లభిస్తాయని,మహిళలు,బాలింతలు, రక్తహీనత ఉన్న వారు వాటిని తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు భద్రకాళి,నలీమా,నీరజ,దేవకి,అంగన్వాడి ఆశ వర్కర్లు,ఏఎన్ఎం,గర్భిణీ స్త్రీలు తదితరులు ఉన్నారు.

# రేషన్ దుకాణం మంజూరు చేయండి కలెక్టర్ సారూ

బెల్లంపల్లి, ఎప్రిల్12 (వుదయం ప్రతినిధి)స్వతంత్రం వచ్చి సంవత్సరాలు గడుస్తున్నా రేషన్ దుకాణం లేక ఇబ్బందులు పడుతున్నామని గోపాల్ నగర్ పంచాయతీ ప్రజలు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు విన్నవించుకుంటున్నారు. పేద ప్రజల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అందజేసే నిత్యావసర సరుకులు ఈ గ్రామస్తులకు అందని ద్రాక్షలా మారింది. గతంలో ఉమ్మడి ద్వారాకపూర్లో ఉన్న గోపాల్ నగర్ పంచాయతీ ఏర్పడి ఆరేళ్ళు గడుస్తున్నప్పటికి రేషన్ షాపు లేదు, సుమారు మూడు, నుండి ఏడూ కిలోమీటర్ల దూరంలో ఉన్న చంద్రపల్లి గ్రామం వెళ్లి రేషన్ తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. గోపాల్ నగర్, గోపాల్ రావుపేటను కలిపి గత ఆరేళ్ళ క్రితం పంచాయతీ గా ఏర్పాటు చేశారు. ఈ రెండు గ్రామాల్లో సుమారు 200 ఇండ్లు, 800 జనాభా కలిగి ఉన్నారు. వీరికి ప్రతి నెల ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా అందించే సరుకులు సూదూర ప్రాంతం ఎందుకు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉంది. గోపాల్ నగర్ గ్రామపంచాయతీలో రేషన్ షాప్



ఏర్పాటు చేయక పోవడంతో వృద్ధులు, నిరు పేదలు బయట ఊరుపోయి తెచ్చుకోవడం కష్టతరంగా ఉంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేకత చొరవ తీసుకొని మా గ్రామానికి రేషన్ షాపు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రేషన్ షాప్ ఇప్పించండి..

తిరుపతి, గోపాల్ రావుపేట గ్రామస్తుడు..

రేషన్ షాపు లేక మా ఊరు నుండి 7 కిలోమీటర్ల దూరంలో చంద్రపల్లికి వెళ్లి రేషన్ తెచ్చుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. తక్షణమే రేషన్ షాపు మంజూరు చేయండి.

మూడు కిలోమీటర్లు వెళ్లి రేషన్ తెచ్చుకోవాలి..

గజ్జెల తిరుపతి. గోపాల్ నగర్ గ్రామస్తుడు

మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న చంద్రపల్లికి వెళ్లి ప్రతి నెల నెల రేషన్ సరుకులు తెచ్చుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. వర్షాకాలం తాండూరు నుంచి తిరిగి చంద్రపల్లికి పోవాలంటే సుమారు 7 కిలోమీటర్లు వస్తుంది ప్రతి నెల ఇబ్బంది పడుతున్నాం. రేషన్ షాప్ మంజూరు చేయండి

## దమ్మపేట మండల జానపద కళాకారుల సంఘం అధ్యక్షులు గా తోట మల్లేశ్వరరావు నియామకం

ఏప్రిల్ 12 అశ్వరావుపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట గిరిజన భవన్ నందు శనివారం జరిగిన రాష్ట్ర కళాకారుల ప్రధాన కార్యదర్శి ఎన్ లింగన్న ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గ జానపద కళాకారుల మండల కమిటీ ఎన్నిక జరిగింది ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దమ్మపేట కి చెందిన తోట మల్లేశ్వరరావు దమ్మపేట మండల జానపద కళాకారుల సంఘం అధ్యక్షుడిగా నియామకం జరిగింది రాష్ట్ర కళాకారుల ప్రధాన కార్యదర్శి దశ లింగన్న చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఈ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా మురహరి నాగరాజు, సెక్రెటరీగా మోదంపరపు వెంకటేశ్వరరావు, గౌరవ సలహాదారులుగా ఏపూరి పిరయ్య, తదితర కమిటీ సభ్యులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గా ఎన్నికైన తోట మల్లేశ్వరరావు మాట్లాడుతూ అంతరించిపోతున్న జానపద కళలకు పూర్వ వైభవం తీసుకవచ్చి కళారూపాలన్నింటిని ఒకే వేదికపైకి తీసుకురావలన్న లక్ష్యం తో ఈ సంఘాన్ని





ఏర్పాటుచేయడం చాలా సంతోషించదగ్గ విషయము అని, రాష్ట్ర కార్యవర్గం నాపై ఉంచిన నమ్మకాన్ని కాపాడతాను అని, ముఖ్యంగా కళాకారుల సమస్యలపై పోరాడుతాను అని, ప్రతి ఒక్క పేద కళాకారులకు అండగా ఉంటానని, అదేవిధంగా రాబోయే రోజుల్లో మండలంలోని అన్ని గ్రామాల నుండి కళాకారులను ఎన్నుకొని టీం గా తయారు చేయడం జరుగుతుంది అని, ఎవరికైనా ఆసక్తి గలవారు ఉంటే ఈ ఫోన్ నెంబర్ కు 9951 656 702 కు తనని సంప్రదించగలరు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పమ్మి రవి, గద్దర్ భాష, డబ్బు జానకిరామ్, కాటూరి రాము, తోకల రవిప్రసాద్, వంగపండు పుల్లారావు, ఎస్కే కాసిం, కే స్వరూప, డి లక్ష్మి, బందుల శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడ నూతన ఎస్సైగా బాధ్యతలు

ధన్వాడ మండల ఏప్రిల్11వుదయం ప్రతినిధి): కేంద్రంలోని శనివారం నూతన ఎస్సైగా రాజశేఖర్ పదవి బాధ్యతలు చేపట్టారు నాగర్ కర్నూల వీఆర్వో నుండి ధన్వాడకు రావడం జరిగింది ఇంతకుముందు ఉన్న ఎస్సై రమేష్ నాగర్ కర్నూల్ వీఆర్వోకు బదిలీ అయ్యారు ప్రజలకు అందరికీ అందుబాటులో ఉంటానని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తానని మరియు ఫిర్యాదు దారులు నేరుగా వచ్చి ఫిర్యాదు చేసుకోవాలని ఆయన అన్నారు ఎలాంటి పైరవులకు తాగు లేకుండా ఎవరికి అన్యాయం జరిగితే వాళ్లు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని ఆయన ప్రజలకు సూచించారు శుక్రవారం పేట జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ను పూల మొక్కతో మర్యాదపూర్వకంగా కలిశారు నూతన ఎస్సై కి జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు




## వీణకు స్నేహ మిత్రమండలి ఘన సన్మానం

నారాయణపేట టౌన్ ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి)

స్నేహ మిత్రమండలి సభ్యుడు కండక్టర్ శ్రీనివాస్ కూతురు కుమారి వీణ గ్రూప్ వన్ లో 118 ర్యాంకు సాధించిన సందర్భంగా వారి సహచర స్నేహ మిత్రులు ఘనంగా సన్మానించారు. మిత్రులంతా ఈ



ఘనత సాధించిన వీణను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఢిల్లీ యూనివర్సిటీలో ఎన్నో ఒడిదడుగులకు ఓర్చుకొని విజయాన్ని సాధించిందని తెలిపారు. వీణ తల్లితండ్రులను ఈ సందర్భంగా స్నేహ మిత్ర మండలి సభ్యులు సన్మానించారు.

## దాతృత్వం చాటిన మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ అక్కేనపల్లి సునీల్

### -హనుమాన్ మాలదారులకు అల్పాహారం



ధర్మపురి, ఏప్రిల్ 12(వుదయం విలేకరి):హనుమాన్ జయంతినీ పురస్కరిం చుకుని శనివారం మాజీ ఎఎంసి వైస్ చేర్మెన్ అక్కినపెల్లి. సునీల్ కుమార్ తన సొంత ఖర్చులతో సుమారు 2వేల మంది అంజన్న మాలదారులకు అల్పాహారాన్ని, మజ్జిగ,చల్లని త్రాగునీటిని అందిం చి తన భక్తిని, దాతృత్వాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సంగి.సత్తెమ్మ, మాజీ ఎఎంసి చైర్మన్ అయ్యోరి. రాజేష్, మాజీ కౌన్సిలర్ పురాణపు కిరణ్మయి సాంబు, సంగి.శేఖర్, మాజీ ధర్మకర్త గునిశెట్టి.రవీందర్,బురే. శంకర్ తుమ్మెనాల, కొండ.వినయ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ దైత.శ్రీనివాస్, రంగ.శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

### పాతబస్తీ లో హనుమాన్ జయంతి సందర్భంగా ర్యాలీ

చార్మినార్, ఏప్రిల్11వుదయం ప్రతినిధి): హైదరాబాద్ పాతబస్తీ హనుమాన్ జయంతి సందర్భంగా గౌలిపుర డివిజన్ లోని ఆలే నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్ నుంచి విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సౌత్ జోన్ డిసిపి స్నేహమేహర హాజరై ప్రత్యేక పూజ నిర్వహించిన అనంతరం జెండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు.

## మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ

**-బి ఆర్ ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజ తోత్సవ సభ ఏర్పాట్లకు సంబంధించిన విషయాలపై చర్చించిన మాజీ ఎమ్మెల్యే సుమన్**



రామకృష్ణాపూర్/ఏప్రిల్ 12(వుదయం ప్రతినిధి)భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 25 సంవత్సరాల రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, చెన్నూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ ఆధ్వర్యంలో క్యాతనపల్లి మున్సిపాలిటీలోని తన స్వగృహంలో ముఖ్య నాయకుల సమక్షంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈనెల 27 వ తేదీన వరంగల్ ఎల్కతుర్తి %ఇ% రోడ్ లో గౌరవ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న భారీ బహిరంగ సభకు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరు హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చెన్నూర్ నియోజకవర్గ నాయకులకు కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారి రవాణా సౌకర్యం కోసం 60 బస్సులను ఏర్పాటు చేశానని నాయకుల సమక్షంలో తెలిపారు.

ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్, పల్లె భూమేష్ ,వాలా శ్రీనివాసరావు, రిక్కుల మధుకర్ రెడ్డి, బడి కల సంపత్ ,సుదర్శన్ గౌడ్ ,సూరి బాబు,కలగూర రాజకుమార్,వేల్పుల రవి,రంలాల్ గిల్డా రాజకుమర్,తదితరులు పాల్గొన్నారు

# ఆదరణ చూసి ఓర్వలేకనే ఆరోపణలు

### -కేంద్రమంత్రి బండి సంజయ్ పై చేసిన వాక్యాలను ఖండిస్తున్నాం బిజెపి శ్రేణులు

ధర్మపురి ఏప్రిల్ 12(వుదయం విలేకరి):ప్రజల్లో బీజేపీ పార్టీ పై వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనేఆరోపణలు చేస్తున్నారని,

కేంద్ర మంత్రి బండి సంజయ్ పై ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్ అన్నారు. శనివారం పట్టణంలోని కర్నె అక్కపెల్లి కళ్యాణ మండపం లో బీజేపీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ బండి సంజయ్ పై విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు అనుచితమని, హాస్యాస్పదమన్నారు.

ధర్మపురి నియోజకవర్గంలో బీజేపీ ఓటు బ్యాంక్ గణనీయంగా పెరుగుతున్న దని,గడిచిన ఎంపీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి అన్ని నియోజక వర్గాల కంటే



అత్యధిక మెజార్టీ ధర్మపురి నియోజకవర్గంలోనే వచ్చిందన్నారు .బీజేపీకి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు మెజార్టీ స్థానాల్లో గెలుపొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుమ్మరి తిరుపతి,పిల్లి శ్రీనివాస్,బండారి లక్ష్మణ్,నలమసు. వైకుంఠం,

స్తంభంకాడి. శ్యామ్, తిరుమందాన్ సత్యనారాయణ,దీవిటి. శ్రీధర్, మండలో జీ.సూరజ్,ఠాగూర్, రాకేష్ ,కలికోట రాజు,శ్యామ్ రావు నాగులు,కోరిగంటి. కిరణ్, బొల్లారపు .ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తాగుతున్న నలుగురు యువకులు అరెస్ట్




బెల్లంపల్లి, ఎప్రిల్12 (వుదయం ప్రతినిధి) గంజాయి తాగుతున్న నలుగురు యువకులను నెన్నెల పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ ఐ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జెండా వెంకతపూర్ గ్రామ శివారులో కొందరు వ్యక్తులు గంజాయి తాగుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి వెళ్లారు. పోలీసుల రాకను గమనించిన వారు.. అక్కడి నుంచి పారిపోయేందుకు యత్నించారు.

ఈ క్రమంలో నలుగురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిని శశి కుమార్,మనోహర్, కీర్తి వర్ధన్, సిద్దు కుమార్ గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి రెండు వందల గ్రాముల గంజాయి, నాలుగు సెల్‌ఫోన్లు, బైక్ స్వాధీనం చేసుకున్నారు.

# వెల్లుల్ల గ్రామ యువకుడికి యూఏఈలో అవార్డు...



మేట్ పల్లి ఏప్రిల్ 12 (వుదయం విలేఖరి): యూఏఈ అబుదాబిలో మెట్పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన బత్తిని రాజా గౌడ్ సామాజిక సేవా కార్యక్రమాలు చేసి మారుమూల గ్రామాల్లో ప్రజలను చైతన్యవంతులు చేసి ఎమ్మెల్యే ఎంపీ మంత్రి సేవా సంస్థలతో జిల్లా స్థాయిలో గ్రామీణ కళాజ్యోతి అవార్డు రాష్ట్రస్థాయిలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు అంతర్జాతీయ స్థాయిలో సౌదీ అరేబియా బెస్ట్ సింగర్ అవార్డు వివేకాకుండా మరో నలుగుతుంది అవార్డులు అందుకున్నారు రాజా గౌడ్ ప్రస్తుతం యూఏఈ మాగల్ఫ్ కం కార్మిక గీత ఆలాపన పదవ వార్షికోత్సవం సందర్భంగా యుఐఈ లో ఉన్న గల్ఫ్ కార్మికుల కోసం పాటల పోటీలు నిర్వహించి మా గల్ఫ్ కం ఇందులో థర్డ్ ప్రైజ్ సింగర్ అవార్డుకు విజేతగా నిలిచారు ప్రస్తుత ప్రవాస మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షులు రాజా గౌడ్ వ్యవహరిస్తున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ బహుమతి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న మా గల్ఫ్ వారికి ధన్యవాదాలు తెలిపిన లేబర్ యూనియన్ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గల్ఫ్ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుకునే ఉన్నారు.

## అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు పటిష్ట భద్రత...

- వైర్లెస్ సెట్ ద్వారా సూచనలు
- ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చొరవ...



జగిత్యాల ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ పెరిగిన నేపథ్యంలో జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అర్ధరాత్రి ఆకస్మికంగా పర్యటించారు ఈ సందర్భంగా ఆయన భద్రతా ఏర్పాట్లు ట్రాఫిక్ మేనేజ్మెంట్ అత్యవసర సేవల ఏర్పాట్లను సమీక్షించారు భద్రతా ఏర్పాట్లను స్వయంగా తనిఖీ చేస్తూ పోలీస్ అధికారులకు సిబ్బందికి సెట్ ద్వారా సూచనలు ఆదేశాలు ఇస్తూ అధికారులను సిబ్బందిని సమన్వయ పరుస్తూ రాత్రి వేళల్లో కూడా పటిష్టమైన బందోబస్తు ఉండేలా అనుకోని సంఘటనలు జరిగితే తక్షణమే స్పందించేలా యంత్రాంగం సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు అంతేకాకుండా భక్తులతో స్వయంగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు హనుమాన్ జయంతి నేపథ్యంలో ప్రజల భద్రతే ముఖ్యమని అన్ని విభాగాల సమన్వయంతో హనుమాన్ జయంతిని శాంతియుతంగా సురక్షితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఒక లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర కలపత్ర ఆవిష్కరణ.



పరకాల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి ):పరకాల మండల లో బీసీ ఎస్సీ ఎస్టీల రైట్స్ మరియు రాజ్యాధికార సాధన జేఏసీ మరియు ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి. రోజున ఆదిలాబాద్ డైట్ కాలేజీ గ్రౌండ్లో డాక్టర్ విశారదన్ మహరాజ్ చేపట్టబోయే ఒక లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షులు నాగరాజు మహారాజ్ చేతుల మీదుగా కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 90 శాతం ప్రజలైన బీసీ ఎస్సీ ఎస్టీలు ప్రజలకు రాజకీయ చైతన్యాన్ని అందిస్తూ ఈ దేశంలోనే ఎవరూ ఇంతవరకు చేయని సాహసోపేతమైన ఒక లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్ర అంతర్లీనంగా పదివేల కిలోమీటర్ల పాదయాత్ర కొనసాగిస్తూ వీరిని రాజ్యాధికారం వైపు నడిపించడానికి సాగబోయే ఈ యాత్రని విజయవంతం చేయుట కొరకు అధిక సంఖ్యలో వివిధ కుల సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజాస్వామిక వాదులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్,సూర్యం, ప్రవీణ్, ప్రభాస్, సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎన్నారై లకు సాధికారిక కనిపించిన ముఖ్యమంత్రి...

-సాధారణ పరిపాలన ఎన్ఆర్ఐ శాఖకు హృదయపూర్వక ధన్యవాదాలు...



మేట్ పల్లి ఏప్రిల్ 12 (వుదయం విలేఖరి) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఖతార్ ఖాజా నిజాముద్దీన్ (కన్వీనర్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఖతర్) పక్షాన ఏప్రిల్ 11 శుక్రవారం రోజున ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి జనరల్ అడ్మినిస్ట్రేషన్ ఎన్ఆర్ఐ కమిటీకి ఎన్ఆర్ఐ పరిష్కార బృందాన్ని ఏర్పాటు చేయడంతో వారి దార్శనిక చొరవకు ప్రగాఢ అత్యంత హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడానికి సమావేశమయ్యామన్నారు ఈ ఆలోచనత్మకమైన సమయానుకూలమైన చర్య కేవలం పరిపాలన చర్య కంటే ఎక్కువ ఇది సరిహద్దులను దాటి చేరే కరుణ సమగ్రత నాయకత్వం యొక్క నిజమైన ప్రతిబింబం అరేబియా గల్ఫ్ అంతటా నివసిస్తున్న వేలాదిమంది తెలంగాణ వాసులకు ఈ చర్య భరోసాను మాత్రమే కాకుండా కొత్త అనుబంధ భావనలను కూడా తెస్తుంది తరచూ ఎన్నారైలు భూమి చట్టపరమైన విషయాలు లేదా సామాజిక సంక్షేమానికి సంబంధించి నా దూరం నుండి పరిష్కరించడం కష్టతరమైన ప్రత్యేకమైన సవాలను ఎదుర్కొంటున్నారు ఈ సమస్యలను గుర్తించి నిర్దిష్టమైన చర్యలు తీసుకోవడం ద్వారా మా నాయకత్వం ప్రతి తెలంగాణ పౌరుడి శ్రేయస్సు కోసం అసాధారణమైన నిభద్దతను ప్రదర్శించింది వారు ఎక్కడ నివసిస్తున్నారని దానితో సంబంధం లేకుండా ఈ బృందం ఏర్పాటు ఒక శక్తివంతమైన సందేశాన్ని పంపుతుంది విదేశాలలో నివసిస్తున్న తెలంగాణ కుమారులు కుమార్తెలైన మమ్మల్ని మర్చిపోలేరు మా గొంతులు ముఖ్యమైనవి మా ఆందోళనలు చెల్లుబాటు అవుతాయి మా మాతృభూమితో మా సంబంధం బలంగా ఉంది వినయ్ అర్థం చేసుకునే చర్య తీసుకునే ప్రభుత్వానికి ధన్యవాదాలు ఫ్యూరవ నిస్సందేహంగా తెలంగాణ దాని ప్రపంచ దయాస్పోరా మధ్య బంధాన్ని బలోపేతం చేస్తుంది. ఇది సహాయం కోరడానికి మాకు ఒక నివేదికను మాత్రమే కాకుండా గర్వం ఆశను అనుభవించడానికి ఒక కారణాన్ని కూడా ఇస్తుంది మా హృదయాలలో మనం మోస్తున్న మేఘాలు ఇప్పటికీ స్వదేశంలో పెరిగిపోతున్నాయని ఇది మాకు హామీ ఇస్తుంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంకితభావంతో కూడిన కమిటీ ఈ అర్థవంతమైన అడుగుకు ధన్యవాదాలు మీ నాయకత్వం మాకు స్ఫూర్తినిస్తూనే ఉంది ఈ సంజ్ఞ ఏప్పటికీ లోనైనా గౌరవం కృతజ్ఞతతో గుర్తుండిపోతుంది.

## గోల్ హనుమాన్ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన విద్యాసాగర్ రావు

- సరోజనమ్మ దంపతులు



మేట్ పల్లి ఏప్రిల్ 12 (వుదయం విలేఖరి): మెట్ పల్లి పట్టణ గోల్ హనుమాన్ దేవాలయం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు - సరోజనమ్మ దంపతులు అనంతరం దేవాలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈకార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజనమ్మ దంపతుల తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ 19వ వార్డు ఇన్చార్జి న్యాయవాది ఆకుల ప్రవీణ్ బీమనాతి సత్యం భూమయ్య చిన్నారెడ్డి రామగిరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రాఘవేందర్ రెడ్డి



వెల్దండ ఏప్రిల్ 12 (వు దయం ప్రతినిధి): మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చిమ్ముల తిరుపతిరెడ్డి కుమారుడు అల్వాల్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు సమాచారం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ ఈ ఓ ఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి తిరుపతి రెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు మిరియాల శ్రీనివాస్ రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్, కొండల్ యాదవ్, పంతుల నాయక్ ఉన్నారు.

## అగ్ని వీర్ ఆర్మీకి ఎంపికైన విద్యార్థికి సన్మానం



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ పూర్వ విద్యార్థి కుమ్మరి శివప్రసాద్ అగ్ని వీర్ ఆర్మీకి ఎంపికైనందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి శాలువాతో సన్మానించి అభినందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదివి అగ్ని వీర్ ఆర్మీకి ఎంపిక కావడం పాఠశాలకు, గ్రామానికి ఎంతో గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో సీఎంఓ రాజేంద్రకుమార్, మిడ్ డే మిల్స్ ఇంచార్జ్ యాదయ్య శెట్టి, భాను ప్రకాష్ , లక్ష్మణ్ ,నరసింహ , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



వెల్దండ ఏప్రిల్ 12 (వు దయం ప్రతినిధి): మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బైక్ ప్రమాదంలో గాయపడిన పిల్లి శ్రీను ముదిరాజ్ ను మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పరామర్శించి ధైర్యంగా ఉండాలని వ్యక్తిగతంగా 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ కార్యకర్తకు నాయకులకు ఎవరు ఇబ్బంది పడొద్దు ధైర్యంగా ఉండాలని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి మాజీ ఉపసర్పంచ్ నిరంజన్ మాజీ సర్పంచ్ తిరుమలరావు యూత్ వింగ్ అధ్యక్షులు జంగిల్ యాదగిరి పోలే అశోక్ జోగయ్య శేఖర్ ఈదులపల్లి శ్రీనివాసులు గణేష్ శ్రీను హనుమంతు గంగాధర్ కిషన్ శంకర్ పాల్గొన్నారు.

## కౌన్సిలింగ్‌తో వృద్ధుల కేసులు పరిష్కారం...



జగిత్యాల ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): కన్న తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులకు వారి కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం వెల్ముల ప్రకాష్ రావు హన్మంత్ రెడ్డి ఎండి యాకుబ్ పబ్బా శివానందం విజయలక్ష్మి తదితరులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ బాగోగులు చుసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు శనివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం కు జిల్లాలోని సారంగపూర్ మెట్ పల్లి మేడిపల్లి కథలపూర్ గొల్లపల్లి వెల్కటూర్ మండలాలకు చెందిన ఆ కొడుకులను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థన పై పిలిపించి వయోవృద్ధుల చట్టం పై హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు ఈ కౌన్సెలింగ్ లో మెట్ పల్లి మండల కేంద్రానికి చెందిన నిజామాబాద్ లో పని చేస్తున్న కారుణ్య నియామక ఉద్యోగి గంజాల నరేశ్ మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన సందల భూమయ్య కథలపూర్ మండల కేంద్రానికి చెందిన చిలుకల వేణు గోపాల్ సారంగపూర్ మండల కేంద్రానికి చెందిన గంగాధర్ వెల్కటూర్ మండల కేంద్రానికి చెందిన జాగర్ల భాస్కర్ గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన కాపల్లి మోహన్ జగిత్యాల పట్టణంలోని కల్ముల ప్రభాకర్ లు ఉన్నారు కన్న కొడుకులు తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురి చేస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి అయిన వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ 6 మాసాలకు పైగా జైలు శిక్ష జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని మాయ మాటలతో బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కారుణ్య నియామక ఉద్యోగులు తమ తల్లిని కుటుంబ సభ్యులను నిరాదరిస్తే వారు చేసే ఉద్యోగం నుంచి నియామక ఉన్నతాధికారి వారిని ఉద్యోగం నుంచి సస్పెన్షన్ ఆ తర్వాత ఉద్యోగం నుండి తొలగించే అధికారం ఉందని కౌన్సిలింగ్ చేయడంతో ఆ కొడుకులు సమ్మతించి ఒప్పంద పత్రాలు రాసిచ్చి ఆ వృద్ధ తల్లిదండ్రులను తమ వెంట తీసుకెళ్లారు.


## బింగుదొడ్డిలో గావ్ చలో బస్తీ చలో


- మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- బిజెపి మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ



అలంపూర్ ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం బింగి దొడ్డి గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే శివారెడ్డి మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ అటల్ బిహారీ వాజ్ పాయి స్థాపించడం జరిగింది. అందులో భాగంగానే ఈనెల ఏప్రిల్ ఆరో తారీకు నుండి ఈనెల ఏప్రిల్ 14 రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వరకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ మాట్లాడుతూ మన ప్రియతమ నేత మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు అరుణమ్మ సూచన మేరకు రచ్చబండ నిర్వహించి గ్రామాలలో అమలవుతున్న గ్రామ పంచాయతీకి సంబంధించిన సంక్షేమ పథకాలు అన్నీ కూడా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలని అందులో భాగంగా సిసి రోడ్లు, పారిశుధ్యం, వీధి బల్బులు, సన్నబియ్యం, వైకుంఠధామాలు ఇలా ఎన్నో పథకాలు గ్రామ పంచాయతీకి వచ్చే ప్రతి బడ్జెట్ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ అని తెలియజేయడం జరిగింది. స్వచ్ఛభారత్ గ్రామంలో శివాలయం దేవాలయంలో కార్యకర్తలతో స్వచ్ఛ భారత్ నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరు కూడా మన ఇల్లు మన చుట్టూ ఉండే పరిసరాలను అదేవిధంగా గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకుంటే మనకు మన పిల్లలకు మంచి ఆరోగ్యం ఉంటుందని తెలియజేయడం జరిగింది. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ద్వారా చెత్త బండి ట్రాక్టర్ వాటికి సంబంధించిన పారిశుద్ధ కార్మికులకు, డ్రైవర్లకు వేతనాలు కేంద్ర ప్రభుత్వానివి. అంగన్వాడి సెంటర్లకు వెళ్లి ఈ అంగన్వాడి సెంటర్లు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు వేతనాలు, చిన్నారులకు ఇచ్చే పౌష్టికాహారం, పాలు, గుడ్లు, అన్నం ప్రతిదీ కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులే అని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు, మేధావులని మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ వారికి సకాలంలో పౌష్టికాహారం అందాలని పూర్తిగా వారికి కేంద్రం ఇవ్వడం జరుగుతుంది. కానీ ఇక్కడ ఉన్న రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో గుడ్లకు సంబంధించిన టెండర్లు వేయకపోవడం వలన పిల్లలకు గుడ్లు అందడం లేదు. మరో 15 రోజులు పడుతుందని మేము తెలుసుకున్నాం. కానీ సకాలంలో చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఫెయిల్ అయినది. కాబట్టి వెంటనే టెండర్లు పిలిచి చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలకు ఒకటవ తరగతి నుండి 9వ తరగతి వరకు మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన నిధులు కేంద్ర ప్రభుత్వానివే. కానీ రాష్ట్ర ప్రభుత్వం మావని చెప్పుకోవడం చాలా విడ్డూరం. పాఠశాలలో కనీస మౌలిక వసతులకు నోచుకోలేదు. పాఠశాల చుట్టూ మురికి డ్రైనేజీ నిల్వ ఉన్న మురికి నీరు దోమల బెడద చాలా ఉందని పాఠశాల విద్యార్థిని విద్యార్థినిలు పాఠశాల ఉపాధ్యాయులు అందరూ ముక్తకంఠంగా తెలియజేయడం జరిగింది. ఇటువంటి సమస్యను వెంటనే పరిష్కరించాలి. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ భవిష్యత్తులో ఉద్యమాలు ధర్నాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు లక్ష్మన్న, బిజెపి నాయకులు వెంకటాపురం మహేష్, కే శివన్న, కుట్కనూరు నాగరాజు, ఐజ టి నరసింహులు, బూత్ అధ్యక్షులు నరసింహులు, మహేంద్ర, బిజెపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా సత్యనారాయణ, రవి





హనుమకొండ, ఏప్రిల్ 12(వుదయం జిల్లా ప్రతినిధి): హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా న్యాయవాది పులి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కొత్త రవి లు ఎన్నికయ్యారు. శుక్రవారం హోరా హోరీగా జరిగిన బార్ ఎన్నికల్లో పులి సత్యనారాయణకు 336 ఓట్లు రాగా మొలుగూరి రంజిత్ కు 310 ఓట్లు రాగా 26 ఓట్ల మెజారిటీతో పులి సత్యనారాయణ అధ్యక్షులుగా గెలిచారు. ప్రధాన కార్యదర్శిగా పోటీ చేసిన కొత్త రవి సమీప అభ్యర్థి ఊరుగొండ నరేందర్ పై 109 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా చిర్ర రమేష్ 245 ఓట్ల మెజారిటీతో గెలుపొందగా, మహిళా జాయింట్ సెక్రటరీగా నాగేంద్ర, జాయింట్ సెక్రటరీగా అంబేద్కర్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా సి మల్లేశ్, లైబ్రరీ సెక్రటరీ గా వెంకటేష్, కోశాధికారిగా చింత సాంబశివరావు, ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా నాలుగు అభ్యర్థిత్వాలకు ఆరుగురు పోటీ పడగా శివకుమార్ యాదవ్, కమలాకర్, సునీల్, చింత నిఖిల్ లు ఎన్నికయ్యారు. 30 సంవత్సరాల కార్యనిర్వాహక సభ్యులుగా కామేశ్వరపు రాజేశ్వర్ రావు, 20 సంవత్సరాల కార్యనిర్వాహక సభ్యులుగా కె ఆశీర్వాదం, 10 సంవత్సరాల మహిళా కార్యనిర్వాహక సభ్యులుగా ఇందిరా వేదవతి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముఖ్య ఎన్నికల నిర్వహణ అధికారి కొండబత్తుల రమేష్ బాబు, రవీందర్ రావు, రాజారామ్ రెడ్డి, ఎన్నికల ఫలితాలను ప్రకటించి పాత కమిటీ నుండి కొత్త కమిటీకి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షులు పులి సత్యనారాయణ మాట్లాడుతూ తమ ఎన్నిక కోసం కృషి చేసిన న్యాయవాదులందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తానని అన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకలు...



కోరుట్ల ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ బస్టాండ్ సమీపంలో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు ఉదయం స్వామివారికి అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు అర్చకులు ఉద్దండి శ్రీకాంత్ శ్రీధర్ శ్యాంసుందర్ ల వైదిక నిర్వహణలో నిర్వహించి హోమ కార్యక్రమం నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కోరుట్ల జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జి పావని విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య మాజీ కమిటీ సభ్యులు గుంటుక జ్ఞానేశ్వర్ గాండ్లోజి రాజయ్య అన్నం హరీష్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తిరుమల వసంతా గంగాధర్ పుప్పాల ఉమాదేవి ప్రభాకర్ ఎంబేరి నాగభూషణం గుంటుక సురేష్ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ప్రస్తుత కాలంలో కంప్యూటర్ విద్యపై ప్రతీ ఒక్కరికి పరిజ్ఞానం అవసరం

**- ఇషా కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ ప్రారంభించిన ఏంఈఓ సీతాలక్ష్మీ**



ధర్మపురి ఏప్రిల్ 12(వుదయం విలేకరి): ప్రస్తుత కాలంలో కంప్యూటర్ విద్యపై ప్రతీ ఒక్కరికి పరిజ్ఞానం అవసరమని ఎంఇఓ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని కేరళ స్కూల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇషా కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ ను మండల ఏంఈఓ సీతాలక్ష్మీ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంఇఓ నిర్వాహకుడు పాకాల రాజేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంఇఓ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో కంప్యూటర్ పరిజ్ఞానం అందరికి తప్పనిసరి అన్నారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు కంప్యూటర్ విద్యలో కనీస పరిజ్ఞానం పొందేలా తగిన శిక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేరళ పాఠశాల కరస్పాండెంట్ శ్యాం సుందర్, ప్రిన్సిపాల్ నాగ శ్వేత,సిఆర్పీ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# అజాగ్రత్తగా నడిపి ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి...

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన పొలసాని వెంకట్రావు**



కోరుట్ల ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం నగరం గ్రామానికి చెందిన పోలసాని వెంకట్రావు (44) తండ్రి రాజేశ్వర్ రావు అక్షయ ట్రాన్స్పోర్టేషన్ లో సూపర్వైజర్ గా పని చేస్తున్నారు తేదీ 12 4 2025 ఉదయం సుమారు 5 గంటల సమయంలో అక్షయ ట్రాన్స్పోర్ట్ కు చెందిన లారీ నెంబర్ టీఎస్ 02 యుబి 6581 చెందిన లారీ డ్రైవర్ పరదేశి కరీంనగర్ నుండి మహారాష్ట్ర కి లోడ్ వెళుతుండగా మార్గమధ్యంలో మెట్పల్లి పోలీస్ స్టేషన్ దగ్గర ఎస్సారెస్పీ కెనాల్ బ్రిడ్జి పైకి చేరుకోగా ఎదురుగా వస్తున్న లారీ కేఏ 25 ఏఏ 4222 కు చెందిన లారీ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి అక్షయ ట్రాన్స్పోర్ట్ కు చెందిన టీఎస్ 02 యుబి 6581 నెంబర్ గల లారీని ఢీకొనగా డ్రైవర్ పరదేశి కుడికాలకు తీవ్ర గాయాలయ్యాయి తర్వాత ఈ ప్రమాదానికి కారణమైన డ్రైవర్ పేరు తెలుసుకొనగా రాజస్థాన్ కు చెందిన రమేష్ చంద్ర దాఖర్ అని తెలిసింది కావున పై విషయంపై చట్టరీత్యా చర్యలు తీసుకొని అక్షయ ట్రాన్స్పోర్ట్ వారికి తగిన న్యాయం చేయాలని కోరుతూ మెట్పల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పోలసాని వెంకట్రావు తెలిపారు.

# రైతు సంక్షేమం కాంగ్రెస్ పార్టీ సాధ్యం...

**- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



కోరుట్ల ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలపూర్ మండలం కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరా సంస్థ లిమిటెడ్ ద్వారా ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధ్యానం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతి సెంటర్లో టార్పలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు ఈకార్యక్రమంలో ప్రభుత్వ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస తో పాటు కథలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి వైస్ చైర్ పర్సన్ పులి శిరీష హరిప్రసాద్ రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు...



కోరుట్ల ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): కోరుట్ల పట్టణ ప్రకాశం రోడ్డులో గల శ్రీ సత్య అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని స్వామివారికి పల పంచామృతాలతో అభిషేకాలతో పాటు 11111 వడలచే ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టి అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు అనంతరం విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ తోపాటు గడ్డమీది రాజన్న దంపతులు పట్టణ పరిసర గ్రామాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు మహిళలు చిన్నారులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల స్వీకరణ




అలంపూర్ ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు మున్సిపాలిటీ కార్యాలయం నందు ఆన్లైన్ అప్లికేషన్ ఫామ్స్ తో పాటు దరఖాస్తూ కు సంబందించిన జీరాక్స్ సెట్ ఆధార్ కార్డు, కులం, ఆదాయం, పాన్ కార్డు, బ్యాంకు అకౌంట్, రేషన్ కార్డు, రెండు పాస్ ఫోటో సైజు ఫోటోలు అధికారులకు ఇవ్వవలసిందిగా అయిజ మున్సిపాలిటీ కమీషనర్ సైదులు ప్రజలకు తెలియజేయడం జరిగింది.

# రాజ్యాంగంపై అవగాహన పెంపొందించుకోవాలి!




హనుమకొండ, ఏప్రిల్ 12(వుదయం్ల ప్రతినిధి) : భారత రాజ్యాంగంలో పేర్కొన్న అంశాలకు ప్రతి ఒక్కరికి అవగాహన పెంపొందించుకోవాలని వరంగల్ ఎన్ఐటి ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్ అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం సామాజిక న్యాయం అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో ఆనంద్ కిషోర్ మాట్లాడుతూ రాజ్యాంగం భారత ప్రజలకు రక్షణ కౌశంగా ఉపయోగపడుతుందని రాజ్యాంగం ద్వారానే ప్రతి వ్యక్తికి హక్కులు కల్పించబడ్డాయని రాజ్యాంగములో పేర్కొన్న ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. సమాజంలో నెలకొన్న అసమానతలు రాజ్యాంగం ద్వారానే పరిష్కరించబడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి కృష్ణారావు, శ్రీనివాసరావు, సదాశివ్ గిరి ప్రసాద్ వెంకటేశ్వర్లు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ భక్తిశ్రద్ధలతో పూజలు



అందోల్ (వుదయం ప్రతినిధి): మెదక్ జిల్లా అల్లాదుర్గం లో శనివారం హనుమాన్ జయంతి పురస్కరించుకొని,భక్తి శ్రద్దాలతో నిక్కర్పుగా 21 రోజుల ముందు హనుమాన్ మాల ధరించినా స్వాములను రాంగారి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో అల్లాదుర్గం లోని హనుమాన్ మందిర దగ్గర అన్న వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వాములు,వేణు, అభిలాష్, ప్రశాంత్, శ్రీకాంత్,శివప్రసాద్, నిఖిల్, పరమేశ్వర్, అరుణ్,పండు, సుశాంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమంతుని వలె హిందూవులు అంతా ఏకమై ధర్మరక్షణ కోసం పనిచేయాలి.

**- శ్రీ శ్రీ శ్రీ శ్రీకాంతేంద్ర స్వామి.**



నర్సంపేట, ఏప్రిల్ 12. (వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలో విశ్వహిందూ పరిషత్– బజరంగ్దళ్ నర్సంపేట ప్రఖండ ఆధ్వర్యంలో వీర హనుమాన్ శోభాయాత్ర ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మత్ జగద్గురు శ్రీశ్రీశ్రీ శ్రీకాంతేంద్ర స్వామీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతు ఈ దేశంలో హిందూ ధర్మాన్ని కాపాడాలి అంటే ప్రతి ఒక్క యువకుడు కంకణబద్ధుడై హనుమంతుని వలే పనిచేయాలని వారు సూచించారు. హనుమంతుడు ధర్మం కోసం పనిచేసే వాడు అని ఆయనను యువత స్ఫూర్తిగా తీసుకొని ప్రతీ ఒక్కరు హైందవ ధర్మ రక్షణ కోసం పని చేయాలని అన్నారు. హనుమంతుడు ధైర్య సాహసాలకు ప్రతీక అని హనుమంతుడు రామ లక్ష్మణులు ప్రతినిత్యం హైందవ ధర్మ సంస్థాపన కోసం పనిచేశారని హనుమంతుడు ధర్మం కోసం హనుమంతుని వలె సమయం వస్తే ధర్మం కోసం లంకను తగలబెట్టడానికి కూడా వెనకడుగు వేయలేదు అని హనుమంతుడు లంకను సైతం తగలబెట్టిన సందర్భాన్ని మనం స్ఫూర్తిగా తీసుకొని హైందవ ధర్మానికి కష్టం వస్తే అదే విధంగా హిందూ యువతీ, యువకులు కొట్లడాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతీ ఇంట్లో సబ్యులు భగవత్ గీతను తప్పకుండా చదవాలని సూచించారు. ప్రతి ఇంట్లోని హిందూ యువతీ యువకులు విశ్వహిందూ పరిషత్ బజరంగ్ ళ్ వంటి హిందూ సంఘాలలో చేరి ధర్మరక్షణకై పాటుపడాలని స్వామివారు సెలవుఇచ్చారు. అలాగే ఈ కార్యక్రమంలో సుమారుగా 1000 మందికి పైగా భక్తులు పాల్గొనారని విశ్వహిందూ పరిషత్ నర్సంపేట ప్రఖండ కార్యదర్శి వేల్పుల శ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పరిషత్ నర్సంపేట ప్రఖండ అధ్యక్షులు చొల్లేటి జగదీష్, నర్సంపేట ఆర్ఎస్ఎస్ సంఘచాలకులు మోతే సమ్మిరెడ్డి, విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి మల్యాల రవి, ప్రఖండ కార్యదర్శి వేల్పుల శ్రీధర్, బజరంగ్దళ్ నర్సంపేట కన్వీనర్ శోభన్, విశ్వహిందూ పరిషత్ నర్సంపేట ప్రఖండ ఉపాధ్యక్షులు రవీందర్ శర్మ, విభూది శివ కుమార్, భాషబోయిన వెంకటేష్, గజ్జల దేవేందర్, చరణ్, వీరన్న, క్రాంతి కుమార్, రాజేందర్, రాజు, భీమ్ రాజ్, హరీష్, కుమార్, ముస్కూ రాజేందర్, అరవింద్, శ్రీకాంత్, సుదర్శన్, గణేష్ అలాగే వివిధ హిందూ సంఘాల బాధ్యులు మరియు ప్రజా సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తో సంక్షేమ పథకాలు



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి): డోర్నకల్ లో గత 30 ఏళ్లుగా జరగని అభివృద్ధిని 14 నెలలోనే ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ చేసి చూపించారని , జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, కార్యక్రమంలో భాగంగా డోర్నకల్ మండలంలోని రాము తండా, అమ్మపాలెం, బంజర గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కింది అన్నారు. సన్నబియ్యం పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని బిజెపి నాయకులు గగ్గోలు పెడుతున్నారనని మరి బిజెపి ప్రభుత్వాం ఉన్న రాష్ట్రాలలో సన్న బియ్యం పథకం ఎందుకు ప్రవేశపెట్టలేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ శెట్టి వెంకన్న,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసం శేఖర్ , తాళ్లూరి హనుమ, అంగోత్ వెంకన్న ,బుద్ధిష్ట్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు చిలకబత్తిని మాణిక్య రాజు, ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు రాము, వినోద్, నల్ల మాస రమేష్ ,విష్ణువర్ధన్ రెడ్డి, బండి ఉదయ్, బత్తుల రాజు మధు, సతీష్, కృష్ణమూర్తి, తదితరులున్నారు.

# యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**- చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**
**- ఎస్ఐ నాగుల ఉపేందర్ యాదవ్**



యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ : ఏప్రిల్ వుదయం ప్రతినిధి : యువత చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్, చామల ఫౌండేషన్ చామల భాను చందర్ రెడ్డి ఆధ్వర్యంలో యువతకు క్రికెట్ ప్రీమియర్ లీగ్ ను నిర్వహిస్తున్నట్లు ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ తెలిపారు. అనంతరం పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎన్ ఐ ఉపేందర్ యాదవ్ మాట్లాడుతూ.... గ్రామాల్లో యువత సన్మార్గంలో పయనించాలని గంజాయి, మద్యం, జూదం లాంటి వాటికి దూరంగా ఉండాలని కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, పోలీస్ శాఖ క్రీడలను ప్రోత్సహిస్తుందని, క్రీడలతో మానసిక ఉల్లాసం, దృఢత్వం, స్నేహ పూర్వక వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. చామల భానుచదర్ రెడ్డి మాట్లాడుతూ.... ఉచిత రిజిస్ట్రేషన్ ఏప్రిల్ 12 నుండి 18 వరకు ఉంటుందని టోర్నమెంట్ 20 నుండి 27 వరకు ఈ క్రీడలు కొనసాగుతాయని గెలుపొందిన విజేతలకు నగదు బహుమతి ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది సామ రాజేందర్ రెడ్డి, చామల సురేష్ రెడ్డి, గంధమల్ల శ్రీకాంత్, గోగికార్ సంపత్, కర్రె ప్రవీణ్, బచ్చపు రవి, భీమార్జున్, గోగికార్ సంజయ్, మహమ్మద్ ఇర్ఫాన్, బొజ్జ అవినాష్, దేవరకొండ మణి, దేవరకొండ కార్తీక్, గంజి మహేందర్ రెడ్డి, బుగ్గ చరణ్, గోగికార్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరు వ్యక్తుల సస్పెండ్...

**-భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్**

కోరుట్ల ఏప్రిల్ 12 (వుదయం ప్రతినిధి) భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఎండి చాంద్ పాషా గడ్డం జీవన్ రెడ్డి లను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి తెలిపారు చాంద్ పాషా జీవన్ రెడ్డి లు గత కొంతకాలంగా పార్టీ పేరు చెప్పి పార్టీ వ్యతిరేక కార్యకారపాలు చేస్తూ క్రమశిక్షణ రాహిత్యంగా వ్యవహరిస్తున్నందుకు గతంలో సోకాజు నోటీసులు ఇచ్చినప్పటికీ వారి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ సభ్యత్వాన్ని రద్దు చేస్తున్నట్లు భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి తెలిపారు.




# బిజినెస్



## పారిశ్రామికోత్పత్తి ఢమాల్

### ఏడు నెలల కనిష్టానికి పతనం



దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ప్రజల ఆదాయాలు సన్నగిల్లడంతో డిమాండ్ దెబ్బతింటోంది. ఫలితంగా పారిశ్రామికోత్పత్తి పడిపోతోంది. ముఖ్యంగా తయారీ, విద్యుత్, మైనింగ్ రంగాలు పడకేయడంతో ఈ ఏడాది ఫిబ్రవరిలో దేశ పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ) వృద్ధి 2.9 శాతానికి పతనమయ్యింది. ఇది ఏడు నెలల కనిష్ట స్థాయి కావడం ఆందోళనకరం. 2024 ఫిబ్రవరి నెలలో ఐఐపి వృద్ధి 5.6 శాతంగా నమోదైంది. శుక్రవారం కేంద్ర గణంకాల శాఖ (ఎన్ఎస్ఓ) విడుదల చేసిన అధికారిక గణంకాల ప్రకారం.. ఇంతక్రితం 2024 ఆగస్టులో ఐఐపీ అత్యల్పంగా సున్నా శాతంగా నమోదయ్యింది. ఆ తర్వాత ఈ ఏడాది ఫిబ్రవరిలోనే అత్యధికంగా పడిపోయింది. ఇందుకు తయారీ, మైనింగ్, విద్యుత్ రంగాల పనితీరు అత్యంత పేలవంగా ఉండటమే ప్రధాన కారణమని ఎన్ఎస్ఓ గణంకాలు స్పష్టం చేస్తోన్నాయి. ఎన్ఎస్ఓ రిపోర్ట్ ప్రకారం.. 2025 ఫిబ్రవరిలో తయారీ రంగం ఉత్పత్తి వృద్ధి ఏకంగా 2.9 శాతానికి మందగించింది. గతేడాది ఇదే నెలలో 4.9 శాతం పెరుగుదల నమోదయ్యింది. ఇదే నెలలో గనుల రంగం ఉత్పత్తి 8.1 శాతంగా చోటు చేసుకోగా.. గడిచిన ఫిబ్రవరిలో ఏకంగా 1.6 శాతానికి క్షీణించింది. విద్యుత్ ఉత్పత్తి 3.6 శాతానికి తగ్గిపోయింది.

2024 ఫిబ్రవరిలో విద్యుత్ రంగం 7.6 శాతం వృద్ధిని కనబర్చింది. 2025 ఫిబ్రవరిలో మిషనరీ, వాహనాలు, ఫ్యాక్టరీ, ముడి సరుకులు తదితర మూలధన వస్తువుల విభాగం వృద్ధి మాత్రం 8.2 శాతానికి పెరిగింది. ఇది ఇంతక్రితం ఏడాది ఇదే నెలలో 1.7 శాతంగా ఉంది.

గడిచిన నెలలో కాస్మోటిక్స్, ఆహారం, పానియాలు, ఇంధనం, వస్త్రాలు, పాదరక్షలు తదితర కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్ గూడ్స్ ఉత్పత్తి 2.1 శాతానికి పడిపోయింది. ఇలాంటి సాధారణ అవసరాలకు ఉపయోగించే వస్తువులను కూడా ప్రజలు కొనలేని స్థితికి తగ్గిపోతున్నారని స్పష్టం అవుతోంది. 2024 ఇదే నెలలో కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్స్ ఉత్పత్తి వృద్ధి 3.2 శాతంగా ఉంది. ఇదే నెలలో మౌలిక వసతులు, నిర్మాణ రంగం ఉత్పత్తుల వృద్ధి 8.3 శాతంగా ఉండగా.. 2025 ఫిబ్రవరిలో 6.6 శాతానికి పడిపోయింది. గడిచిన ఫిబ్రవరిలో ముడి చమురు, బొగ్గు, ఇనుము, వ్యవసాయ ఉత్పత్తులు తదితర వాటికి సంబంధించిన ప్రాథమిక వస్తువుల ఉత్పత్తి వృద్ధి 2.8 శాతానికి పడిపోయింది. ఇది అంతకుముందు ఏడాది ఫిబ్రవరిలో 5.9 శాతంగా నమోదయ్యింది. ఇదే సమయంలో కలప, స్టీల్, గ్లాస్, విలువైన లోహాలతో చేసిన తుది వస్తువులకు సంబంధించిన ఇంటర్మీడియట్ గూడ్స్ ఉత్పత్తి వృద్ధి 1.5 శాతానికి పడిపోయింది. ఈ విభాగం 2024 ఇదే నెలలో 8.6 శాతం పెరుగుదలను సాధించింది. స్థూలంగా గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి కాలంలో ఐఐపీ వృద్ధి 4.1 శాతానికి పడిపోయింది. ఇంతక్రితం 2023-24 అదే 11 మాసాల కాలంలో 6 శాతం వృద్ధి చోటు చేసుకుంది.

దేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతికి గీటురాయిగా భావించే పారిశ్రామికోత్పత్తి సూచీ పడిపోవడం.. మరోవైపు అమెరికా వాణిజ్య యుద్ధం ప్రతికూల పరిణామాలు ఉపాధి, ఆదాయాలను దెబ్బతీయనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## పసిడి రూ.96,000 దాటె..



పసిడి తగ్గినట్టే తగ్గి మళ్లీ కొండెక్కింది. ఈసారి మరింత పైకి ఎగబాకింది. ఢిల్లీ మార్కెట్లో మేలిమి (99.9 శాతం స్వచ్ఛత) బంగారం 10 గ్రాముల ధర శుక్రవారం ఒక్కరోజే రూ.6,250 పెరిగి సరికొత్త జీవితకాల రికార్డు స్థాయి రూ.96,450కి చేరింది. దేశీయంగా 10 గ్రాముల బంగారం రూ.96,000 దాటడం ఇదే తొలిసారి. 99.5 శాతం స్వచ్ఛత లోహం సైతం ఇదే స్థాయిలో పెరిగి రూ.96,000గా నమోదైంది. కిలో వెండి సైతం రూ.2,300 పెరుగుదలతో రూ.95,500 ధర పలికింది. అంతర్జాతీయ మార్కెట్లో విలువైన లోహాలకు డిమాండ్ అమాంతం పెరగడం ఇందుకు ప్రధాన కారణం. అమెరికా-చైనా మధ్య సుంకాల యుద్ధం తీవ్రరూపం దాల్చడంతో అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) గోల్డ్ కొత్త ఆల్‌టైం రికార్డు స్థాయి 3,249 డాలర్లకు ఎగబాకింది. సిల్వర్ మళ్లీ 32 డాలర్లకు చేరువైంది. భారత్ సహా ఇతర దేశాలపై సుంకాల అమలును 90 రోజుల పాటు వాయిదా వేసిన ట్రంప్.. చైనాపై సుంకాలను మాత్రం మరింత పెంచి అమలులోకి తెచ్చారు.

దాంతో చైనా కూడా దీటుగా అమెరికాపై సుంకాలు పెంచింది. ఈ రెండు ప్రధాన దేశాల మధ్య సుంకాల యుద్ధం అంతర్జాతీయ ఎగుమతి వాణిజ్యంపై తీవ్ర ప్రభావం చూపనుందని, ప్రపంచ ఆర్థిక వృద్ధి మందగించవచ్చన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

ఈ కారణంగా డాలర్ మరింత బలహీనపడటం కూడా బులియన్ ర్యాలీకి మరో కారణమైంది. పసిడి ధరల భవిష్యత్ గమనంపై మిశ్రమ అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వాణిజ్య యుద్ధాలు, ఆర్థిక అనిశ్చితులు, మాంద్యం, ద్రవ్యోల్బణం మళ్లీ పెరగవచ్చన్న భయాందోళనల నేపథ్యంలో బంగారం మరింత పెరగనుందని యూబీఎస్, గోల్డ్‌మన్ శాక్స్, బ్యాంక్ ఆఫ్ అమెరికా, సిటీ గ్రూప్, మాక్వెరీ వంటి అంతర్జాతీయ ఆర్థిక సేవల సంస్థలు భావిస్తున్నాయి. ఈ ఏడాదిలో ఔన్స్ గోల్డ్ 3,500 డాలర్ల వరకు పెరగవచ్చని అంచనా వేశాయి. అంతర్జాతీయ ఆర్థిక సలహాల సంస్థ డెవేర్ గ్రూప్ 4,500 డాలర్ల వరకు పెరిగే అవకాశాల్లేకపోలేవని అంటోంది. అయితే, దీర్ఘకాలికంగా గోల్డ్ బుల్లిష్‌గానే కన్పిస్తున్నప్పటికీ స్వల్ప, మధ్యకాలికంగా భారీ దిద్దుబాటుకు లోనుకావచ్చన్న అంచనాలూ ఉన్నాయి. వినియోగ డిమాండ్‌తో సంబంధం లేకుండా బంగారం ధర ఈ ఏడాదిలో అతివేగంగా పెరుగుతూ వచ్చిందని పేస్ 360 చీఫ్ గ్లోబల్ స్ట్రాటజిస్ట్ అమిత్ గోయల్ అంటున్నారు. వచ్చే 6-10 నెలల్లో ఔన్స్ గోల్డ్ ధర మళ్లీ 2,400-2,600 డాలర్ల వరకు పడిపోయే అవకాశాలున్నాయని ఆయన అంచనా వేశారు. పసిడిలో దీర్ఘకాలిక పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి అది మంచి అవకాశమని గోయల్ పేర్కొన్నారు.

## ఎన్ఈపి యొక్క సమగ్ర విద్య లక్ష్యంకు తోడ్పాటు అందిస్తున్న క్లాస్‌మేట్ ఆల్ రౌండర్




భారతదేశంలోని ప్రముఖ నోట్‌బుక్, స్టేషనరీ బ్రాండ్ అయిన ఐటిసి యొక్క క్లాస్‌మేట్, న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో క్లాస్‌మేట్ ఆల్ రౌండర్ (సిఏఆర్) కార్యక్రమం యొక్క మూడవ ఎడిషన్‌ను ముగించింది. ఈ కార్యక్రమం భారతదేశం అంతటా 60 మంది అసాధారణ విద్యార్థులను ఒకచోట చేర్చింది, వారు రెండు కఠినమైన ముందస్తు రౌండ్ల పరీక్షల తర్వాత జాతీయ ఫైనలిస్టులుగా నిలిచారు. ఈ ఫైనలిస్టులు ప్రతిష్ఠాత్మకమైన ఆల్ రౌండర్ టైటిళ్ల కోసం పోటీ పడ్డారు. రెండు విభాగాలలో - జూనియర్ కేటగిరీ (6-8 తరగతులు), సీనియర్ కేటగిరీ (9-12 తరగతులు) ప్రాతినిధ్యం వహించిన ఈ ఫైనల్ లో ఎనిమిది మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ప్రతి విద్యార్థికి రూ. లక్ష నగదు బహుమతితో పాటు ప్రతిష్ఠాత్మకమైన క్లాస్‌మేట్ ఆల్ రౌండర్ 2024 ట్రోఫీని అందజేశారు.

2024 ఎడిషన్‌లో, భారతదేశంలోని ప్రధాన మల్టీ-స్కిల్ ఇంటర్-స్కూల్ ఛాలెంజ్ అయిన సిఏఆర్ , భారతదేశంలోని 14 నగరాల్లోని 700 పాఠశాలల నుండి 2.1 లక్షల మంది విద్యార్థుల భాగస్వామ్యంతో కొనసాగింది. ఫైనల్స్ కు కౌన్సిల్ ఫర్ ది ఇండియన్ స్కూల్ సర్టిఫికేట్ ఎగ్జామినేషన్స్ చైర్‌పర్సన్ డాక్టర్ జోసెఫ్ ఇమ్మాన్యుయేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

న్యాయనిర్ణేతల ప్యానెల్‌లో అపూర్వ చమారియా (గ్లోబల్ హెడ్, వెంచర్ క్యాపిటల్ మరియు స్టార్ట్-అప్ పార్ట్‌నర్‌షిప్ & రచయిత) మరియు మనోజ్ మిట్టల్ (ణాూం యునైటెడ్ వ్యవస్థాపకుడు) ఉన్నారు. ఐటిసి లిమిటెడ్, విద్య మరియు స్టేషనరీ ఉత్పత్తుల వ్యాపార విభాగం చీఫ్ ఎగ్జిక్యూటివ్ శ్రీ వికాస్ గుప్తా మాట్లాడుతూ "క్లాస్‌మేట్ ఆల్ రౌండర్ 2024 ఎడిషన్ విజేతలందరికీ నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. జాతీయ విద్యా విధానం లక్ష్యాలకు అనుగుణంగా వైవిధ్యమైన నైపుణ్యాలను పొందడంలో విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి క్లాస్‌మేట్ కట్టుబడి ఉంది. క్లాస్‌మేట్ యొక్క మార్గదర్శక నినాదం "అభ్యాసాన్ని ఆస్వాదించండి". భారతదేశ విద్యార్థుల అభ్యాస ప్రయాణంలో మేము వారికి నిరంతరం సహచరుడిగా ఉండాలని కోరుకుంటున్నాము" అని అన్నారు. "క్లాస్‌మేట్ ఆల్‌రౌండర్ ప్రోగ్రామ్ సమగ్ర విద్య యొక్క పరివర్తన శక్తిని సూచిస్తుంది," అని CISCE చైర్‌పర్సన్ డాక్టర్ జోసెఫ్ ఇమ్మాన్యుయేల్ వ్యాఖ్యానించారు.

## రతన్ టాటా సంపద ఎవరికి చెందుతుంది?



వీటి పంపకాలకు సంబంధించి క్లియర్‌కట్‌గా వీలునామా రాసినట్లు తెలుస్తోంది. వాటిలో సుమారు 3,800 కోట్ల సంపదను.. తాను నెలకొల్పిన రతన్ టాటా ఎండోమెంట్ ఫౌండేషన్, రతన్ టాటా ఎండోమెంట్ ట్రస్ట్‌కు కేటాయించారు. తన సవతి సోదరీమణులైన శిరీన్ జజీభోయ్, దియానా జజీభోయ్ పేరుపై 800 కోట్లు రాసినట్లు తెలుస్తోంది. ఆయా కేటాయింపుల్లో ఫిక్స్ డిపాజిట్లు, ఖరీదైన పెయింటింగ్స్, వాచ్‌లు వంటివి ఉన్నాయి. రతన్ టాటాకు సన్నిహితుడైన.. మోహిన్ ఎం దత్తాకు కూడా 800 కోట్లు రాయడం మరోసారి ఆసక్తిగా మారింది. తన సోదరుడు జిమ్మీ నావల్ టాటాకు.. రతన్ టాటాకు చెందిన జుహూలోని బంగ్లాలో కొంత షేర్, బంగారు ఆభరణాలు, వెండి వస్తువులను కేటాయించారు. మెహిల్ మిస్త్రీ పేరుపై అలీబాగ్‌లోని బంగ్లా, మూడు పిస్టోళ్లను కేటాయించారు. కుక్కలంటే చాలా ఇష్టంగా ప్రేమించే రతన్ టాటా.. శునకాల సంరక్షణ కోసం కూడా 12 లక్షల ఫండ్ కేటాయించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి 30వేలు చొప్పున వాటికి ఖర్చుచేసేలా నిధులను కేటాయించారు. రతన్ టాటాకు విదేశాల్లో కూడా 40 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి.

ఇవి కాకుండా ప్రముఖ కంపెనీల్లో షేర్స్, ఖరీదైన 65 వాచీలు కూడా ఉన్నాయి..





## మివి నుంచి ఏఐ బడ్స్

కృత్రిమ మేధ (ఏఐ) కొత్త పుంతలు తొక్కుతోంది. రోజువారీ జీవితాన్ని మరింత సులభం చేస్తోంది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ స్టార్టప్ కంపెనీ 'మివి' అభివృద్ధి చేసిన ఏఐ ఆధారిత వాయిస్ టూల్ సంచలనం సృష్టిస్తోంది. ఈ టూల్ ఆధారంగా కంపెనీ ఇప్పటికే ఏఐ ఇయర్ బడ్స్‌ను అభివృద్ధి చేసింది. ఈ ఏడాది జూన్‌లో ఈ బడ్స్ మార్కెట్లోకి విడుదల కానున్నాయి. వీటి ధర కూడా అందరికీ అందుబాటులో ఉండేలా రూ.10,000 కంటే తక్కువగానే నిర్ణయించనున్నట్టు కంపెనీ సహ వ్యవస్థాపకులు, సీఎంఓ మిధుల దేవభక్తుని చెప్పారు. ఈ ఏఐ బడ్స్‌ను చెవిలో పెట్టుకుని తోటి మనిషితో మాట్లాడినట్టు మాట్లాడి మన ప్రశ్నలు, సందేహాలు అన్నిటికీ సమాధానాలు రాబట్టుకోవచ్చు. అది కూడా మనకు బాగా సన్నిహితులైన వ్యక్తులతో మాట్లాడుతున్న అనుభూతితో. ఏ వంటకం ఎలా ప్రిపేర్ చేయాలనే విషయం మొదలుకుని, తాజా వార్తల వరకు చక్కటి స్వరంతో అప్పటికప్పుడు అప్‌డేట్ చేయడం ఈ టూల్ ప్రత్యేకత. కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించినంత వరకు ప్రపంచంలో ఇదే తొలి వాయిస్ ఆధారిత ఏఐ ఉత్పత్తి. 'మివి ఏఐ' ద్వారా మేము కేవలం ఒక ఉత్పత్తిని మాత్రమే మార్కెట్లోకి విడుదల చేయడం లేదు. మానవ-ఏఐ సంభాషణ భవిష్యత్‌ను మేము నిర్వచించబోతున్నాం. ఇది అంతర్జాతీయ సృజనాత్మకతను సమూలంగా మార్చివేస్తుంది. ఈ ప్రయాణంలో మివి ఏఐ బడ్స్ తొలి అడుగు మాత్రమే' అని మిధుల అన్నారు. తొలుత ఇంగ్లీషులో మాత్రమే ఈ ఏఐ బడ్స్ లభిస్తాయి. త్వరలో దీన్ని అన్ని భారతీయ భాషలకు విస్తరింప చేస్తారు. ముందు మివి వెబ్‌సైట్ ద్వారా, తర్వాత మిగతా ప్లాట్‌ఫామ్స్ ద్వారా ఈ బడ్స్ విక్రయిస్తారు. కాగా, హైదరాబాద్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న తమ ప్లాంట్‌లో ఈ ఏడాది జూన్ కల్లా ఉత్పత్తి ప్రారంభమవుతుందని మిధుల చెప్పారు.

# జాతీయం – అంతర్జాతీయం

## భారత్ నుంచి వంద మంది

### ప్రపంచవ్యాప్తంగా 51 దేశాల్లో బాధితులు




న్యూఢిల్లీ: ఇజ్రాయెల్ స్పైవేర్ పెగాసస్ అప్పట్లో ప్రపంచవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది. భారత్‌తో పాటు పలు దేశాల్లోని పలువురు రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, వ్యాపారవేత్తలు, ఇతర ప్రముఖులను పెగానస్ లక్ష్యంగా చేసుకున్నదని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ స్పైవేర్ వినియోగంతో పలువురు ఫోన్లు హ్యాక్ అయ్యాయని, వారిపై 'అనధికారిక' నిఘా జరిగిందని ఆందోళనలు వెలువడ్డాయి. దీనిపై పెగాసస్‌ను తయారు చేసే ఇజ్రాయెల్ ఎన్ఎస్ఓ గ్రూపు టెక్నాలజీస్, 'మెటా'కు చెందిన వాట్సప్ మధ్య అమెరికా న్యాయస్థానంలో కేసు విచారణ జరుగుతోంది. యూఎస్ కోర్టులో కొత్త చట్టపరమైన దాఖలును ఉటంకిస్తూ 'మీడియానామా' ఆసక్తికర విషయాలను వెల్లడించింది. ఈ సమాచారం ప్రకారం.. 2019 వాట్సప్ హ్యాకింగ్ ప్రచారంలో ఇజ్రాయెల్ స్పైవేర్ పెగాసస్ ఉపయోగించి లక్ష్యంగా చేసుకున్న 1223 మందిలో వంద మంది భారత్‌లో ఉన్నారు. ఏప్రిల్ 2019 నుంచి మే 2019 మధ్య రెండు వారాల వ్యవధిలో 1400 మంది వాట్సప్ వినియోగదారులపై ఎన్ఎస్ఓ గ్రూపునకు చెందిన స్పైవేర్ ఉపయోగించబడిందని 'వాట్సప్' ఆరోపించింది. 2019లో తన స్పైవేర్ పెగాసస్‌ను ఉపయోగించి.

. 1400 వాట్సప్ ఖాతాలపై అనధికార నిఘాకు ఎన్ఎస్ఓ గ్రూపు బాధ్యత వహిస్తుందని గతంలో యూఎస్ డిస్ట్రిక్ట్ కోర్టు తీర్పునిచ్చింది. ఎన్ఎస్ఓ గ్రూపు వాట్సప్‌నకు చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని ప్రత్యేక విచారణలో నిర్ణయిస్తారని సమాచారం. పైన తెలిపినట్టు రెండు వారాల వ్యవధిలో పెగానస్ ఉపయోగించి లక్ష్యంగా చేసుకున్న వ్యక్తుల సంఖ్యను దేశాలవారీగా వాట్సప్ జాబితా చేసింది. పెగాసస్ బాధిత వాట్సప్ వినియోగదారులు ప్రపంచవ్యాప్తంగా 51 దేశాలలో ఉన్నారు. ఈ జాబితాల్లో మెక్సికో ముందున్నది. 456 మందిని ఎన్ఎస్ఓ పెగాసస్ టార్గెట్‌గా చేసుకున్నది. ఇక తర్వాతి స్థానంలో భారత్ ఉన్నది. ఈ టార్గెట్‌లో భారత్ నుంచి వంద మంది ఉన్నారు. భారత్ తర్వాత.. బహ్రెయిన్ (82), మొరాకొ (69), పాకిస్థాన్ (58), ఇండోనేషియా (54)లు ఉన్నాయి. ఇక టర్కీ నుంచి 26 మంది, స్పెయిన్ నుంచి 21 మంది, ఫ్రాన్స్ నుంచి ఏడుగురిని ఈ స్పైవేర్ ద్వారా టార్గెట్ చేశారు. అయితే, 2019 వాట్సప్ హ్యాకింగ్ ప్రచారంలో లక్ష్యంగా చేసుకున్న వ్యక్తుల వివరాలు మాత్రం అస్పష్టంగా ఉన్నాయి.



## అణు ఒప్పందంపై అమెరికాతో చర్చలు జరపనున్న ఇరాన్

అణు ఒప్పందానికి సంబంధించి తమతో చర్చిచడానికి అమెరికాకు ఓ మంచి అవకాశాన్ని ఇస్తున్నట్లు ఇరాన్ శుక్రవారం వెల్లడించింది. అణు ఒప్పందానికి సంబంధించి ఇరాన్, అమెరికా ఇరుదేశాలు శనివారం (ఏప్రిల్ 12) ఒమెన్ రాజధాని మస్కట్‌లో చర్చలు జరపనున్నాయి. ఇరాన్‌తో తన పరిపాలనా అధికారులు చర్చలు జరపనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 7వ తేదీన ఓ ప్రకటన విడుదల చేశారు. ట్రంప్ ప్రకటన మేరకు ఇరాన్ కూడా అమెరికాతో చర్చించడానికి సిద్ధమైంది. కాగా, మేము అమెరికాతో దౌత్య సంబంధాలపై చర్చించడానికి పూర్తి చిత్తశుద్ధితోనూ, మరింత అప్రమత్తతో కూడిన ఓ మంచి అవకాశాన్ని అమెరికాకు ఇస్తున్నాము.

మేము తీసుకున్న ఈ నిర్ణయాన్ని అమెరికా అభినందించాలి. అమెరికా తన శత్రుత్వ వైఖరిని పక్కనపెడితే ఏ ఒప్పందమైన సాధ్యం' అని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బఖై ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. రేపు జరగబోయే ఇరు దేశాల నేతల చర్చల్లో చమురు, అణు ఒప్పందాల లక్ష్యంగానే జరగనున్నాయి.

## ఇంటర్‌నెట్‌తో భారత

### ఈవీఎంలను అనుసంధానించలేం



న్యూఢిల్లీ : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు హ్యాక్ చేయడానికి అనువుగా వుంటాయని అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసి గబ్బార్డ్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ శుక్రవారం దానిపై స్పందించింది. సులభంగా, సక్రమంగా, కచ్చితమైన కాలిక్యులేటర్ల మాదిరిగా పనిచేసే ఈవీఎంలను భారత్ ఉపయోగిస్తోందని, వాటిని ఇంటర్‌నెట్‌కు, వైఫైకు లేదా ఇన్‌ఫ్రారెడ్‌కు అనుసంధానించలేమని స్పష్టం చేసింది.

కొన్ని దేశాలు ఉపయోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ వ్యవస్థలు అనేక వ్యవస్థల మిళితంగా వుంటాయని ఈసీ వర్గాలు తెలిపాయి. ఇంటర్‌నెట్ వంటి వివిధ ప్రయివేటు నెట్‌వర్క్‌లతో సహా పలు యంత్రాలు, ప్రాసెస్‌ల సమాహారంగా అవి వుంటాయన్నారు. భారత్‌లో ఈ ఈవీఎంలు సుప్రీంకోర్టు నిర్వహించిన న్యాయబద్ధమైన పరిశీలనకు నిలబడ్డాయన్నారు. పోలింగ్ ప్రారంభం కావడానికి ముందుగా నమూనా ఎన్నికల నిర్వహణకు ఉపయోగిం చడంతో సహా వివిధ దశల్లో రాజకీయ పార్టీలు కూడా వీటిని తనిఖీ చేశాయని ఆ వర్గాలు తెలిపాయి

. ఐదు కోట్లకు పైగా కాగితపు బ్యాలెట్లతో పరిశీలించి, పోల్చి నిర్ధారించామని, ఇదంతా కూడా రాజకీయ పార్టీల సమక్షంలోనే జరిగిందని ఈసీ వర్గాలు తెలిపాయి. దీర్ఘకాలంగా ఈ ఎలక్ట్రానిక్ ఓటింగ్ వ్యవస్థలు ఎలా హ్యాకింగ్‌కు అనువుగా వున్నాయో తెలియచేసే సాక్ష్యాధారాలు అమెరికా క్యాబినెట్‌కు దొరికాయని తులసి గబ్బార్డ్ గురువారం తెలిపారు. ఓట్లు వేసినపుడు ఫలితాలను మార్చివేసేందుకు వీటితో అవకాశం వుంటుందని అన్నారు. ఈ నిర్ధారణలతోనే దేశవ్యాప్తంగా కాగితపు బ్యాలెట్లు ఉపయోగించాలని ఆదేశాలు జారీ అయ్యాయని చెప్పారు. తద్వారా అమెరికా ఎన్నికల సమగ్రత పట్ల ప్రజలకు నమ్మకం వుంటుందన్నారు. మానవులు లేదా కృత్రిమ మేధ ఈ యంత్రాలను హ్యాక్ చేసేందుకు ముప్పు పొంచి వుందంటూ గతేడాది ఎలన్ మస్క్ హెచ్చరిస్తూ, ఈవీఎంలను తొలగించాలని కోరారు.

## బెదిరిస్తే బెదరం

### ట్రంప్‌పై చైనా ఆగ్రహం



న్యూఢిల్లీ : అమెరికా, చైనా మధ్య టారిఫ్ యుద్ధం రోజు రోజుకు తీవ్రమవుతోంది. ట్రంప్ భయపెడితే ఎవరూ బెదిరే వాళ్లు లేరని చైనా స్పష్టం చేసింది. బ్లాక్ మెయిల్లకు తలగ్గమని మరోమారు తెలిపింది. అమెరికా వరుసగా టారిఫ్‌లను పెంచుతున్న వేళ చైనా కూడా అదే స్థాయిలో స్పందిస్తోంది. తాజాగా చైనాపై యుఎస్ సుంకాలను 145 శాతానికి చేర్చగా.. చైనా సైతం ఏమాత్రం తగ్గకుండా అమెరికాపై టారిఫ్‌లను 125 శాతానికి చేర్చింది. డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు చైనా ఏమాత్రం బెదరడం లేదు. యుఎస్ చర్యలకు ప్రతి సవాళ్లను విసురుతోంది. గతంలో అమెరికా దిగుమతులపై సుంకాలను 84 శాతానికి పెంచగా.. తాజాగా దీన్ని 125 శాతానికి చేర్చింది. గత మార్చి వరకు చైనా వస్తువులపై అమెరికా 10 శాతం సుంకాన్ని విధించింది. ఇటీవల ట్రంప్ పలు దపాలుగా సుంకాలను క్రమంగా పెంచుతూ 145 శాతానికి చేర్చారు. మొత్తానికి ఈ పరస్పర సుంకాలతో ఇరు దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధం మరింత తీవ్రతరమైంది. అమెరికాపై చర్యలపై ఇటీవలే భారత్‌కు స్నేహహస్తం అందించిన చైనా.. తాజాగా యూరప్ దేశాలు తమతో కలిసి రావాలిన కోరింది. అమెరికా టారిప్ విధానలపై చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ స్పందిస్తూ.. తమపై అమెరికా విధించిన 145 శాతం సుంకాలను ఏకపక్ష బెదిరింపుగా ఉన్నాయని అన్నారు. బెదిరింపులను ప్రతిఘటించడానికి యూరోపియన్ యూనియన్ తమతో కలిసిరావాలని కోరారు. బీజింగ్‌లో స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్‌తో భేటీ సందర్భంగా షీ జిన్‌పింగ్ మాట్లాడుతూ.. చైనా, యూరప్ తమ అంతర్జాతీయ బాధ్యతలను నెరవేర్చాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. అప్పుడే తమ సొంత చట్టబద్ధ హక్కులు, ప్రయోజనాలను కాపాడుకోవడానికి వీలవుతుందని పేర్కొన్నారు. అదే విధంగా అంతర్జాతీయ పారదర్శకత, న్యాయాన్ని కాపాడొచ్చన్నారు.

## మీకు ప్రాథమిక హక్కులుంటే.. ప్రజా హక్కుల సంగతేంటీ ?

న్యూఢిల్లీ: ప్రజల ప్రాథమిక హక్కుల గురించి కూడా ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆలోచించాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. నాగరిక్ ఆపూర్తి నిగమ్ (ఎన్ఏఎన్) కుంభకోణం కేసును ఛత్తీస్‌గఢ్ నుంచి ఢిల్లీకి బదిలీ చేయాలని కోరుతూ ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌పై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. వ్యక్తుల కోసం ఉద్దేశించిన రాజ్యాంగంలోని 32వ అధికరణ కింద రిట్ పిటిషన్‌ను మీరెలా దాఖలు చేస్తారంటూ ఈడీని జస్టిస్ అభయ్ ఓఖా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన బెంచ్ ప్రశ్నించింది. రాజ్యాంగంలోని 32వ అధికరణ రాజ్యాంగ పరిష్కారాల హక్కుకు హామీ కల్పిస్తుంది. తమ ప్రాథమిక హక్కులు ఉల్లంఘించబడినట్లైతే సుప్రీం కోర్టును పరిష్కారం కోరడానికి వ్యక్తులకు సాధికారత కల్పిస్తోంది. తమ హక్కుల అమలు కోసం నేరుగా సుప్రీంను ఆశ్రయించేందుకు వారిని అనుమతిస్తోంది. సుప్రీం బెంచ్ వ్యాఖ్యల నేపథ్యంలో ఆ పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి.రాజు అనుమతి కోరారు. ఈడీకి కూడా ప్రాథమిక హక్కులు వున్నాయని వ్యాఖ్యానించారు. ఈడీకి ప్రాథమిక హక్కులు వుంటే అది ప్రజల ప్రాథమిక హక్కులు గురించి కూడా ఆలోచించాలని బెంచ్ వ్యాఖ్యానించింది.

ఆ తర్వాత పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి రాజును కోర్టు అనుమతించింది. ఛత్తీస్‌గఢ్‌లోని కేసులో మాజీ ఐఏఎస్ అధికారి అనీల్ టుటేజ తనకు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను దుర్వినియోగం చేశారని ఈడీ గతేడాది పేర్కొంది. ఛత్తీస్‌గఢ్‌లోని కొన్ని రాజ్యాంగ శక్తులు హైకోర్టున్యాయమూర్తితో టచ్‌లో వుంటూ మనీ లాండరింగ్ కేసులోని నిందితులకు న్యాయపరమైన ఉపశమన కలిగేలా చూస్తున్నారంటూ ఈడీ ఇటీవల దిగ్భ్రాంతికరమైన విషయాలను వెల్లడించింది. ఈనేపథ్యంలో ఆ కేసును ఛత్తీస్‌గఢ్ నుంచి ఢిల్లీకి బదిలీ చేయాలని కోరింది.

## సీనియర్ సిటిజన్ల కన్నా కాసులే మిన్న సమాచారహక్కు చట్టం ద్వారా వెల్లడి

న్యూఢిల్లీ: రైళ్లలో సీనియర్ సిటీజన్లకు రాయితీని పునరుద్ధరించాలని డిమాండ్లు వ్యక్తం అవుతున్న విషయం తెలిసిందే. కోవిడ్ నేపథ్యంలో 2020 మార్చి 20 నుంచి సీనియర్ సిటీజన్లకు రాయితీని ఎత్తివేశారు. అప్పటి నుంచి సీనియర్ సిటీజన్ల క్యాటగిరీలో అంటే గత ఐదేండ్లలో రైల్వే శాఖకు అదనంగా రూ. 8,913 కోట్ల ఆదాయం వచ్చినట్టు తేలింది. సమాచార హక్కు చట్టం కింద సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ డేటా నుంచి ఈ సమాచారాన్ని సేకరించారు. రైల్వేశాఖకు చెందిన టికెట్లు, ప్రయాణికుల వివరాలను సీఆర్ఐఎస్ మెయింటైన్ చేస్తోంది. రైల్వే శాఖ ప్రతి ప్రయాణికుడిపై 46 శాతం రాయితీ ఇస్తోందని మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. 2020, మార్చి 20 కన్నా ముందు.. రైల్వే టికెట్లపై 60 ఏండ్లు నిండిన పురుషులు, ట్రాన్స్‌జెండర్లకు 40 శాతం రాయితీ, 58 ఏండ్లు దాటిన మహిళలకు 50 శాతం రాయితీ కల్పించేవారు.

సీఆర్ఐఎస్ డేటా ప్రకారం మార్చి 20, 2020 నుంచి ఫిబ్రవరి 28, 2025 వరకు 31.25 కోట్ల మంది సీనియర్ సిటిజన్లు రైళ్లలో ప్రయాణించారు. రాయితీ ఎత్తివేయడంతో ఆ ప్రయాణికుల నుంచి రూ. 8913 కోట్ల ఆదాయం వచ్చినట్టు ఆర్టీఐ సమాచారం ద్వారా వెల్లడైంది. గత ఐదేండ్లలో 18.2 కోట్ల మంది పురుషులు, 13.06 కోట్ల మంది మహిళలు, 43 వేల మంది ట్రాన్స్‌జెండర్ ప్రయాణికులు సీనియర్ సిటిజన్ కోటాలో ప్రయాణించినట్టు తెలిసింది. మధ్యప్రదేశ్‌కు చెందిన ఆర్టీఐ కార్యకర్త చంద్రశేఖర్ గౌర్ వేసిన పిటిషన్ ఆధారంగా ఈ సమాచారం బహిర్గతమైంది. పురుష ప్రయాణికుల ద్వారా 11,531 కోట్లు, మహిళా ప్రయాణికుల ద్వారా 8,599 కోట్లు, ట్రాన్స్‌జెండర్ల ద్వారా రూ.28 లక్షల ఆదాయం వచ్చింది. ఈ మొత్తం ఆదాయం రూ.29 వేల కోట్లు దాటింది. అయితే పురుషులకు చెందిన 40 శాతం, మహిళలకు చెందిన 50 శాతం రాయితీ తీస్తే ఆ మొత్తం అమౌంట్ నుంచి రూ.8913 కోట్లు సీనియర్ సిటిజన్ కోటా నుంచి వచ్చినట్టు అవుతుందని చంద్రశేఖర్ తెలిపారు.

## అర్జెంటీనాలో కార్మిక సంఘాల సమ్మె బాట



అర్జెంటీనాలో కార్మిక సంఘాలు సమ్మె బాటపట్టాయి. ఆర్థిక సంస్కరణల పేరుతో సామాన్య ప్రజలపై ఆర్థిక భారం మోపుతున్నారని ఆ దేశ ప్రభుత్వంపై కార్మిక నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే జెవియర్ ప్రభుత్వం తన చర్యలను ఉపసంహరించు కోవాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ సమ్మెలో దేశవ్యాప్తంగా ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. పేద ప్రజల సంక్షేమానికి నిధులు కోత పెడుతున్నారనీ, విద్య, వైద్య రంగాలకు నగదు కేటాయింపులు తగ్గిస్తున్నారని కార్మిక సంఘ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. అధిక ద్రవ్యోల్బణంతో నిత్యావసర ధరలు ఆకాశాన్నంటుతున్నాయని అన్నా రు. ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలను, పెన్షన్లు కట్ చేయడం సరైన పద్ధతి కాదనీ, ఈ తరహా చర్యలను ఉపసంహరించుకోవాలని యూనియన్ సంఘాలు ప్రభుత్వా నికి సూచిస్తున్నాయి. సమ్మె కారణంగా పలు రాకపోకలు నిలిచిపోయాయి. బస్సు, రైళ్లు, విమానాల రవాణా సేవలు స్తంభించాయి. ప్రభుత్వ దవాఖానా లు, స్కూల్స్, బ్యాంకులు, పోస్టల్ సర్వీసులను బంద్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛందంగా సమ్మెకు సంఘీభావం ప్రకటించి, ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఇటు సమ్మెపై జెవియర్ ప్రభుత్వం కన్నెర్రజేసింది. రాజకీయ కుట్రలో భాగంగా పలువురు ఈ చర్యలకు పాల్పడ్డారని ప్రభుత్వం ఆరోపిస్తున్నది. ప్రస్తుతం దేశం ఆర్థికంగా గడ్డు పరిస్థితులు ఎదుర్కుంటున్నదనీ, ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడాలంటే ఈ సంస్కరణలు అవసరమని ప్రభుత్వం వివరించింది. అయితే, ప్రతిపక్ష నాయకులు దీన్ని ప్రజా వ్యతిరేక విధానమని ఖండించారు.

## జమ్మూ కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

**ముగ్గురు ఉగ్రవాదులు మృతి**

శ్రీనగర్: జమ్మూ కాశ్మీర్‌లోని కిష్త్వార్‌లో సైన్యం, ఉగ్రవాదుల మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు మృతి చెందారు. జైష్-ఎ-మొహమ్మద్ కమాండర్ సైఫుల్లాతో సహా ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. మిగతా ఇద్దరు పాకిస్తాన్ ఉగ్రవాదులుగా సమాచారం. కిష్త్వార్‌లోని ఛత్రు అటవీ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. నిఘా వర్గాల సమాచారం మేరకు ఏప్రిల్ 9న ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు. సెర్చ్ సమయంలో ఉగ్రవాదులు సైన్యంపై కాల్పులు జరిపారు. ఒక ఉగ్రవాది హతమైనట్లు ఆర్మీకి చెందిన వైట్ నైట్ కార్ప్స్ తెలిపింది. తరువాత, మరో ఇద్దరు ఉగ్రవాదులు హతమైనట్లు



జాతీయ మీడియా నివేదించింది. అయితే దీనిపై అధికారిక ప్రకటనలు రాలేదు. కథువాలో సరిహద్దులోకి చొరబడిన ఉగ్రవాదుల కోసం ఆ ప్రాంతంలో భారీ సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు. ఉధంపూర్‌లో ఉగ్రవాదుల కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని సైన్యం తెలిపింది. దోడా జిల్లాలోని భదేర్వే సెక్టార్‌లో ఉగ్రవాదుల ఉనికిపై సమాచారం అందడంతో నిఘాను ముమ్మరం చేశారు. గత 19 రోజుల్లో కథువా, ఉధంపూర్ మరియు కిష్త్వార్‌లలో ఐదు ఎన్‌కౌంటర్‌లు జరిగాయి. వీటిలో ముగ్గురు ఉగ్రవాదులను సైన్యం హతమార్చింది. నలుగురు పోలీసు సిబ్బంది మృతి చెందారు. ఇదిలా ఉండగా, అఖ్నూర్ సెక్టార్‌లోని కేరీ బట్టల్ ప్రాంతంలో నియంత్రణ రేఖ వెంబడి ఇటీవల పాకిస్తాన్ సైన్యం మళ్ళీ కాల్పుల విరమణను ఉల్లంఘించినట్లు తెలిసింది.

# చక్కని ఆరోగ్యం

## ఏ సమయంలో వ్యాయామం చేయడం ఉత్తమం..



ప్రస్తుతం ప్రతి ఒక్కరూ బిజీబిజీ జీవితాన్ని గడుపుతున్నారు. శారీరక శ్రమ తగ్గడంతో అనారోగ్యం బారిన పడుతున్నారు. దీంతో ఇప్పుడు వ్యాయామం, యోగాను ఆశ్రయించేవారు ఎక్కువ అయ్యారు. కొంతమంది బరువు తగ్గడానికి వ్యాయామం చేస్తారు. మరికొందరు కండరాల నిర్మాణం కోసం వ్యాయామం చేస్తారు. అయితే ఉదయం, సాయంత్రం ఏ సమయంలో వ్యాయామం చేయాలో తెలియక గందరగోళంలో పడతారు. చాలా మంది ఫిట్‌గా ఉండాలని కోరుకుంటారు. బరువు తగ్గడం, శరీరం షేప్ లో ఉండాలని.. ఒత్తిడి నునుంచి ఉపశమనం పొందడం వంటి రకరకాల కారణాలతో ఇప్పుడు చాలా మంది ఆరోగ్యకరమైన జీవనశైలి వైపు మొగ్గు చూపుతున్నారు. అటువంటి పరిస్థితిలో వ్యాయామం లేదా యోగా దినచర్యలో ఒక ముఖ్యమైన భాగంగా మారింది. అయితే ఎవరికైనా వ్యాయామం చేయడానికి ఉత్తమ సమయం ఏది? ఉదయం లేదా సాయంత్రం ఏది అనే ప్రశ్న ఖచ్చితంగా వారి మనసులోకి వస్తుంది. కొంతమంది ఉదయం వ్యాయామం చేయడం వల్ల రోజు శక్తితో ప్రారంభమై బరువు త్వరగా తగ్గుతుందని నమ్ముతారు. మరికొందరు సాయంత్రం వ్యాయామం చేయడానికి ఇష్టపడతారు. ఎందుకంటే అప్పుడు శరీరం మరింత చురుగ్గా ఉంటుంది. అలసట కూడా పోతుంది. ఉదయం వ్యాయామం చేస్తే .. రోజంతా శరీరాన్ని శక్తివంతంగా ఉంటుంది. ఉదయాన్నే స్వచ్ఛమైన గాలిలో, ప్రశాంతంగా వ్యాయామం చేయడం వల్ల శరీరం, మనస్సు రెండూ ఉల్లాసంగా ఉంటాయి. ఖాళీ కడుపుతో తేలికపాటి కార్డియో కొవ్వును కరిగించడానికి మంచిదని భావిస్తారు. కనుక బరువు తగ్గడానికి ఇది మంచి సమయం. ఉదయం వ్యాయామం శరీర గడియారాన్ని సెట్ చేస్తుంది. నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. ఉదయం సమయం సాధారణంగా తక్కువ రద్దీగా ఉంటుంది. కనుక వ్యాయామంతో దినచర్యను మొదలుపెట్టడం సులభం.సాయంత్రం వేళల్లో వ్యాయామం చేయడం వల్ల శరీరం మరింత చురుగ్గా..ప్రశాంతంగా ఉంటుంది. రోజు కార్యకలాపాల తర్వాత శరీరం కొంత కష్టానికి సిద్ధంగా ఉంటుంది. అదేవిధంగా కండరాల బలం, పనితీరు సాయంత్రం వేళల్లో గరిష్ట స్థాయిలో ఉంటాయి. అయితే కొన్నిసార్లు రోజంతా అలసట కారణంగా సాయంత్రం వ్యాయామం చేయడంలో ఇబ్బంది ఉండవచ్చు. సాయంత్రం వ్యాయామం తర్వాత.. ఆరోగ్యకరమైన ఆహారాన్ని తినాలని కోరుకుంటారు. దీంతో ఈ అలవాటు తినే ఆహారాన్ని నియంత్రణలో ఉంచుతుంది. సాయంత్రం వేళల్లో ఎక్కువ మంది వ్యాయామం చేస్తారు. ఇది బృందంగా ఏర్పడి ఇతర కార్యకలాపాలకు ప్రేరణను అందిస్తుంది. వ్యాయామం చేయడానికి పట్టే సమయం మీ అవసరాన్ని బట్టి ఉంటుంది. ఉదాహరణకు మీరు బరువు తగ్గాలనుకుంటే, ఉదయం వ్యాయామం చేయడం వల్ల త్వరగా ఫలితాలు వస్తాయి. మీరు రోజంతా ఉత్సాహంగా ఉండాలనుకుంటే ఉదయం వ్యాయామం ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే ఒత్తిడి నుంచి ఉపశమనం పొందాలంటే సాయంత్రం వ్యాయామం చేయండి. కండరాల నిర్మాణానికి సాయంత్రం వ్యాయామం కూడా మరింత ప్రభావవంతంగా ఉంటుంది.

## బీట్ రూట్ తింటే ఏం జరుగుతుందో తెలుసా..?



బ్యూటీ క్రీములు, మేకప్‌తో కాకుండా సహజంగా అందాన్ని పొందాలంటే ఆహారపు అలవాట్లు చాలా ముఖ్యమైనవి. బీట్‌రూట్ వంటి సహజ ఆహార పదార్థాలు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇది చర్మానికి తేమను అందించడమే కాకుండా.. ప్రకాశాన్ని పెంచుతుంది. రోజూ తీసుకుంటే మెరుగైన ఫలితాలు కనిపిస్తాయి. బ్యూటీ సీక్రెట్ అంటే చాలా మందికి ముఖానికి వేసే క్రీములు, మాస్కులు గుర్తుకు వస్తాయి. కానీ అందం శాశ్వతంగా మెరవాలంటే శరీరాన్ని లోపల నుంచి ఆరోగ్యంగా ఉంచడం తప్పనిసరి. అలాంటి సహజ ఆహారాల్లో బీట్‌రూట్‌కు ప్రాధాన్యం చాలా ఎక్కువ. బీట్‌రూట్ ఆరోగ్య ప్రయోజనాలు అందరికీ తెలిసిందే కానీ దీనిని రోజూ తీసుకోవడం వల్ల చర్మానికి కలిగే లాభాల గురించి చాలా మందికి పూర్తిగా తెలియదు. ఇందులో నీటి శాతం, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటం వల్ల చర్మాన్ని తేమగా, మృదువుగా ఉంచడంతో పాటు ప్రకాశవంతంగా కనిపించేలా చేస్తుంది. బీట్‌రూట్‌లో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరానికి తేమను అందించడంలో సహాయకారిగా పనిచేస్తుంది. చర్మంలో తేమ తగ్గిపోయినప్పుడు అది పొడిగా మారి, ముడతలు ఏర్పడే అవకాశం ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో బీట్‌రూట్‌ను తీసుకోవడం ద్వారా సహజమైన తేమను చర్మానికి అందించవచ్చు. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతూ.. ప్రకాశవంతంగా మెరిపించేలా చేస్తుంది. బీట్‌రూట్‌లో సహజంగా ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంపై వచ్చే చర్మ దద్దుర్లు, ఎరుపుదనం, వాపు వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. చర్మానికి మృదుత్వాన్ని ఇవ్వడమే కాకుండా చర్మం ప్రశాంతంగా కనిపించేలా చేస్తుంది. అలెర్జీకి గురయ్యే సెన్సిటివ్ స్కిన్ ఉన్నవారు దీనిని ఆహారంగా చేర్చితే మంచి ఉపశమనం పొందవచ్చు. చర్మానికి కావలసిన కొల్లాజెన్ అనే ప్రొటీన్ శరీరంలో తగ్గిపోయినప్పుడు, ముడతలు, నిగారింపు లోపాలు వస్తాయి. బీట్‌రూట్‌లో ఉన్న విటమిన్ సి, విటమిన్ ఇ వంటి పోషకాలు కొల్లాజెన్‌ను సహజంగా ఉత్పత్తి చేసేలా చేస్తాయి. ఇది చర్మాన్ని నిగారింపుగా, దృఢంగా ఉంచడంలో తోడ్పడుతుంది. వయస్సు పెరిగినప్పటికీ చర్మం యవ్వనంగా కనిపించాలంటే కొల్లాజెన్ స్థాయి సమతుల్యంగా ఉండటం అవసరం. బీట్‌రూట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను నివారించి, చర్మాన్ని బయటి కాలుష్యం నుండి రక్షిస్తాయి. ఫలితంగా చర్మంపై ముడతలు లేదా వృద్ధాప్య లక్షణాలు వేగంగా కనిపించే అవకాశం తగ్గిపోతుంది. రోజూ బీట్‌రూట్ తీసుకుంటే చర్మం ఆరోగ్యంగా ప్రకాశవంతంగా ఉంటుంది.మన శరీరంలో రోజూ అనేక రసాయనాలు, మలినాలు పేరుకుంటాయి. వీటిని బయటకు పంపించే గుణం బీట్‌రూట్‌లో ఉంటుంది. ఇది సహజ డిటాక్సిఫికేషన్ ఏజెంట్‌లా పనిచేస్తూ కాలేయాన్ని శుభ్రపరచుతుంది. ఈ చర్యల వల్ల శరీరం లోపల శుభ్రంగా ఉండటం వల్ల చర్మం పైకి మెరుస్తుంది. అంతర్గత ఆరోగ్యం మెరుగైతే అది బయటకు ప్రతిఫలించి చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా కనిపిస్తుంది. చర్మానికి ప్రకాశం రావాలంటే హార్మోన్లు సమతుల్యంలో ఉండాలి రక్తప్రసరణ బాగా జరగాలి. బీట్‌రూట్ ఈ రెండింటికీ సహాయపడుతుంది. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంతో పాటు శరీరానికి అవసరమైన ఐరన్‌ను అందిస్తూ గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. ఫలితంగా చర్మానికి తగినంత ఆక్సిజన్ చేరి సహజంగా ప్రకాశవంతంగా తయారవుతుంది. ఇలా బీట్‌రూట్‌ను రోజూ ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంతో పాటు అందం కూడా మెరుస్తుంది. ఇది చర్మానికి అవసరమైన పోషకాలన్నింటినీ అందిస్తూ సహజంగా చర్మాన్ని మెరిసేలా ఉంచుతుంది. మార్కెట్‌లో దొరికే క్రీములు, మాస్కులతో కాదు.. ఇలా ఆహారంతో అందం పొందడమే నిజమైన బ్యూటీ టిప్.



## షుగర్ పేషెంట్లు ఈ ఆకులు తింటే ఆరోగ్యానికి ఎంత మంచిదో..

మధుమేహం సమస్యను నియంత్రించడానికి సహజ మార్గాలు వెతికే వారి కోసం కరివేపాకు ఒక అద్భుతమైన పరిష్కారం. ప్రతి రోజు ఖాళీ కడుపుతో కొన్ని కరివేపాకలు నమలడం వల్ల బ్లడ్ షుగర్‌ను సమతుల్యం చేయడమే కాకుండా శరీరానికి పలు రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. మధుమేహాన్ని నియంత్రించేందుకు మందులతో పాటు సహజ మార్గాల్లో కూడా జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. అలాంటి సహజ మార్గాల్లో కరివేపాకు ఒక శ్రేష్ఠమైన ఔషధ గుణాలు కలిగిన ఆకుగా పేర్కొనవచ్చు. ఉదయం ఖాళీ కడుపుతో కొన్ని కరివేపాకులను నమలడం వల్ల శరీరానికి సహజ శక్తి లభించడమే కాకుండా మధుమేహ నియంత్రణలో కూడా సహాయపడుతుంది. ఇది శరీరంలో చక్కెర శాతం నియంత్రణలో ఉండేలా చేయడంలో దోహదపడుతుంది. కరివేపాకులో ఆల్కలాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్ వంటి పదార్థాలు సహజంగా లభిస్తాయి. ఇవి రక్తంలో గ్లూకోజ్ స్థాయిని తగ్గించడంలో సహాయపడుతాయి. ఇన్సులిన్ ప్రభావాన్ని మెరుగుపరచి రక్తంలోని షుగర్ స్థాయిని సమతుల్యం చేస్తాయి. ఈ ఆకులో ఉండే సమ్మేళనాలు శరీరంలోని ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తాయి. దీని వల్ల మధుమేహం వచ్చే అవకాశాలు తగ్గుతాయి. మధుమేహంతో బాధపడేవారిలో గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కరివేపాకులో ఉండే సహజ రసాయనాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో తోడ్పడతాయి. దీని ద్వారా గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. మధుమేహంతో పాటు అధిక బరువు కూడా ఆరోగ్యానికి హానికరం. కరివేపాకును ఖాళీ కడుపుతో నమలడం వల్ల మెటబాలిజం మెరుగై శరీర బరువు నియంత్రణలో ఉంటుంది. ఇది బరువు తగ్గాలనుకునే వారికి సహజ పరిష్కారంగా ఉపయోగపడుతుంది. దినచర్యలో కరివేపాకును తరచుగా వాడడం ద్వారా శరీరానికి ఆరోగ్యకరమైన ఫలితాలు దక్కుతాయి. కేవలం ఆరోగ్య ప్రయోజనాల కోసమే కాకుండా దీనిని వంటల్లో తరచూ చేర్చడం వల్ల కూడా దీని గుణాలు లభిస్తాయి. మధుమేహం ఒక దీర్ఘకాలిక సమస్య అయినా తగిన జాగ్రత్తలు తీసుకుంటే దాన్ని నియంత్రించవచ్చు. కరివేపాకును ప్రతి రోజు ఉదయాన్నే ఖాళీ కడుపుతో తీసుకుంటే రక్తంలో షుగర్ స్థాయి సమతుల్యం అవుతుంది. ఇది బరువు తగ్గడంలోనూ,

గుండె ఆరోగ్యం మెరుగుపడడంలోనూ దోహదపడుతుంది. కాబట్టి దీన్ని మీ ఆరోగ్య దినచర్యలో తప్పక చేర్చండి.

## చర్మ ఆరోగ్యానికి

### మేలు చేసే సూపర్ ఫుడ్స్..

చర్మం మెరిసిపోవాలంటే కేవలం బయట ప్యాక్‌లు, క్రీములు మాత్రమే కాకుండా లోపలి నుంచి పోషకాలు అందించడమూ అవసరం. కొల్లాజెన్ అనే ప్రొటీన్ చర్మ ఆరోగ్యానికి కీలకం. సహజంగా ఈ కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచే పండ్లు, ఆకుకూరలు, గింజలు, బ్రోత్ వంటి ఆహారాలను తీసుకుంటే చర్మం ఆరోగ్యంగా మెరుస్తుంది. ప్రతి ఒక్కరి కోరిక మెరిసే, ఆరోగ్యవంతమైన చర్మాన్ని కలిగి ఉండటమే. అయితే శరీరం లోపాల నుంచి ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే చర్మం బయట మెరుస్తుంది. కేవలం క్రీములు, మాస్కులు మాత్రమే కాకుండా చర్మానికి అవసరమైన పోషకాలను అందించాలంటే మనం తీసుకునే ఆహారం చాలా కీలకమైనది. ముఖ్యంగా కొల్లాజెన్ అనే ప్రోటీన్ చర్మాన్ని లావుగా, మృదువుగా, ముడతలు లేకుండా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. కొల్లాజన్ ఉత్పత్తిని సహజంగా పెంచే ఆహారాలను తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం మెరుగవుతుంది. అలాంటి టాప్ 10 ఆహార పదార్థాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

నిమ్మ, ఆరెంజ్, ముసంబి వంటి పండ్లలో విటమిన్-సి అధికంగా ఉంటుంది. ఈ విటమిన్ శరీరంలో కొల్లాజన్ తయారీలో సహాయపడుతుంది. దీనివల్ల చర్మానికి అవసరమైన పోషకాలు అందుతాయి, ముడతలు తగ్గుతాయి, కొత్త కణాల ఉత్పత్తి వేగవంతమవుతుంది. స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, రాస్బెర్రీ వంటి పండ్లు యాంటీఆక్సిడెంట్లకు మూలాలు. ఇవి చర్మాన్ని కాలుష్యం, వాతావరణ ప్రభావాల నుంచి కాపాడి ప్రకాశవంతంగా ఉంచుతాయి. ఈ పండ్లలో ఉన్న విటమిన్-సి కూడా కొల్లాజెన్ స్థాయిని పెంచుతుంది. పాలకూర, తోటకూర, మునగాకు కూరలు లాంటి ఆకుకూరల్లో విటమిన్-ఎ, సి, కేల్షియం వంటి పోషకాలతో పాటు యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మ కణాల పునరుత్పత్తిని ప్రోత్సహిస్తాయి. ముడతలు, పొడి చర్మం సమస్యలను తగ్గిస్తాయి. చికెన్ లేదా మటన్ ఎముకలతో తయారయ్యే బ్రోత్‌లో సహజ కొల్లాజన్ ప్రొటీన్ ప్రాచుర్యం ఉంటుంది. ఇది తక్కువ సమయంలో శరీరంలో కొల్లాజెన్ స్థాయిని పెంచే సహజ మార్గం. చర్మం రఫ్‌నెస్‌ను తగ్గించి సాఫ్ట్‌గా మారుస్తుంది. విటమిన్-ఇ, ఒమెగా ఫ్యాట్స్ అధికంగా ఉండే అవకాడో చర్మానికి తేమనిస్తుంది. చర్మాన్ని బయట నుంచి గ్లో చేసేలా చేస్తుంది. ఇందులోని విటమిన్-సి కొల్లాజెన్ తయారీలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇవన్నీ ఆరోగ్యకరమైన కొవ్వులతో పాటు జింక్‌ను కూడా అందిస్తాయి. జింక్ శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి అవసరం. ఇవి చర్మానికి బలం కలిగించి, సున్నితమైన నిగారింపు ఇవ్వగలవు. కాప్సికమ్‌లో విటమిన్-సి సమృద్ధిగా ఉండటం వల్ల ఇది కూడా కొల్లాజన్ నిర్మాణానికి తోడ్పడుతుంది. చర్మ కణాలను పునరుత్పత్తి చేస్తుంది. నిగారింపు పెరగడంతో పాటు, చర్మం మృదువుగా మారుతుంది. టమాటాలో లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంట్ అధికంగా ఉంటుంది. ఇది చర్మాన్ని వాతావరణ ప్రభావాల నుండి రక్షించడంతో పాటు కొల్లాజెన్ స్థాయిని మెరుగుపరుస్తుంది. చర్మం ప్రకాశవంతంగా కనిపిస్తుంది. గుడ్డు తెల్ల భాగంలో ప్రోటీన్లు, అమైనో యాసిడ్లు ఉంటాయి.

ఇవి శరీరంలో కొల్లాజెన్ తయారీకి అవసరం. ఇది చర్మానికి పటుత్వాన్ని ఇస్తుంది, కాంతివంతంగా మారుస్తుంది. పెసలు, మినపప్పు లాంటి మొలకలు విటమిన్ సి, ఫోలేట్, ప్రోటీన్లు అధికంగా కలిగి ఉంటాయి. ఇవి చర్మాన్ని లోపలి నుంచి శక్తివంతంగా మార్చి, ప్రకాశవంతంగా ఉంచుతాయి.

## బాదం ఆరోగ్యానికి మేలు..

### వీటితో కలిపి తింటే విషంతో సమానం

బాదంపప్పులను ఆరోగ్యానికి సూపర్ ఫుడ్ గా పరిగణిస్తారు. బాదంపప్పులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శక్తిని పెంచడంలో , వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అయితే బాదంపప్పుతో తినేటప్పుడు కొన్ని విషయాలను నివారించాలి. ముఖ్యంగా బాదం పప్పు తిన్న తర్వాత కొన్ని రకాల ఆహరాన్ని తినొద్దని నిపుణులు చెబుతున్నారు. బాదం పప్పులో ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్ E, మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల వాటిని సూపర్ ఫుడ్ గా పరిగణిస్తారు. రోజూ బాదం తినడం వల్ల తెలివికి పదును పెట్టడమే కాకుండా, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. అదే సమయంలో రోజూ బాదం తింటే రోగనిరోధక శక్తి కూడా బలపడుతుంది. అయితే కొన్ని రకాల బాదంపప్పుతో కలిపి తింటే శరీరానికి ప్రయోజనం చేకూర్చకపోవచ్చు పైగా ఆరోగ్యానికి హానికలిగించవచ్చు కూడా.. బాదంతో కలిపి తింటే హాని కలిగించే కొన్ని పదార్థాలున్నాయని డైటీషియన్ మోహిని డోంగ్రే అంటున్నారు. బాదంపప్పులో శరీరానికి మేలు చేసే సహజ కొవ్వులు, పోషకాలు ఉంటాయి. మీరు చిప్స్, నమ్కీన్ లేదా వేయించిన వస్తువులు వంటి ఉప్పు స్నాక్స్ తో బాదం తింటే ఈ కలయిక ఆరోగ్యానికి హానికరం. అధిక ఉప్పు రక్తపోటును పెంచుతుంది. బాదం ఇచ్చే పోషక ప్రయోజనాలను తగ్గిస్తుంది. బాదంపప్పులో మెగ్నీషియం, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. కాఫీ లేదా ఎనర్జీ డ్రింక్స్ లో ఉండే కెఫిన్ నాడీ వ్యవస్థను ప్రేరేపిస్తుంది. మీరు బాదంపప్పుతో ఎక్కువ కెఫిన్ తీసుకున్నప్పుడు.. అది నిద్రకు ఆటంకాలు, చిరాకు, హృదయ స్పందన రేటులో అసమతుల్యతకు




కారణమవుతుంది. ముఖ్యంగా రాత్రి సమయంలో బాదం, కెఫిన్ వస్తువుల కలయికను నివారించాలి. బాదం ఒక ఆరోగ్యకరమైన చిరుతిండి. అయితే మీరు దానిని స్వీట్లు, చాక్లెట్లు లేదా చక్కెర పదార్థాలతో కలిపి తింటే.. అది రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా పెంచుతుంది. ఇది డయాబెటిస్ ఉన్న రోగులకు ప్రమాదకరం కావచ్చు. నిమ్మ, నారింజ, ద్రాక్ష వంటి పుల్లని పండ్లతో బాదం తింటే, అది అజీర్ణానికి కారణమవుతుంది. సిట్రస్ పండ్లలో సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. బాదంపప్పులో ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఈ కలయిక ఉబ్బరం, కడుపు నొప్పి , అజీర్ణం వంటి సమస్యలను కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో బాదం తినడానికి ముందు లేదా తరువాత పుల్లని పండ్లకు దూరంగా ఉండండి.

# సినిమా

## 20 ఏళ్లు అయినా అదే అందం..!

మిల్కీ బ్యూటీ తమన్నా టాలీవుడ్ లో శ్రీ సినిమాతో ఎంట్రీ ఇచ్చి దాదాపుగా 20 ఏళ్లు అవుతుంది. ఇప్పటి వరకు ఆమె అందం ఏమాత్రం తగ్గలేదు అంటూ తాజా ఫోటోలను చూస్తే అర్థం అవుతుంది. మొదటి సినిమా తో పోల్చితే ఇప్పుడు అంతకు మించి అందంగా ఉంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. సోషల్ మీడియాలో రెగ్యులర్ గా ఈ అమ్మడు అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా ఎక్కువగా పాపులారిటీని సొంతం చేసుకుంది. సోషల్ మీడియాలో ఈమె అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా ఎక్కువ సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటూ దూసుకు పోతుంది అంటూ కామెంట్స్ చేస్తున్న వారు చాలా మంది ఉన్నారు. బాహుబలి తర్వాత తమన్నా పనైపోయిందని అనుకుంటున్న సమయంలో ఎప్పటికప్పుడు తన క్రేజ్ ను, తన స్టార్‌డంను నిరూపించుకుంటూ వరుసగా సినిమాల్లో నటిస్తూ వస్తుంది. తాజాగా ఈ అమ్మడు స్త్రీ 2, వేద సినిమాల్లో నటించడం ద్వారా మరింత పాపులారిటీని సొంతం చేసుకుంది. ఆ రెండు సినిమాల్లోనూ స్పెషల్ అప్పియరెన్స్ అయినప్పటికీ ఆ సినిమాల క్రెడిట్ ఈమె స్థాయిని మరింతగా పెంచాయి అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు చూసి చాలా మంది ఫ్యాన్స్ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి 20 ఏళ్లు కావస్తోంది, నాలుగు పదుల వయసుకు చేరువ అయినా ఇంతటి అందం ఏంట్రా బాబు అంటూ ప్రతి ఒక్కరూ షాక్ అవుతున్నారు. స్టార్ హీరోలకు ఇప్పటికీ సరి జోడీ అన్నట్లుగా అందంగా ఉన్న తమన్నా ను స్టార్ హీరోలు ఎక్కువగా పరిగణలోకి తీసుకోకున్నా ఎప్పుడు బిజీగానే ఉంటుంది. ఈ మధ్య కాలంలో ఈమె తెలుగు లో కంటే ఎక్కువ ఇతర భాషల్లో కనిపిస్తూ ఉంది. హీరోయిన్ గానే కాకుండా ఇతర ముఖ్య పాత్రల్లో, ఐటెం సాంగ్స్ లో నటించడం ద్వారా ఈ అమ్మడు రెగ్యులర్ గా వైరల్ అవుతూనే ఉంది. ఇప్పుడు అందమైన ఫోటోలతో వైరల్ అవుతోంది. మిల్కీ బ్యూటీ తమన్నా మెరుపుల డ్రెస్ లో మెరుపులు మెరిపిస్తోంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. క్లీ వేజ్ షో తో అదరగొట్టిన ఈ అమ్మడు పాతికేళ్ల పడుచు అమ్మాయి మాదిరిగా ఉంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. నెట్టింట ఈ అమ్మడు షేర్ చేస్తున్న ఫోటోలు, వీడియోలు మరోసారి ఆమె స్థాయిని పెంచాయి అనడంలో సందేహం లేదు. టాలీవుడ్ లో సుదీర్ఘ ఇన్నింగ్స్ తో సినిమాలు చేసిన హీరోయిన్స్ చాలా తక్కువ మంది ఉన్నారు. వారిలో మిల్కీ బ్యూటీ తమన్నా ఒకరు. ప్రస్తుతం టాలీవుడ్ లో పెద్ద సినిమాలు చేయడం లేదు, కానీ భవిష్యత్తులో వరుసగా సినిమాలు చేస్తుందనే నమ్మకం ను వ్యక్తం చేస్తున్నారు ఆమె ఫ్యాన్స్. మరి ఫ్యాన్స్ కోరుకున్నట్లుగా తమన్నా మళ్లీ బిజీ అయ్యేనా చూడాలి.






## నాని 'ప్యారడైజ్'.. మామూలు కౌంటర్ ఇవ్వలేదుగా..




టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని.. వరుస సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. అందులో ఒకటి ప్యారడైజ్. దసరాతో మంచి హిట్ ను నానికి అందించిన శ్రీకాంత్ ఓదెల.. ప్యారడైజ్ కు దర్శకత్వం వహిస్తున్నారు. సికింద్రాబాద్ బ్యాక్ డ్రాప్ తో తెరకెక్కుతున్న ఆ సినిమాను పాన్ ఇండియా లెవెల్ లో సుధాకర్ చెరుకూరి గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమా నుంచి మేకర్స్ రిలీజ్ చేసిన రా స్టేట్ మెంట్ (వీడియో) వేరే లెవెల్ రెస్పాన్స్ అందుకుంది. యూట్యూబ్ లో అత్యధిక వ్యూస్ సాధించి రికార్డు సృష్టించింది. సినిమాపై అంచనాలు పెంచేసింది. తిరుగుబాటు, నాయకత్వంతో పాటు తల్లీ కొడుకుల అనుబంధం నేపథ్యంలో మూవీ తెరకెక్కిస్తున్నట్లు క్లారిటీ ఇచ్చేసింది. ముఖ్యంగా నానిని రెండు జళ్లతో చూపించిన తీరు ఆకర్షణగా నిలిచింది. నేచురల్ స్టార్ రా రస్టిక్ లుక్ అదిరిపోయింది. అయితే తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ, బెంగాలీ భాషలతో పాటు ఇంగ్లిష్, స్పానిష్ లాంటి విదేశీ భాషల్లో వచ్చే ఏడాది మార్చి 26న సినిమా విడుదల కానుంది. ఆ విషయాన్ని మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. కానీ కొద్ది రోజులుగా సినిమాపై సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. స్క్రిప్ట్ విషయంలో నాని ఆసక్తిగా లేరని, బడ్జెట్ కూడా ఎక్కువ కావడం వల్ల ప్రాజెక్ట్ ఆగిపోయిందంటూ వార్తలు వచ్చాయి. దీంతో మూవీ టీమ్ రెస్పాండ్ అయింది. కాస్త ఘాటుగానే స్పందించింది. రూమర్స్ క్రియేట్ చేసే వారిని జోకర్స్ తో పోల్చింది. ది ప్యారడైజ్ మూవీ వర్క్స్ అనుకున్న విధంగా జరుగుతున్నాయని మూవీ టీమ్ చెప్పింది. ఎంత గొప్పగా మూవీ రెడీ అవుతుందో త్వరలో చూద్దురు.. అప్పటి వరకు రూమర్స్ క్రియేట్ చేస్తూ బతకండని ఎద్దేవా చేసింది. గజరాజు నడుస్తుంటే గజ్జి కుక్కలు అరుస్తుంటాయి కదా! అంటూ సామెతను గుర్తు చేసింది. సినిమాపై అభిమానులు చూపిస్తున్న ప్రేమను గమనిస్తున్నామని చెప్పింది. అదే సమయంలో రూమర్స్ క్రియేట్ చేసేవారిని కూడా అబ్జర్వ్ చేస్తున్నామని, వాటితో ఒక శక్తిగా ఎదుగుతామని తెలిపింది. టాలీవుడ్ గర్వించే సినిమాగా ప్యారడైజ్ ఉంటుందని చెప్పింది. తప్పుడు వార్తలు ప్రచారం చేసే వారంతా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు పేర్కొంది. మంచి అవుట్ పుట్ తో వస్తామని, తామంతా మూవీ కోసం అంతా కష్టపడుతున్నట్లు వెల్లడించింది. ప్రేక్షకులను కొత్త వరల్డ్ లోకి తీసుకెళ్తామని హామీ ఇచ్చింది. మరి ప్యారడైజ్ ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

## అప్పుడే 29 ఏళ్లా? అసలు నమ్మబుద్ధి కావడం లేదు!



హీరోయిన్ రష్మిక మందన్నా చలనచిత్ర పరిశ్రమలో బిజీ హీరోయిన్‌గా మారిపోయింది. యానిమల్, పుష్ప 2: ద రూల్, ఛావా.. ఇలా వరుస బ్లాక్‌బస్టర్స్ అందుకుని బాక్సాఫీస్ క్వీన్‌గానూ మారింది. అయితే రంజాన్ పండక్కి రిలీజైన హిందీ సినిమా సికందర్ మాత్రం అంచనాలను అందుకోలేకపోయింది.

### నా విషయంలో నిజం కాదు

అయితేనేం.. ఈ బ్యూటీ చేతిలో ప్రస్తుతం మూడు సినిమాలున్నాయి. ఎంత బిజీగా ఉన్నా సరే సోషల్ మీడియా ద్వారా అభిమానులతో నిత్యం టచ్‌లో ఉంటుంది. మరో మూడు రోజుల్లో రష్మిక మందన్నా బర్త్‌డే (ఏప్రిల్ 4). ఈ సందర్భంగా ఆమె ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఓ పోస్ట్ పెట్టింది. 'ఇది నా బర్త్‌డే మంత్.. చాలా ఎగ్జయిట్‌గా ఉన్నాను. వయసు పెరిగే కొద్దీ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలన్న ఆసక్తి సన్నగిల్లుతుందని విన్నాను.

### నమ్మబుద్ధి కావట్లే

కానీ నా విషయంలో మాత్రం అది నిజం కాదు. ఏ యేటికాయేడు నా బర్త్‌డే జరుపుకునేందుకు మరింత సంతోషంగా, ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను. అప్పుడే నాకు 29 ఏళ్లు వచ్చేస్తున్నాయంటే నమ్మబుద్ధి కావడం లేదు. గడిచిన ఏడాదిలో సంతోషంగా, ఆరోగ్యంగా ఉన్నాను. అందుకోసమైనా ఈ బర్త్‌డే సెలబ్రేట్ చేసుకోవాల్సిందే!' అని రాసుకొచ్చింది.

## పూల్ సైడ్ నటాషా ఒంపుల్ సొంపుల్



పూల్ సైడ్ పార్టీల్లో చెలరేగిపోవడం నటాషా స్టాంకోవిక్ కి కొత్తేమీ కాదు. హార్థిక్ పాండ్యాతో ప్రేమాయణానికి ముందు ఈ బ్యూటీ హిందీ చిత్రసీమ, బుల్లితెర అనుబంధంతో అప్పట్లోనే రెచ్చిపోయేది. ఇక పెళ్లి తర్వాత నటాషా స్టాంకోవిక్ కొంత ప్రయివేట్ లైఫ్ ని స్థబ్దుగా గడిపేసింది కానీ, ఇప్పుడు మరోసారి తిరిగి చెలరేగిపోతోందని తాజాగా విడుదలైన సోషల్ మీడియా ఫోటోలు వీడియోలు చెబుతున్నాయి. తాజాగా పూల్ సైడ్ ట్రీట్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోలు అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. హార్థిక్ పాండ్యా నుంచి విడిపోయిన తర్వాత నటాషా పూర్తిగా క్రైసిస్ లో పడిందన్న వాదనకు ఇది చెక్ పెడుతోంది. నటాషా ఫుల్ స్వింగ్ లో ఉంది. పూర్తిగా చిల్లింగ్ గా కనిపించింది. ఒంటరిగా ఉన్నా కానీ, తన ప్రయివేట్ లైఫ్ ని నచ్చినట్టు ఎంజాయ్ చేస్తోంది. ప్రస్తుతం నటాషా పూల్ సైడ్ ట్రీట్ కి సంబంధించిన ప్రత్యేక ఫోటోలను యువతరం అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. నటాషా ఒంపు సొంపుల విందు కళ్ల ముందు సాక్ష్యాత్కరించగా, దీనిపై అభిమానుల నుంచి ఘాటైన కామెంట్లు వచ్చి పడుతున్నాయ్. నటాషా టూ హాట్ గా ఉందంటూ పలువురు కామెంట్ చేస్తున్నారు. క్రికెటర్ హార్థిక్ పాండ్యా నుంచి విడిపోయిన నటాషా, ఇటీవలే వారి కుమారుడు అగస్త్యను హార్థిక్ చెంత విడిచి వెళ్లిన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి బీచ్ సైడ్ వెకేషన్ ని నటాషా ఒక రేంజులో ఎంజాయ్ చేస్తోంది.

## టూపీస్ లో సింగ్ బ్యూటీ రంజు రంజుగా!



సామాజిక మాధ్యమాల వెల్లువలో పరిచయం లేని భామలు కూడా ఊహించని రీతిలో పాపులర్ అవుతు న్నారు. పరిశ్రమలో పాక్షికంగా కెరీర్ ని సాగించే భామలు తమని ఇన స్టా..ట్విటర్ లో ప్రచారం చేసుకుం టూ కొత్త అవకాశాలు అందుకుంటున్నారు. ఇండస్ట్రీతో ఆమాత్రం పరిచయమున్న భామలైతే అదనపు పాపులారిటీ కోసం సామాజిక మాధ్యమాల్ని ఆశ్రయిస్తున్నారు. వెడెక్కించే హాట్ ఫోటో షూట్లను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసి యువతరంలో హాట్ టాపిక్ అవుతున్నారు. ఈ క్రమంలోనే ఎందరో టాప్ మోడల్స్ హీరోయిన్లుగా ప్రమోట్ అయ్యారు. తాజాగా హాట్ మోడల్ గా పేరు గాంచిన టీవీ నటి..సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్స ర్ రుహి సింగ్ మరో ఫోటోతో వేడెక్కించే పని పెట్టుకుంది. హీటెక్కించే టూపీస్ ఫోటోని స్పా స్పేస్ నుంచి ఇన్ స్టాగ్రమ్ లో కి వదిలిందిలా. డార్క్ కలర్ టూపీస్ లో ఇలా పాలరాతి అందంపై పరిమళించింది. తలను నేలపై పెట్టి, వెన్ను పూసను పైకి లేపింది. కాళ్లను సగం మడత పెట్టింది. తల వెనుక వైపుగా చేతులు చాచుకుంది. రెండు కళ్లు మూసి అలా కాసేపు భూలోకం వదిలి మరో లోకానికి వెళ్లిపోయింది. ఇందులో అమ్మడు స్కిన్ షోని హైలైట్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. రుహి ఫాలోవర్స్ అమ్మడి అందాలు తనివి తీరా ఆస్వాదిస్తున్నారు. రుహిసింగ్ ఇప్పటికే అడపాదడపా వెబ్ సిరీస్ లు చేసింది. కానీ అవేవి అమ్మడని పెద్దగా హైలైట్ చేయలేదు. సరైన హాట్ సిరీస్ ఒకటి పడితే! రుహి సత్తా చాటుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అలాగే మ్యూజిక్ వీడియోల్లోనూ మెరుస్తోంది. ఈ ఏడాది %–%సోషల్ కరెన్సీ%–% అనే రియాలిటీ షోలో కంటెస్టెంట్ గా సందడి చేసింది.



# పాత కార్లపై జీఎస్టీ..

## తరుగుదల అనంతర నికర విలువ కంటే అధిక ధరకు విక్రయిస్తేనే..



న్యూఢిల్లీ: పాత లేదా వాడిన కార్లను విక్రయించే సందర్భంలో ఆర్జించిన లాభంపైనే జీఎసటీ వర్తిస్తుం దని పన్ను నిపుణులు చెబుతున్నారు. అంటే, వాహన ధరలో తరుగుదల సర్దుబాటు అనంతర నికర విలువ కంటే అధిక మొత్తానికి విక్రయించగా ఆర్జించిన లాభంపై జీఎసటీ చెల్లించాల్సి ఉంటుంది. పాత లేదా వాడిన వాహనాల (ఎలక్ట్రిక్ వెహికిల్స్ సహా) విక్రయాలపై ఇకపై ఏకరీతిగా 18 శాతం జీఎసటీ విధించాలని గత శనివారం సమావేశమైన జీఎసటీ మండలి నిర్ణయించింది. ఆదాయం పన్ను చట్టం 1961లో సెక్షన్ 32 కింద తరుగుదలను క్లెయిమ్ చేసుకున్న రిజిస్టర్డ్ వ్యక్తులు లేదా విక్రేతలకు మాత్రమే ఇది వర్తిస్తుంది. ఒకవేళ ఒక వ్యక్తి మరో వ్యక్తికి పాత కారును విక్రయించిన సందర్భంలో మాత్రం జీఎసటీ వర్తించదు. కొన్ని ఉదాహరణలను పరిశీలిద్దాం..రిజిస్టర్డ్ వ్యక్తి లేదా విక్రేత ఎవరికైనా తన వాహనాన్ని రూ.15 లక్షలకు విక్రయించాడని అనుకుందాం. ఆ వాహనం అసలు ఖరీదు రూ.20 లక్షలు. కాగా, ఇప్పటికే కారుపై రూ.8 లక్షల తరుగుదలను క్లెయిమ్ చేశాడనుకుంటే, నికర విలువ రూ.12 లక్షలు అవుతుంది. ఈ సందర్భంలో వాహన విక్రయ ధర (రూ.15 లక్షలు), తరుగుదల అనంతరం నికర విలువ (రూ.12 లక్షలు) మధ్య వ్యత్యాసం రూ.3 లక్షలపై 18 శాతం జీఎసటీ చెల్లించాల్సి ఉంటుంది.రిజిస్టర్డ్ వ్యక్తి లేదా విక్రేత రూ.20 లక్షల కారుపై ఇప్పటికే రూ.8 లక్షల తరుగుదల క్లెయిమ్ చేసుకోగా రూ.12 లక్షల నికర విలువ చేసే కారును రూ.10 లక్షలకే విక్రయించాడనుకుంటే, ఈ సందర్భంలో నికర విలువ కంటే విక్రయ ధర తక్కువగా ఉంది కాబట్టి ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు.

# గుడ్ న్యూస్.. నేటి బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే..

ఈ ఏడాది నవంబర్ నెలలో తులం రూ.84 వేలుగా ఆల్ టైమ్ రికార్డ్ నెలకొల్పిన పసిడి ధరలు కొన్ని రోజులుగా తగ్గుతూ వస్తున్నాయి. 25 డిసెంబర్ 2024న 22 క్యారెట్ల పసిడి ధర రూ.70,890 కాగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 77,340 గా ఉంది. అయితే ధరలు తగ్గేందుకు అనేక కారణాలు కనిపిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ ధర పుంజుకుంది. ప్రస్తుతం డాలర్ రూ.85 వద్ద ట్రేడ్ అవుతోంది. దీంతో అమెరికా జారీ చేసే ట్రెజరీ బాండ్ల వ్యాల్యూ పెరిగింది. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లు బాండ్ మార్కెట్ వైపు మొగ్గుచూపడంతో బంగారం ధరలు క్రమంగా తగ్గుతున్నాయి. మరోవైపు అమెరికా నూతన అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో అంతర్జాతీయంగా గోల్డ్ మార్కెట్ పడిపోతూ వస్తోంది. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత రక్షణాత్మకమైన నూతన ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ఇది కూడా బంగారం ధరలు పడిపోయేందుకు తోడైంది.

దేశవ్యాప్తంగా బంగారం, వెండి ధరలు ఇవే..

హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో నేడు 22 క్యారెట్ల తులం బంగారం ధర గ్రాముకు రూ.10 తగ్గి రూ.70,890 ఉండగా, 24 క్యారెట్ల ధర గ్రాముకు రూ.10 తగ్గి రూ. 77,340 గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 71,040 ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.77,490 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.70,890 ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.77,340 గా ఉంది. కోల్‌కతాలో 10 గ్రాముల పసిడి ధర రూ. 70,890 ఉండగా, 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ.77,340 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.70,890 ఉండగా, 24 క్యారెట్ల తులం పసిడి ధర రూ. 77,340 గా ఉంది.కాగా, దేశవ్యాప్తంగా వెండి ధరలు సైతం కొన్ని రోజులుగా తగ్గుతూ వస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో నిన్నటి ధరతో పోలిస్తే కిలోకు రూ.100 తగ్గి రూ.98,800 వద్ద వెండి ట్రేడ్ అవుతోంది. ఢిల్లీలో కిలో వెండి రూ.98,800 ఉండగా, చెన్నైలో రూ.98,800, కోల్‌కతాలో రూ.91,300 గా ఉంది. అలాగే ఆర్థిక రాజధాని ముంబైలో రూ.91,300 వద్ద కొనసాగుతోంది.

# ఫ్లాట్‌గా ముగిసిన దేశీయ సూచీలు.. ఈ రోజు టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..

గతవారం భారీ నష్టాలకు సోమవారం బ్రేకులు వేసి లాభాల బాట పట్టిన దేశీయ సూచీలు మంగళవారం తీవ్ర ఒడిదుడుకులకు లోనయ్యాయి. లాభనష్టాలతో దోబూచులాడాయి. ఆటో, ఎఫ్ఎమ్‌సీజీ రంగాలు రాణించినప్పటికీ, మెటల్ స్టాక్స్ నష్టాల్లో ఉండడంతో సెన్సెక్స్ ఒడిదుడుకులు ఎదుర్కొంది. చివరకు ఫ్లాట్‌గా ముగిసింది. నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే లాభాలను ఆర్జించింది. సోమవారం ముగింపు (78, 540)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 150 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ కొద్దిసేపటికే నష్టాల్లోకి జారుకుంది. 150 పాయంట్లకు పైగా నష్టపోయి 78, 397 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరుకుంది. ఆ తర్వాత లాభాల్లోకి వచ్చి ఒక దశలో 300 పాయింట్లకు పైగా లాభపడి 78, 877 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు మొదలవడంతో కాస్త ఒడిదుడుకులకు లోనైంది. చివరకు 67 పాయింట్ల స్వల్ప నష్టంతో 78, 472 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 15 పాయింట్ల లాభంతో రోజును ప్రారంభించింది. చివరకు 25 పాయింట్ల నష్టంతో 23, 727 వద్ద రోజును ముగించింది.సెన్సెక్స్‌లో ఆర్బీఎల్ బ్యాంక్, బయోకాన్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, హిందుస్తాన్ కాపర్, టాటా కెమికల్స్ షేర్లు లాభాలు అందుకున్నాయి. పీబీ ఫిన్‌టెక్, మాక్రోటెక్ డెవలపర్స్, సైమన్స్, దాల్మియా భారత్ షేర్లు నష్టాలు మూటగట్టుకున్నాయి. మిడ్ క్యాప్ ఇండెక్స్ 35 పాయింట్లు కోల్పోయింది. బ్యాంక్ నిఫ్టీ 84 పాయింట్లు నష్టపోయింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 85.20గా ఉంది.

## ఇన్సూరెన్స్.. క్లెయిమ్ తిరస్కరణ తక్కువగా ఉన్న కంపెనీ ఇదే!

అత్యవసర సందర్భాల్లో ఆర్థిక ఆలంబన కోసం అనేక మంది ఇన్సూరెన్స్ తీసుకుంటారు. చేతిలో సొమ్ము ఖర్చు కాకూడదని జాగ్రత్త పడతారు. ఈ క్రమంలో ఇన్సూరెన్స్ సంస్థ తమను అత్యవసర సందర్భాల్లో ఆదుకుంటుందన్న నమ్మకంతో ప్రీమియంలు కడుతుంటారు. కానీ, పాలసీకొనుగోలుదారులు చేసే ప్రతి క్లెయిమ్‌ను ఇన్సూరెన్స్ సంస్థలు అంగీకరించవు. ఈ నేపథ్యంలో దేశంలోని వివిధ కంపెనీల క్లెయిమ్‌ల తిరస్కరణ శాతాలను వివరిస్తూ ఇన్సూరెన్స్ బ్రోకర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఐబీఏఐ) తాజాగా ఓ నివేదిక విడుదల చేసింది ఈ నివేదిక ప్రకారం, క్లెయిమ్ టూ సెటిల్మెంట్ రేషియో (మొత్తం క్లెయిమ్స్‌లో ఎన్నింటికి సంస్థ డబ్బులు చెల్లించిందనే నిష్పత్తి) 2022-23 ఆర్థిక సంవత్సరంలో 86 శాతంగా ఉంది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఒక శాతం తగ్గింది. ఇక జనరల్ ఇన్సూరెన్స్ కేటగిరీలో మొత్తం కేసుల్లో క్లెయిమ్ తిరస్కరణ రేటు 6 శాతం పెరిగింది. మోటార్, హెల్త్, ఫైర్, మెరీన్ కార్గో ఇన్సూరెన్సులు జనరల్ ఇన్సూరెన్స్ కేటగిరీలోకి వస్తాయన్న విషయం తెలిసిందే. ప్రభుత్వ ఇన్సూరెన్స్ సంస్థ న్యూ ఇండియా ఎసూరెన్స్‌లో క్లెయిమ్ తిరస్కరణ శాతం అత్యంత తక్కువగా కేవలం 0.2 శాతం ఉన్నట్టు ఈ నివేదిక వెల్లడించింది. తిరస్కరణ రేటు తక్కువగా ఉన్న భారీ ప్రైవేటు ఇన్సూరెన్స్ సంస్థల్లో హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో, ఫ్యూచర్ జనరాలీ, ఆదిత్య బిర్లా హెల్త్ ఇన్సూరెన్స్, శ్రీరామ్ వంటివి ముందంజలో ఉన్నాయి.

ఏపీ, తెలంగాణ ఎంఎస్ఎంఈలపై దృష్టి

ఇన్సూరెన్స్ కంపెనీలు తమ క్లెయిమ్ సెటిల్మెంట్లు, తిరస్కరణల సమాచారాన్ని అధికారిక వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచాలని ఐఆర్‌డీఏ నిబంధన విధించింది. ఈ సమాచారం ఆధారంగా ఐబీఏఐ తాజా నివేదిక విడుదల చేసింది. పాలసీ హోల్డర్స్ హ్యాండ్‌బుక్ పేరిట విడుదల చేసిన ఈ నివేదికలో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలను నాలుగు రకాలుగా వర్గీకరించారు. ప్రభుత్వ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థలు, భారీ ప్రైవేటు రంగ సంస్థలు, ఇతర ప్రైవేటు జనరల్ ఇన్సూరెన్స్ సంస్థలు, ప్రత్యేక హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థలుగా వర్గీకరణ చేసి వివరాలను పొందుపరిచారు. అయితే, హెల్త్ ఇన్సూరెన్స్ కేటగిరీలో కూడా క్లెయిమ్ సెటిల్మెంట్ రేషియో (95%) అత్యధికంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థగా న్యూ ఇండియా అసూరెన్స్ నిలిచింది. ఇక స్టాండ్ అలోన్ హెల్త్ ఇన్సూరెన్స్ కేటగిరీలో నెం.1 స్థానంలో ఉన్న ఆదిత్య బిర్లా హెల్త్ 95 శాతం సందర్భాల్లో పాలసీ దారులకు డబ్బు చెల్లించింది (సెటిల్మెంట్ రేషియో). 90 శాతం క్లెయిమ్ - సెటిల్మెంట్ రేషియోతో ఇఫ్కో, బజాజ్ అలయాన్జ్ సంస్థలు భారీ ప్రైవేటు రంగ సంస్థల కేటగిరీలో ముందు వరుసలో ఉన్నాయి.

శ్రేయాస్‌కు మహా కుంభ మేళా ప్రకటనల హక్కులు

అయితే, హెల్త్ఇన్సూరెన్స్ రంగానికి సంబంధించి గ్రూప్ (కార్పొరేట్), వ్యక్తిగత పాలసీలను కలిపి ఈ సెటిల్మెంట్ రేషియోల డాటాను లెక్కించారు. దీనిపై నిపుణులు పలు ప్రశ్నలు సంధిస్తున్నారు. కార్పొరేట్ సంస్థల్లో ఇచ్చే గ్రూప్ పాలసీల్లో సెటిల్మెంట్ రేషియో ఎప్పటి నుంచో ఎక్కువగా ఉన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. వ్యక్తిగత హెల్త్ పాలసీల వివరాలను ప్రత్యేకంగా ఎందుకు వెల్లడించట్లేదని, ఎవరి కోసం ఈ సమాచారంపై గోప్యత పాటిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.నిపుణులు చెప్పేదాని ప్రకారం, పాలసీ తీసుకునే సమయంలో తెలిసో తెలియకో తప్పుడు సమాచారం ఇవ్వడం, లేదా అసంపూర్ణ సమాచారం ఇస్తే క్లెయిమ్స్ తిరస్కరణకు గురవుతాయని చెబుతున్నారు. ఇక, ఇన్సూరెన్స్ పాలసీలపై 18 శాతం జీఎస్టీ విధించడంలో ఔచిత్యాన్నీ కొందరు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ మౌలిక వైద్య వసతులు దిగదుడుపుగా ఉన్న నేటి తరుణంలో ఈ స్థాయి జీఎస్టీ ఎందుకని ప్రశ్నిస్తున్నారు.

# స్పెషల్ 'ఉత్సవ్ ఎఫ్‌డీ' స్కీమ్‌తో 8.10 శాతం వడ్డీ.. డిసెంబర్ 31 గడువు.. రూ.5 లక్షలు జమ చేస్తే ఎంతొస్తుంది?




ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన ఐడీబీఐ బ్యాంక్ తమ కస్టమర్లకు అధిక వడ్డీ అందించేందుకు ఉత్సవ్ ఎఫ్‌డీ స్కీమ్ తీసుకొచ్చింది. ప్రత్యేక టెన్యూర్లపై గరిష్ఠ వడ్డీ రేట్లు కల్పిస్తోంది. అయితే, ఈ స్పెషల్ ఉత్సవ్ ఎఫ్‌డీ పథకాల గడువు డిసెంబర్ 31, 2024తో ముగియనుంది. 8.10 శాతం వడ్డీ కావాలనుకునే వారు ఆలోపు బుక్ చేసుకోవచ్చు. ఇందులో రూ.5 లక్షలు జమ చేస్తే ఎంతొస్తుందో తెలుసుకుందాం.మీరు మంచి వడ్డీ రేట్లు అందించే ఫిక్స్‌డ్ డిపాజిట్ల కోసం చూస్తున్నట్లయితే మీకు ఇంకో వారం రోజులే అవకాశం ఉంది. భారతీయ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఐడీబీఐ బ్యాంక్ ఉత్సవ్ ఎఫ్‌డీ పేరుతో తీసుకొచ్చిన స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్స్ గడువు డిసెంబర్ 31, 2024తో ముగుస్తున్నాయి. ఈ స్పెషల్ ఎఫ్‌డీల ద్వారా జనరల్ కస్టమర్లతో పాటు సీనియర్ సిటిజన్లకు అధిక వడ్డీ రేట్లు కల్పిస్తోంది. మరి ఆ స్కీమ్స్ గురించి ఇప్పుడే మనం తెలుసుకుందాం.

**ఐడీబీఐ బ్యాంక్ స్పెషల్ ఎఫ్‌డీ వివరాలు..**

ఐడీబీఐ బ్యాంక్ ఉత్సవ్ ఫిక్స్‌డ్ డిపాజిట్స్ వివిధ టెన్యూర్లు కలిగి ఉంటుంది. 300 రోజులు, 375 రోజులు, 444 రోజులు, 700 రోజులు మెచ్యూరిటీ కాల వ్యవధులతో వస్తున్నాయి. ఈ స్కీమ్స్‌లో ఇన్వెస్ట్ చేసేందుకు గడువు డిసెంబర్ 31, 2024తో ముగుస్తుంది.

**జనరల్ కస్టమర్లకు వడ్డీ రేట్లు ఇలా ఉన్నాయి..**
**300 రోజులకు 7.05 శాతం**
**375 రోజులకు 7.25 శాతం**
**444 రోజులకు 7.35 శాతం**
**700 రోజులకు 7.20 శాతం**

**సీనియర్ సిటిజన్లకు వడ్డీ రేట్లు ఇలా ఉన్నాయి**
**300 రోజులకు 7.55 శాతం వడ్డీ**
**375 రోజులకు 7.75 శాతం వడ్డీ**
**444 రోజులకు 7.85 శాతం వడ్డీ**
**700 రోజులకు 7.70 శాతం వడ్డీ**

**గరిష్ఠ వడ్డీ రేటుపై రూ.5 లక్షలకు ఎవరికి ఎంతొస్తుంది?**

సూపర్ సీనియర్ సిటిజన్లకు ఆయా టెన్యూర్లపై 0.15 శాతం ఎక్కువ వడ్డీ లభిస్తుంది. అంటే 555 రోజుల టెన్యూర్ పై 8.10 శాతం వడ్డీ లభిస్తోంది. జనరల్ కస్టమర్లకు 444 రోజులపై 7.35 శాతం వడ్డీ లభిస్తోంది. ఇందులో రూ.5 లక్షలు జమ చేస్తే మెచ్యూరిటీ తర్వాత చేతికి రూ. 5,44,500 వరకు వస్తాయి. అలాగే సూపర్ సీనియర్లకు అయితే 555 రోజులపై 8.10 శాతం వడ్డీ లభిస్తోంది. ఇందులో రూ.5 లక్షలు జమ చేస్తే మెచ్యూరిటీ తర్వాత చేతికి రూ. 5,61,800 వస్తాయి.

# హెచ్‌డీఎఫ్‌సీ స్కీమ్.. రూ. 10 వేల సిప్‌తో ఇలా చేతికి రూ. 8.83 కోట్లు.. కనీసం రూ. 100 ఇన్వెస్ట్ చేస్తే చాలు!

హెచ్‌డీఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్ కీలక ప్రకటన చేసింది. తన టాప్ 100 ఫండ్ పేరును మార్చేసింది. ఇప్పుడు అది హెచ్‌డీఎఫ్‌సీ లార్జ్ క్యాప్ ఫండ్‌గా మారుతుందని స్పష్టం చేసింది. వచ్చే సంవత్సరం నుంచి ఇది అమలవుతుందని వెల్లడించింది. లాంగ్ టర్మ్ క్యాపిటల్ కోసం.. లార్జ్ క్యాప్ కంపెనీల్లో ఇన్వెస్ట్ చేస్తుందని.. అందుకే పేరు మార్చినట్లు తెలిపింది. ఈ స్కీం పూర్తి వివరాలు తెలుసుకుందాం.మ్యూచువల్ ఫండ్లలో లాంగ్ రన్‌లో మంచి రిటర్న్స్ వస్తాయన్న అంచనాతో చాలా మంది మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఇక్కడ కాంపౌండింగ్ ఎఫెక్ట్ కారణంగా మంచి లాభాలు వస్తాయి. ఆరంభ సంవత్సరాల్లో పెద్దగా రిటర్న్స్ రాకపోయినా.. కాలం గడుస్తున్న కొద్దీ లాభాలు పెరుగుతుంటాయి. ఇక్కడ వడ్డీపై వడ్డీ, అసలుపై వడ్డీ వల్ల మంచి రాబడి వస్తుంది. మ్యూచువల్ ఫండ్స్ స్టాక్ మార్కెట్లకు ప్రత్యామ్నాయంగా చెప్పొచ్చు. ఇక్కడ కూడా మన డబ్బుల్ని పరోక్షంగా.. స్టాక్స్‌లో ఇన్వెస్ట్ చేయడమే. అయితే వేర్వేరు స్టాక్స్‌లో ఒకే ఫండ్ ఇన్వెస్ట్ చేస్తుంది కాబట్టి రిస్క్ కాస్త తగ్గించుకోవచ్చు. ఇప్పుడు మనం హెచ్‌డీఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్ నుంచి ఒక బెస్ట్ స్కీమ్ గురించి తెలుసుకుందాం.అదే హెచ్‌డీఎఫ్‌సీ తాజాగా దీనిపై కీలక ప్రకటన వచ్చింది. ఈ ఫండ్ పేరు హెచ్‌డీఎఫ్‌సీ లార్జ్ క్యాప్ ఫండ్ అని మారుతున్నట్లు ప్రకటించింది. 2025, జనవరి 1 నుంచి ఈ మార్పు నిర్ణయం అమల్లోకి వస్తుందని పేర్కొంది. ఇప్పటికే దీని గురించి.. యూనిట్ హోల్డర్స్‌కు ఎ ో ట ీ స ్ ౖ ల ో వెల్లడించింది. హెచ్‌డీఎఫ్‌సీ టాప్ 100 ఫండ్.. అనేది ఒక ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ స్కీమ్. ఎక్కువ మొత్తం లార్జ్ క్యాప్ స్టాక్స్‌లోనే పెట్టుబడులు పెడుతుంటుంది. నిఫ్టీ 100 టోటల్ రిటర్న్స్ ఇండెక్స్ ఇక్కడ బెంచ్‌మార్క్ ఇండెక్స్‌గా ఉంది. ఈ ఫండ్ మేనేజర్లుగా రాహుల్ బైజాల్, ధ్రువ్ ముచ్చల్ ఉన్నారు. దీర్ఘకాలంలో మంచి లాభాలు కోరుకునే వారికి ఈ స్కీమ్ సెట్ అవుతుందని చెబుతున్నారు. ఇందులో 80 నుంచి 100 శాతం వరకు ఈక్విటీ, లార్జ్ క్యాప్ కంపెనీస్‌కు చెందిన ఈక్విటీ రిలేటెడ్ ఇన్‌స్ట్రుమెంట్స్‌కు కేటాయించగా.. 0-20 శాతం వరకు ఇతర లార్జ్ క్యాప్ కంపెనీలకు వర్తిస్తుంది. ఇంకా స్వల్ప మొత్తం డెట్ సెక్యూరిటీల్లో, లో కూడా ఉంది.ఈ ఫండ్‌లో కనీసం రూ. 100 నుంచి కూడా ఇన్వెస్ట్ చేయొచ్చు. గరిష్ఠంగా పరిమితి లేదు. గత ఏడాది వ్యవధిలో ఇది సగటున 13.90 శాతం రిటర్న్స్ ఇచ్చింది. ఈ క్యాలెండర్ ఇయర్‌లో 11.75 శాతం వృద్ధి నమోదు చేసింది. ఈ ఫండ్ నికర ఆస్తుల విలువ రూ. 36587.24 కోట్లుగా ఉంది. ఇది నవంబర్ 30 వరకు డేటా ప్రకారం మాత్రమే. ఇక ఈ స్కీమ్ ప్రారంభించిన (1996) సమయంలో నెలకు రూ. 10 వేల సిప్ ప్రారంభించినట్లయితే.. ఇప్పటివరకు అది రూ. 8.83 కోట్లు అయ్యేది. సగటున ఇన్నేళ్లలో 18.75 శాతం రాబడి అందించింది.




# ఈ 2024లో టాప్-5 అగ్రెసివ్ హైబ్రిడ్ మ్యూచువల్ ఫండ్స్ ఇవే.. 26 శాతం మేర రిటర్న్స్!




ఈ 2024 సంవత్సరంలో అగ్రెసివ్ మ్యూచువల్ ఫండ్స్ కేటగిరీలో 5 ఫండ్స్ 26 శాతం వరకు రిటర్నులు అందించాయి. తమ ఇన్వెస్టర్లకు మంచి లాభాలు తెచ్చిపెట్టాయి. మరి ఈ అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్స్ సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకుందాం. మ్యూచువల్ ఫండ్స్‌లో చాలా రకాల స్కీమ్స్ ఉంటాయి. అందులో అగ్రెసివ్ హైబ్రిడ్ మ్యూచువల్ ఫండ్స్ ఒకటి. ఈ పథకాలు 65-80 శాతం అసెట్స్ ఈక్విటీ, ఈక్విటీ అనుబంధ సాధనాల్లో పెట్టుబడులు పెడుతుంటాయి. మిగిలిన 20-35 శాతం డబ్బులను డెట్ సెక్యూరిటీస్, మనీ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేస్తుంటాయి. ఈ 2024 ఏడాదిలో అత్యధిక రిటర్న్స్ అందించిన టాప్-5 అగ్రెసివ్ హైబ్రిడ్ మ్యూచువల్ ఫండ్స్ ఇప్పుడు మనం తెలుసుకుందాం. ఈ స్కీమ్స్ గరిష్ఠంగా 26 శాతం మేర లాభాలు అందించాయి.

ఇన్వెస్కో ఇండియా అగ్రెసివ్ ఫండ్..

ఈ 2024లో అత్యధిక రిటర్న్స్ అందించి ఇన్వెస్కో ఇండియా అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్ మొదటి స్థానంలో నిలిచింది. ఈ ఫండ్ ఈ ఏడాది 26.26 శాతం రిటర్నులను అందించింది. ఫండ్ సైజ్ 574 కోట్లుగా ఉంది. ఈ స్కీమ్ ఎక్స్‌పెన్స్ రేషియో 2.38 శాతంగా ఉంది. ఈ అగ్రెసివ్ ఫండ్ 65.5 శాతం ఫండ్స్ ఈక్విటీల్లో, 30.19 శాతం డెట్ ఫండ్స్‌లో మిగతా 4.31 శాతం ఇతర సాధనాల్లో పెట్టుబడులుపెడుతోంది. 58 స్టాక్స్ ఈ ఫండ్ పోర్ట్ ఫోలియోలో ఉన్నాయి.

జేఎం అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్

ఈ ఏడాది జేఎం అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్ ఏకంగా 25.86 శాతం లాభాలు అందించి రెండో స్థానంలో నిలిచింది. ఈ ఫండ్ సైజ్ వచ్చి 719.68 కోట్లు. ఎక్స్‌పెన్స్ రేషియో 2.28 శాతంగా ఉండగా.. 74.99 శాతం ఫండ్స్ ఈక్విటీల్లో, 19.12 శాతం డెట్ ఫండ్లలో, 5.89 శాతం ఇతర సాధనాల్లో ఇన్వెస్ట్ చేస్తోంది. ఈ స్కీమ్ పోర్ట్ ఫోలియోలో 48 స్టాక్స్ ఉన్నాయి.

బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫండ్..

ఈ 2024లో బ్యాంక్ ఆఫ్ ఇండియా మిడ్ అండ్ స్మాల్ క్యాప్ ఈక్విటీ అండ్ డెట్ ఫండ్ 25.46 శాతం రిటర్న్స్ అందించింది. ఫండ్ సైజ్ 1,053 కోట్లుగా ఉంది. ఎక్స్‌పెన్స్ రేషియో 2.1 శాతంగా ఉండగా.. 73.09 శాతం ఈక్విటీల్లో, 23.95 శాతం డెట్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేస్తోంది. 2.96 శాతం ఇతర మార్గాల్లో ఇన్వెస్ట్ చేస్తుంది. 66 స్టాక్స్ పోర్ట్ ఫోలియోలో ఉన్నాయి.

హెచ్ఎస్ బీసీ అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్

ఈ ఏడాది 2024లో హెచ్ఎస్ బీసీ అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్ 23.23 శాతం లాభాలు అందించింది. ఈ ఫండ్ సైజ్ రూ. 5,719 కోట్లుగా ఉంది. ఈ స్కీమ్ ఎక్స్ పెన్స్ రేషియో 1.85 శాతంగా ఉంది. 76.42 శాతం అసెట్స్ ఈక్విటీల్లో, 21.86 శాతం డెట్‌లో, 1.72 శాతం ఇతర సాధనాల్లో పెట్టుబడి పెడుతోంది.

కోటక్ ఈక్విటీ హైబ్రిడ్ ఫండ్

ఈ సంవత్సరం 2024లో కోటక్ ఈక్విటీ హైబ్రిడ్ ఫండ్ 21.50 శాతం రిటర్న్స్ అందించింది. ఈ ఫండ్ సైజ్ రూ. 6,815 కోట్లుగా ఉంది. ఎక్స్ పెన్స్ రేషియో 1.76 శాతంగా ఉంది. ఈ స్కీమ్ 76.35 శాతం నిధులను ఈక్విటీల్లో, 22.54 శాతం డెట్ ఫండ్లలో, 1.11 శాతం నిధులను ఇతర సాధనాల్లో ఇన్వెస్ట్ చేస్తుంటుంది.ఈ కథనం సమాచారం కోసం మాత్రమే. మ్యూచువల్ ఫండ్లలో మార్కెట్ రిస్క్ ఉంటుంది. ఇన్వెస్ట్ చేసే ముందు నిపుణుల సలహాలు, సూచనలు తీసుకోవడం మంచిది. లేదంటే నష్టపోయే ప్రమాదమూ ఉంటుంది.

# కొత్త ఏడాది ఐటీలో నియామకాల జోరు

**డేటా సైన్స్, ఏఐ నిపుణులదే హవా**

**ద్వితీయ శ్రేణి నగరాల వైపు కంపెనీల చూపు**

**2024లో 7% తగ్గిన నియామకాలు**

ఈ సంవత్సరం (2024) దేశీయ ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ (ఐటీ) రంగానికి చేదు అనుభవమే మిగిల్చింది. రాజకీయ, ఆర్థిక అనిశ్చితితో అమెరికా, యూరోపియన్ కంపెనీలు ఐటీ ఖర్చులు తగ్గించేశాయి. దాంతో ఈ దేశాల నుంచి భారత కంపెనీలకు వచ్చే ఐటీ ప్రాజెక్టులు తగ్గిపోయాయి. ఈ దెబ్బతో దేశీయ ఐటీ కంపెనీల్లో గత ఏడాది (2023)తో పోలిస్తే ఈ ఏడాది నియామకాల జోరు 7 శాతం తగ్గింది. ఇది కూడా గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు (జీసీసీ) ఆదుకోబట్టి మాత్రమే సాధ్యమైంది. ఈ సంవత్సరం ఇప్పటి వరకు జరిగిన ఐటీ కొలువుల నియామకాల్లో 52.6 శాతం వాటా జీసీసీలదే. కొత్త ప్రాజెక్టులు పెద్దగా రాకపోవడంతో ఐటీ కంపెనీలు క్యాంపస్ ప్లేస్‌మెంట్లు భారీగా తగ్గించాయి. కొన్ని కంపెనీలైతే ఎంపికైన అభ్యర్థులకు ఇచ్చిన ఆఫర్ లెటర్లనీ ఏదో ఒక పేరుతో వెనక్కి తీసుకున్నాయి. లేదా ఉలుకూ పలుకూ లేకుండా సస్పెన్షన్‌లో పెట్టాయి. దీంతో ప్రముఖ ఐటీ కంపెనీలు కూడా 2023తో పోలిస్తే ఈ ఏడాది ఫ్రెషర్ల నియామకాలు రెండు నుంచి 15 శాతం మాత్రమే పెంచాయి.

### కొందరికే డిమాండ్

ఈ సంవత్సరం ఐటీ రంగంలో నియామకాలు తగ్గినా కృత్రిమ మేథ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ వంటి డొమైన్స్‌లో పట్టున్న నిపుణులకు మాత్రం మంచి అవకాశాలే లభించాయి. ఈ నైపుణ్యాలు ఉన్న ఉద్యోగుల నియామకాలు గత ఏడాదితో పోలిస్తే 2024లో 39% పెరిగాయి. ఈ డొమైన్స్‌లో పట్టున్న నిపుణులు దొరక్క చాలా ఐటీ కంపెనీలు ఉన్న ఉద్యోగులకే పెద్దఎత్తున శిక్షణ ఇస్తున్నాయి. ఇక మంచి అనుభవం ఉన్న మధ్య, సీనియర్ స్థాయి ఉద్యోగుల నియామకాలూ గత ఏడాదితో పోలిస్తే 35% పెరిగాయి.




### మారిన కంపెనీల వైఖరి

ఐటీ కంపెనీల వైఖరిలోనూ మార్పు కనిపిస్తోంది. గతంలో ఈ కంపెనీలు బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి మెట్రో నగరాలపైనే దృష్టి పెట్టేవి. ఇవే కంపెనీలు ఇప్పుడు ద్వితీయ శ్రేణి నగరాలపైనా దృష్టి పెడుతున్నాయి. ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు స్థానికంగా నిపుణులైన ఉద్యోగులు పుష్కలంగా దొరకడమూ ఇందుకు కారణం. దీంతో గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది సెప్టెంబరు త్రైమాసికంలో ద్వితీయ శ్రేణి నగరాల్లోని ఐటీ కంపెనీల నియామకాలు 48 శాతం పెరిగాయి.

### ఆశలన్నీ 2025పైనే

భారత ఐటీ కంపెనీలకు 2025 సంవత్సరం మాత్రం ఆశావహంగానే కనిపిస్తోంది. అతిపెద్ద మార్కెట్ అయిన అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు ముగియడం, యూరోపియన్ ఆర్థిక వ్యవస్థలు గాడినపడటం ఇందుకు ప్రధాన కారణం. దీంతో వచ్చే జనవరి నుంచి పెద్ద కంపెనీలకు మళ్లీ ప్రాజెక్టుల రాక పెరుగుతుందని టీమ్ లీజ్ ఎడ్‌టెక్ సీఓఓ జైదీప్ కేవల్‌రమణి చెప్పారు. ఆ తర్వాత చిన్న, మధ్య తరహా ఐటీ కంపెనీలకు వచ్చే ప్రాజెక్టులూ పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాల అంచనా. ఈ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఐటీ కంపెనీలు ఇప్పటికే డేటా సైన్స్, ఏఐ, ఎంఎల్ నిపుణుల కోసం అన్వేషణ ప్రారంభించాయి. వ్యాపార అవకాశాలను దొరక పుచ్చుకోవాలంటే ఏఐ వంటి అధునాతన టెక్నాలజీలను వేగంగా అందిపుచ్చుకోక తప్పదని విప్రో చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీఓ) సంధ్యా అరుణ్ చెప్పడం విశేషం.ఈ విషయంలో ఏ మాత్రం వెనకబడ్డా ఐటీ రంగంలో మనగలగడం కష్టమన్నారు. దీంతో ఈ అధునాతన టెక్నాలజీపై పట్టున్న నిపుణుల నియామకాలు గత ఏడాదితో పోలిస్తే 2025లో 30 నుంచి 35 శాతం వరకు పెరుగుతాయని మార్కెట్ వర్గాల అంచనా. ఐటీ పరిశ్రమ మొత్తంగా చూసినా 2025లో నియామకాలు 15 నుంచి 20 శాతం పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.